అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్

సమగ్ర తెలుగు దినపత్రిక



12 పేజీలు | ఫిబ్రవరి 2024 | www.navatelangana.com

21 నుంచి మేడారం మహా జాతర షురూ..

నవతెలంగాణ -తాడ్వాయి

దట్టమైన అడవుల్లో, కొండ కోనల మధ్య జరిగే జాతర అది.. దాదాపు 900 ఏళ్ల చరిత్ర కలిగిన ఉత్సవం అది.. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అది.. మొత్తంగా చెప్పాలంటే 'తెలంగాణ కుంభమేళా' అది.. గిరిజన సంప్రదాయాన్ని కళ్లకు కట్టే ఆ పండుగే.. 'సమ్మక్క-సారలమ్మ జాతర'. మేడారంలో జరిగే ఈ మహా జాతర రేపటి నుంచే ప్రారంభం కానుంది. తెలంగాణలోని ములుగు జిల్లా కేంద్రం నుండి 44 కిలోమీటర్ల దూరంలో తాడ్వాయి మండలంలో జరగనున్న ఈ కుంభమేళాకు తరలి వచ్చేందుకు సందర్శనకు సిద్ధమైంది. ఇప్పటికే సమ్మక్క, సారలమ్మ దీక్ష తీసుకున్న భక్తులు మేడారానికి చేరుతుండగా.. ఆ ప్రాంగణమంతా భక్త కోలాహలం నెలకొంది. అటు.. పెళ్లి కొడుకు పగిడిద్దరాజును

సారలమ్మ, గోవిందరాజుల రాకతో జాతర ప్రారంభం

సమీప బర్లగుట్టపై నుంచి సోమవారం ఉదయం గుడికి తరలించారు. పగిడిద్ద రాజు ఆభరణాలను శుద్ధి చేసి పూజలు చేశారు. అక్కడి నుంచి తొట్టివాగు వద్ద ఉన్న గద్దెల వద్దకు పగిడిద్దరాజును తీసుకెళ్లి గద్దెలపై నిలిపి సాయంత్రం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పగిడిద్ద రాజు పడగలతో డోలీల చప్పుల్లతో కాలి నడకన మేడారానికి బయలుదేరారు.రేపు(21న) సారలమ్మ, గోవిందరాజుల రాకతో మొదలు కానున్న జాతర 24న వన ప్రవేశంతో ముగియనుంది. రేపు సారలమ్మ, పగిదిద్దరాజు, గోవింద రాజులు గద్దెలకు చేరుకుంటారు. ఎల్లుండి (21న) సమ్మక్క గద్దె మీదకు చేరుతుంది. 23న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారు. ఫిబ్రవరి 24న దేవతల వన ప్రవేశం ఉంటుంది.



కేయూలో 'వీసీ' రేస్..!

మేతో ముగియనున్న వీసీ రమేశ్ పదవీకాలం

కొత్త వీసీ నియామకంపై ప్రభుత్వ కసరత్తు

ముందు వరుసలో కనకరత్నం !

అనుభవం, అర్హతే గీటు రాయి

కలిసిరానున్న సామాజిక సమీకరణలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్రంలోనే అతిపెద్ద యూనివర్సిటీగా పేరొందిన కాకతీయ విశ్వవిద్యాలయ ప్రస్తుత వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేశ్ మరోనాలుగు నెలల్లో ఉద్యోగ విరమణ పొందనున్నారు.ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సిఫారసులకు తావులేకుండా ప్రతిభ, సీనియారిటీ ఆధారంగానే వీసీని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో చూసినా ఎస్సీ(మాదిగ) సామాజిక వర్గానికి చెందిన వారు వీసీగా లేరు. సామాజిక సమీకరణలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం లభించే వీలుంది. ఈక్రమంలోనే పలువురు కేయూ వీసీ రేస్‌లో ఉన్నారు. ఇందులో సీనియర్ ఆచార్యులు కనకరత్నం ఒకరు.ఈసారి ఆయనే ఎంపిక కానున్నారా ? అంటే పలువురు అధ్యాపకులు,విద్యార్థులు అవుననే చెబుతున్నారు. వీసీగా అన్ని అర్హతలు ఉన్న అధ్యాపకుడు కనకరత్నం అని యూనివర్సిటీ వ్యాప్తంగా ఇప్పటికే చర్చ జరుగుతోంది. ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా ఎంపిక జరిగితే అన్ని అర్హతలూ ఉన్న ఒకేఒక్కడు కనకర్నతం అని పేర్కొనడం విశేషం. ఇప్పటికే ఆయన వీసీ రేసులో ముందువరుసలో ఉన్నారు.

వరంగల్ లేబర్‌కాలనీలో నివాసం ఉంటున్న ఆచార్య కనకరత్నం స్వస్థలం ప్రస్తుత సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామం. విద్య, ఉద్యోగ, కళ, సాహిత్య, రాజకీయ రంగాలకు ప్రసిద్ధి చెందిన చైతన్య వంతమైనఈగ్రామంలో పేద దళిత కుటుంబంలో ఎస్ కనకరత్నం జన్మించాడు. బాల్యం నుండి హైస్కూల్ చదువుల వరకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు.కుటుంబం గడవని పరిస్థితుల్లో వ్యవసాయ కూలీగా, పశువుల కాపరిగా పనులు చేసుకుంటూ హైస్కూల్ చదువును పూర్తి చేశాడు. తమ జీవితాలను విద్యద్వారానే మార్చుకోగలమనే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ఇంటర్ చదివే రోజుల్లోనే మనసులో ముద్ర వేసుకున్నాడు. ఆ ఉన్నత ఆశయంతోనే కాకతీయ యూనివర్శిటీలో ఎంఏ, పీహెచ్‌డి చేశారు. హైదరాబాద్‌లో ఎంఫిల్ పూర్తి చేశారు. హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. వికారాబాద్ ఎయిడెడ్ కాలేజీలో మూడేండ్లు విధులు నిర్వహించారు. కుప్పంలోని ద్రవిడ విశ్వవిద్యాలయంలో 2003 నుంచి 2009 వరకు అసోసియేట్, 2009 నుంచి 2020 వరకు ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు.రాష్ట్ర విభజన తర్వాత కాకతీయ విశ్వవిద్యాలయానికి వచ్చారు.ప్రస్తుతం హిస్టరీ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. 15 సంవత్సరాల అనుభవంలో వర్సిటీలో కనకరత్న అనేక బాధ్యతలు, కీలక పదవులు చేపట్టి సమర్థవంతంగా నిర్వర్తించారు. హాస్టల్ వార్డెన్‌గా ఎనిమిదేళ్లు, హిస్టరీ డిపార్ట్మెంట్ హెచ్‌వోడీగా 10 సంవత్సరాలు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మెన్‌గా 10 సంవత్సరాలు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌లో రెండేళ్లు, సోషల్ సైన్స్ డీన్‌గా నాలుగేళ్లు, డైరెక్టర్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యూకేషన్‌గా పలు కీలక పదవులు చేపట్టారు. 2016లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు దక్కించుకున్నారు. ఇప్పటి వరకూ తొమ్మిది పుస్తకాలను కూడా రాశారు. 100 కుపైగా ఆర్టికల్స్ పబ్లిష్ అయ్యాయి. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. అనేక సెమినార్లు నిర్వహించారు. అంతేగాక రాష్ట్ర స్థాయి క్రీడాకారుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.

అనుభవజ్ఞులకే అవకాశం

యూనివర్సిటీల్లో వీసీ పదవి దక్కాలంటే ప్రొఫెసర్‌గా కనీసం పదేండ్ల అనుభవం తప్పని సరి అని యూజీసీ నిబంధనలు చెబుతున్నాయి. కేయూలో 15 సంవత్సరాల అనుభవం ఉన్న ఒకే ఒక్క అధ్యాపకుడు కనకరత్నం. ఆయనకే వీసీగా అవకాశం మెండుగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో జనాభాలో 13శాతంగా ఉన్న మాదిగలకు అన్యాయం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ములుగు హార్టీకల్చర్ యూనివర్శిటీల్లో, కరీంనగర్ శాతవాహన యూనివర్శిటీలో ఎస్సీ(మాల) సామాజిక వర్గానికి చెందిన వారు వీసీలుగా నియమించబడ్డారు. మాదిగలకు సరైన ప్రాధాన్యం కల్పించలేదనే విమర్శలను గత ప్రభుత్వం మూటగట్టుకుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం మాదిగలకు సముచిత స్థానం కల్పించేలా ఉందని ఆ సామాజిక వర్గ విద్యార్థి, ఉద్యోగ, మేధావులు కూడా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టులపై పట్టింపేది..?

10,132 ఎకరాలు..రూ.221 కోట్ల ఖర్చు
పాలెం ప్రాజెక్టు పూర్తి కాకుండానే ప్రారంభం
లైనింగ్ పగుళ్లు, కాలువలకు గండ్లు
2005లో రూ.120 కోట్లు
నేడు రూ.700.21 కోట్లకు చేరిన అంచనా వ్యయం
తట్ట మట్టి తీయకుండానే మోడీ కుంటకు రూ.65 కోట్ల ఖర్చు
కష్టాలగ(గు)ండ్ల వాగు

పాలకులు మారిన రైతుల తలరాతను మాత్రం మారడం లేదు. తలాపునే గోదావరి నది ప్రవహిస్తున్న రైతుల పొలాలకు చుక్కనీరు అందించిన దాఖలాలు లేవు. సాగునీటి ప్రాజెక్టులను కడితే రైతుల పొలాలకు నీళ్లు పారి వారి కష్టాలు తీరుతాయి. ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలోని కొన్ని ప్రాజెక్టుల్లో డబ్బులే పారుతున్నాయి. చుక్కనీరు ఇవ్వని ప్రాజెక్టుల కోసం కోట్ల డబ్బులు కుమ్మరించిన ఇంతవరకు వాటిని సమీక్షించడానికి ప్రయత్నించలేదు. ఉన్నతాధికారులైన కదులుతారని అనుకుంటే అది అత్యాశగానే మారింది. అనాలోచిత నిర్ణయాలు పర్యవేక్షణ లోపంతో చేపట్టిన పనులు అక్కరకు రాకుండా తయారయ్యాయి. ఎక్కడైనా నీళ్లు పారి రైతుల పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయి అనుకుంటే ఖర్చు చేస్తారు. కానీ మధ్యతరహా ప్రాజెక్టుల్లో చుక్కనీరు లేకపోయినా కోట్లాది రూపాయల వ్యయం చేసిన తీరు విస్మయానికి గురిచేస్తుంది. దశాబ్దాల కాలంగా ప్రభుత్వాలు ఉడత భక్తిగా ఎంతో కొంత వ్యయం చేయడమే తప్ప ఒక చుక్క నీటిని గిరిజన ప్రాంతాల ప్రజలకు అంది ఇవ్వలేదు. నిధుల వ్యయం చేసిన ఏమాత్రం అక్కరకు వచ్చేలా పనులు సాగడం లేదు మూడు మధ్యతరహా ప్రాజెక్టులకు కోట్లల్లో ప్రజాధనం ఖర్చు పెట్టారు మరో 300 కోట్లకు రీడిజైన్ ప్రతిపాదనలు పంపారు.





నవతెలంగాణ/ వెంకటాపురం

వెంకటాపురంమండలం మల్లాపురంవద్ద పాలెంప్రాజెక్టుపై 2005 సంవత్సరంలో రూ.70.99కోట్ల అంచనామయంతో పాలెం ప్రా జెక్టును ప్రారంభించారు. ఆ పనులను ఎల్ ఎస్, కెవిఆర్ కంపెనీలు దక్కించుకున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే10,132 ఎకరాలకు సాగునీరు అందుతుంది. వెంకటాపురం మండలంలో13.5 కిలో మీటర్ల కాలవనిర్మాణం జరిగింది. అధికారుల ప్రణాళిక లేమి, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మించిన మట్టికట్ట 2006, 2008లో రెండు దఫాలు గండిపడి కొట్టుకుపోయింది. దీంతో అప్పటి ప్రభుత్వానికి తీవ్ర అవినీతి విమర్శలు వచ్చాయి. అంచనా వేయకుండా ఇష్టారాజ్యాంగ పనులు చేసిన కాంట్రాక్టర్ పైగాని, అధికారులపైగాని ఎటువంటి చర్యలు తీసుకుపోగా తిరిగి ప్రాజెక్టు పనులను వారికి కట్టబెట్టారు.రూ.70.99 కోట్ల అంచనా వేయడంతో ప్రారంభమైన అంచనా వ్యయం రూ.100.29 కోట్లకు చేరింది. అది కాస్త 2017 నాటికిరూ.221.48 కోట్లకు చేరింది. ప్రాజెక్టు పురోగతిని అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి ఇప్పటి మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కాలువ పనులు, ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే హడావుడిగా 2017లో ప్రాజెక్టును ప్రారంభించారు. కాలవ లైనింగ్లు, పూర్తిస్థాయిలో కాలాలు పూర్తిగా కాకపోవడంతో 10,132 ఎకరాల సాగునీరు కాస్త 3,000 ఎకరాలకు పరిమితమైంది. చిన్నపాటి వర్షాలకి ప్రాజెక్టు ప్రధాన కన్నుపడడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కాగితాలు దాటిన మోడీ కుంట వాగు

వాజేడు మండలం కష్టాపురం వద్ద మోడీ కుంట వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి 2005లో రూ. 120 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టారు.2,142 టీఎంసీల నీటిమట్టం చేసి13,591 ఎకరాలకు సాగునీరు అందించాలని.0.12 టీఎంసీల నీటిని 35 గ్రామాలకు త్రాగునీటిని అందించేందుకు1.2 మీటర్ల పొడవు44.315 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు కట్టనిర్మానానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

తట్ట మట్టి తీయకుండానే రూ.65 కోట్ల ఖర్చు....

మోడీ కుండ ప్రాజెక్టులో తట్ట మట్టి తీయకుండానేరూ. 65 వేల కోట్లు ఖర్చు చేసింది. 25 లోరూ.118.95 కోట్లకు గామన్ ఇండియా కంపెనీ టెండర్ తగ్గించుకుంది. అటవీశాఖ అనుమతుల పేరుతోరూ.62.34 కోట్లు, డి పి ఆర్, భూ సర్వేల ఖర్చు కోసం మరోరూ.2.5 కోట్లు మొత్తంరూ.65 కోట్లు ఖర్చు చేసింది. 25 లో రూ.118.95 కోట్ల అంచనా వేయడం కాస్త 2018 లోరూ.425.16 కోట్లకు చేరింది. 2021 లోరూ.527.66 కోట్లు, అది కాస్త ఇప్పుడురూ.700.21 కోట్ల అంచనా వేయడానికి చేరింది

కడగండ్ల వాగు...

వాజేడు మండలంలోని గుల్లవాగు వద్ద2,589 ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో 1977-79 మధ్యరూ.4.10 కోట్లతో పూర్తి చేసిన ఇప్పటివరకు 100 ఎకరాలకు సాగునీరు అందించిన దాఖలాలు లేవు 2013 వరకు ఈ ప్రాజెక్టు కోసం మరో 30 కోట్లు ఖర్చు చేశారు. ఈ ప్రాజెక్టులో చేరిన నీరు రెండు రోజుల కంటే ఎక్కువ నిల్వ ఉండదు. ఈ ప్రాజెక్ట్ ఇరిగేషన్ అధికారులకు ప్రయోగశాలగా మారిందే తప్ప రైతులకు నీరు అందించిన దాఖలాలు లేవు.

మోడీ కుంట పనులు ప్రారంభించాలి :

రైతు సంఘం అధ్యక్షులు, చిట్టెం ఆదినారాయణ



వాజేడు వెంకటాపురం మండలాల్లో ప్రారంభించిన ఒక్క ప్రాజెక్టు పూర్తిస్థాయిగా రైతులకు నీరు అందించలేదు. మోడీ కుంట వాగు పూర్తయితే రైతులకు సాగునీరు అంది గిరిజన రైతుల పొలాలు సస్యశ్యామలం అవుతాయి. ప్రభుత్వాలు కాగితాలకే పరిమితం చేస్తున్న ఈ ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేసి రైతులకు నీరు అందించాలి.

పాలెం ప్రాజెక్టు కాలువ పనులు పూర్తి చేయాలి :

గ్యానం వాసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



అసంపూర్తి పనులతో పాలెం ప్రాజెక్టును హడావుడిగా ప్రారంభించారు. ప్రధాన కాలువల మరమ్మత్తులకు గుర్రై చిన్నపాటి వర్షాలకే ఎక్కడో చోట బండ్లు పడుతున్నాయి. ఇరిగేషన్ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి ప్రాజెక్టులోని నీరు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలి.

విభజన శాపమేనా...?

వెంటాడుతున్న వెనక బాటుతనం

విసిరివేయ బడ్డ ప్రాంతంగా వెంకటాపురం, వాజేడు మండలాలు

అధికారుల మొక్కుబడి పర్యటణలు

మొక్కుబడి గానే అధికారుల పనితీరు

ఆదిలో హడావుడి



ఆతరువాత ఎవరి దారి వారిదే..!

సమస్యల వలయంగా పాత తాలుకా కేంద్రం

అభివృద్ధి పునుల పైనా పర్యవేక్షణ కరువు

పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన జిల్లాల విభజన ఏర్పాటు ప్రక్రియ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆతరువాత ములుగు జిల్లాలో విలీనం అయిన నూగూరు వెంకటాపురం, వాజేడు మండలాల పరిస్థితి ప్రస్తుతం అగమ్య గోచరంగా తయారైంది. ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉండగానే మారుమూల ఏజన్సీ ప్రాంతంగా చలమని అయిన వెంకటాపురం, వాజేడు మండలాలు మండలం నూతన జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో వెనక బాటు తనానికే గురౌతుంది. ములుగు జిల్లాలో సైతం ఈ మండలం విసిరివేయ బడ్డ ప్రాంతంగానే చలమని అవుతూ వచ్చింది. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పరిపాలనా సౌలభ్యం ఈ ప్రాంతానికి చేరడం లేదు. ముఖ్య మైన అధికారులు ఈ మండలం పై వివక్ష చూపుతున్నారు. పర్యాటక ప్రాంతం పై ఆసక్తి చూపుతున్న ఉన్నతాదికారులు అదే పర్యాటక రంగానికి కూత వేటు దూరంలో ఉన్న వెంకటాపురం మండలం వైపు కన్నేత్తి చూడటానికి ఇష్ట పడటంలేదు. దింతో ఈ మండలంలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారానికి దూరంగా ఉన్నాయి.



నవతెలంగాణ-వెంకటాపురం

జిల్లాల విభజన అనంతరం వెంకటాపురం,వాజేడు మండలాలు నూతనంగా ఏర్పాటు చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో విలీనం చేశారు. అనంతరం తిరిగి ములుగు జిల్లాలో కపారు.మొదట్లో ప్రభుత్వం లక్ష్యం నేరవేరుతుందా..? అనే విధంగా గిరిజన గ్రామాల్లో జిల్లా అధికారులు క్రమం తప్పకుండా పర్యటించేవారు. గిరిజన గ్రామాల్లో రాత్రి వెళల్లో నిద్రించి గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకునే వారు.దాంతో గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయి. మండలంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని మండల ప్రజలు అనుకున్నారు. కాని వెంకటాపురం మండలంలో జిల్లా స్దాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగా ఉండటం, కార్యాలయాలు లేక పోవడంతో కార్యాలయాల్లో కొందరి సిబ్బంది ఇష్టారాజ్యంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కారం కాకపోగా రాను రాను గిరిజన సమస్యలు అడిగితెలుసుకునే అధికారులు కరువయ్యారు.

కార్యాలయాలకు కాళ్లు,..

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోఉన్న సమయంలో డివిజన్ కేంద్రాల్లో ఉండాల్సిన కార్యాలయాలన్ని వెంకటాపురం మండల కేంద్రంలో ఉండేవి జిల్లాల విభజన అనంతరం మండ కేంద్రంలోని కార్యాలయాలకు కాళ్లు వచ్చాయి. ఎక్సైజ్ కార్యాలయం, ట్రైబల్ వేల్ఫేర్ కార్యాలయం తరలివేళ్లాయి.ఆస్పత్రి సామర్ధ్యం, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సామర్ధ్యాన్ని తగ్గించారు. వసతి గృహలు తరిలించారు. ముఖ్యంగా గిరిజన అభివృద్ధికి తోడ్పాటు నందించే ఐటీడీఏను పూర్తిస్దాయిలో విలీనం చేయక పోవడంతో ఇసుక అనుమతులు ఇవ్వడానికి తప్ప గిరిజన సమస్యలు పరిష్కరించే దిశగా ఏటూరునాగారం ఐటీడిఏ లేదు. జిల్లా విభజనలతో పరిపాలనా దగ్గరకు కాకపోగా మరింత దూరమయింది. దీర్ఘకాలీక సమస్యలు పట్టించుకునే వారేరి. మండల కేంద్రంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలైన ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీకళాశాల, పాలెం ప్రాజెక్టు కాల్వాల పనులు పూర్తి స్దాయిలో పూర్తి స్దాయిలో ఏజన్సీ గిరిజన రైతులకు సాగునీరు అందిచే ప్రయత్నాలు ప్రజాప్రతినిధులు కాని అధికారులు కాని పట్టించుకోని దుస్దితి. మండల కేంద్రాల్లో జరుగుతున్న కొన్ని అభివృద్ధి పనుల్లో సైతం జిల్లా స్దాయి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నాసిరకంగాను కాంట్రాక్టర్ల ఇష్టారాజయంగా నడుస్తున్నాయి. వాజేడు మండలం వైజంగ్షన్ నుంచి వెంకటాపురం మండలం ఎదిర వరకు రూ.42 కోట్లతో జరుగుతున్న ప్రదాన రహదారి పనులు, వెంకటాపురం మండల కేంద్రం నుంచి వాజేడు మారుమూల ప్రాంతాలను కలుపుతూ కనకదుర్గ గుడి నుంచి ఎడ్జెర్లపల్లి వరకు రూ. 4 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా జరుగుతున్నా అఢిగే నాదుడేలెడు..

ఊగిసలాటలో ఐటీడీఏ..

వెంకటాపురం, వాజేడు మంలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఉండేది.మలుగుజిల్లాలో విలీనం అనంతరం వాజేడు, వెంకటాపురం మండలాలు ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోకి వచ్చినా నేటికి కొన్ని శాఖలు భద్రాచలం ఏటీడీఏ పరిధిలోనే ఉన్నాయి. పూర్తిస్దాయిలో ఏటూరునాగారం ఐటీడీఏలో శాఖలు విలీనం చేయక పోవడంతో వాజేడు, వెంకటాపుం మంలాలకు చేందిన గిరిజనులు అభివృద్ధి ఫలాలు అందక ఇబ్బందులు పడుతున్నారు.

అభివృద్ధికి దూరం అయిన గిరిజనులు : జెజ్జరి సుదర్శనరావు దొర

ములుగు జిల్లాలో మండలాలను విలీనం చేసినా నేటికి భద్రాచలం ఐటీడీఏ నుంచి ఏటూరు నాగారం ఐటీడీఏలోకి విలీనం చేయక పోవడంతో ఈ మండలాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐటీడీఏ నుంచి గిరిజనులకు వావల్సిన రాయితీలు రావడంలేదు. ఏటూనునాగారం ఐటీడీఏకు వెళితే భద్రాచలం ఐటీడీఏ కు వెల్లండంటే భద్రాచలం వెళితే ఏటూరునాగారం అంటూ గిరిజనులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

విసిరివేయ బడ్డమండలాలుగా తయారయ్యాయి : కట్ల నర్సింహచారి

ములుగు జిల్లాలో రెండు మంలాలు విలీనం చేశారు. ఇంకా భద్రాచలం నియోజవర్గం లోనే ఓట్లు వేయాల్సి వస్తుంది. భద్రాచలంలో ఓట్లు వేసీ ములుగు జిల్లాలో ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడలేదు. విసిరి వేయబడ్డ మండలాలుగా వెంకటాపురం, వాజేడు మండలాల పరిస్థితి తయారు అయింది.

బెల్లం రీసైక్లింగ్ దందా ..!







తల్లుల ప్రసాదమే బంగారమాయే...
మేడారంలో భక్తులకు దక్కని అమ్మవార్ల బంగారం....
గద్దెల వద్ద మొక్కు బెల్లం క్షణాల్లో రీసైక్లింగ్
ఇలా.. సమర్పణ అలా.. మార్కెట్‌కు తరలింపు
ప్రసాదానికి, సందర్శకుల మధ్య తోపులాట, తొక్కిసలాట
బంగారం(బెల్లం) పంపిణీలో
పట్టించుకోని దేవాలయశాఖ ?

ఆదివాసీలజాతరప్రారంభమవుతుంది. తల్లుల దర్శనానికి సందర్శకులు లక్షలాదిగా తరలివస్తున్నారు. మహా జాతరకు మరో నాలుగు ఐదు రోజులు ఉండటంతో భక్తులు ముందస్తు మొక్కులు తీర్చుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలో సమ్మక్క సారలమ్మలకు ఎత్తు బంగారం, చీర, సారే, పసుపు కుంకుమ లను సమర్పించి మొక్కలు తీర్చుకుంటారు. ఎత్తు బంగారం(బెల్లం) తల్లుల గద్దె వద్ద సమర్పించిన ప్రసాదం స్వీకరిస్తుంటారు. తల్లులు దర్శనం చేసుకున్న భక్తులు బంగారం(బెల్లం) ప్రసాదంగా పంపిణీ చేయడం ఆనవాయితీ. ఇందుకోసం గద్దె బెల్లం పంపిణీ చేసినందుకు వాలంటీర్లను సైతం ఏర్పాటు చేశారు. కానీ అధికా రులు, జాతర కమిటీ పర్యవేక్షణ లోపంతో భక్తులకు బంగారం లభించడం లేదు. భక్తులు సమర్పించిన బెల్లం పుట్టలను వాలంటీర్లు నేరుగా బహిరంగ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంగారం కోసం గద్దల వద్ద భక్తులు పిక్కిరిసిపోవడంతో లోపల ఆటలు జరుగుతున్నాయి. మహా జాతరకు ముందే ఇలా ఉంటే తల్లులు గద్దెలపై కొలువుదీరిన సమయంలో ఇంకెలా ఉంటుందో అర్థం చేసుకోవచు. ఇప్పటికైనా భక్తులకు తల్లుల ప్రసాదం బంగారం సక్రమంగా పంపిణీ చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఆ దిశగా అధికారులు, జాతర కమిటీ సభ్యులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.

నవతెలంగాణ-వెంకటాపురం

మేడారం మహాజాతుల్లో మొక్కలకు వస్తున్న భక్తులకు అమ్మవార్ల ప్రీతి పాత్రమైన బంగారం ప్రసాదం(బెల్లం) దక్కడం లేదు. పంపి ణీకు సరైన వ్యవస్థ ఏర్పాటు చేయడంలో దేవాదాయశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. భక్తులు అమ్మవార్లకు సమర్పిస్తున్న నిలువెత్తు బంగారం గద్దెల గేట్లలోకి విసరగానే బెల్లం పుట్టలను వాలంటీర్లు తరలించడంలో బిజీగా ఉండటం గమనార్హం. వనదేవతలకు మొక్కులు అప్పజెప్పి ఆ తల్లులను కనులారా దర్శించుకుని దద్దనులు తాకిన బంగారం ప్రసాదంగా స్వీకరించాలని తలంపుతో వస్తున్న భక్తులకు నిరాశే మిగులుతుంది. మేడారంలో అమ్మవార్లకు ప్రసాదంగా బంగారాన్ని(బెల్లం) సమర్పిస్తారు. సాధారణంగా అన్ని ఆలయాల్లో దేవతలకు రకరకాల పండ్లు, ఆహార పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తుంటారు. కానీ మేడారం సమ్మక్క సారలమ్మ(వన దేవతలు) లకు చీర, గాజులు, పసుపు,, కుంకుమ లను అందించడంతోపాటు నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పిస్తారు. అమ్మవారి ప్రసాదాన్ని పొందడానికి భక్తులు ఎంతో అదష్టంగా భావిస్తారు. ప్రసాదాన్ని తమ ఇళ్లకు తీసుకువెళ్లి చుట్టుపక్కల వారికి పంచిపెట్టడం ఆనవాయితీగా భక్తులు భావిస్తారు. వందల కిలోమీటర్ల దూరం నుంచి వేలాది రూపాయల ఖర్చు చేసి ఎంతో వ్యయ ప్రయాసలకు కోర్చి గద్దల వద్దకు చేరుకున్న భక్తులకు అమ్మ వాళ్ళ ప్రసాదం కూడా కట్టడం లేదని తీవ్ర అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు.

అసలేం జరుగుతోంది.?

మేడారం సమ్మక్క సారక్కల ప్రసాదంగా భక్తులు బెల్లాన్ని సమర్పిస్తుంటారు. ఇంతటి విశ్వాసం కలిగిన బెల్లాన్ని భక్తులకు పంచకుండా కొంతమంది వ్యాపారులు, అధికారుల సాయంతో రీసైక్లింగ్ తరలిస్తున్నారు. భక్తులు ఎత్తు బంగారం(బెల్లం) ముక్కులతో తీసుకువచ్చి అమ్మవార్లకు సమర్పిస్తారు. వెంటనే గద్ద లోపల ఉన్న వాలంటీర్లుగా పనిచేస్తున్న కొంతమంది బెల్లం పుట్టలను తరలించడమే పనిగా పెట్టుకున్నారు. వాస్తవానికి భక్తులు అందించిన బెల్లాన్ని కొంత మంది భక్తులకు ప్రసాదంగా అందించేందుకు ఉన్నవారు ఆ పనిని పక్కనపెట్టి బెల్లాన్ని బహిరంగ మార్కెట్‌కు సరపరా చేస్తూ వారి జేబులు నింపుకుంటున్నారు. వాస్తవానికి పూర్వం నుంచి ఎత్తు బెల్లం అమ్మవారు గద్దల దగ్గర ఉంచిన తర్వాత తిరిగి భక్తులకు పంచడంలోనే బెల్లానికి అంతటి విశిష్టత వచ్చింది. కానీ దేవాదాయశాఖ అధికారులు బెల్లాన్ని భక్తులకు పంచకుండా కాంట్రాక్టర్లకు కాంట్రాక్టు పద్ధతిలో కేటాయించడంతో. సంబంధిత కాంట్రాక్టర్ భక్తులకు అందించాల్సిన కొద్దిపాటి బెల్లాన్ని కూడా పంచకుండా బహిరంగ మార్కెట్ కు తరలిస్తుండడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎత్తు బంగారం గద్దల వద్ద ఉంచగానే లాగేసుకుంటున్నారని కనీసం పిడికెడు బంగారం(బెల్లం) కూడా ప్రసాదంగా ఇవ్వడం లేదని భక్తులు బెల్లం వాలంటీర్లతో వాగ్వివాదానికి దిగుతున్నారు.

భక్తుల ఆవేదన...!


భక్తుల ప్రసాదం పంపిణీకి సరైన వ్యవస్థ లేకపోవడంతో అరాకరా వాలంటీర్లు అందజేస్తున్న బంగారం(బెల్లం) భక్తులందరికీ చేరడం లేదు. తీవ్రమైన రద్దీలో అమ్మవాళ్లను దర్శించుకోవడానికి నిమిషం సమయం కూడా ఉండడం లేదు. దీంతో ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు తీవ్రమైన ఇబ్బందులు తప్పడం లేదు. ప్రసాదం కోసం భక్తులు వేసి చూసే సమయంలో తొక్కితలాటలు జరిగే అవకాశం ఉంది. ఏ ఇదే తంతు కొనసాగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రసాదం పంపిణీకి సరైన వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసేలా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ, జాతర ఇంచార్జ్ ఈవో రాజేంద్ర లు దష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

10 జోన్లు... 4వేలమంది స్కావెంజర్లు !

నవతెలంగాణ-ములుగు

మేడారం మహాజాతరను స్వచ్ఛతగా జరిపించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా పారిశుధ్య పరిరక్షణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. 4వేల మందికి పైగా పారిశుధ్య కార్మికులతో 1000మంది అధికారుల ఆధ్వర్యంలో నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టనున్నారు. జాతర జరిగే ప్రదేశం, ప్రజలు విడిది చేసే ప్రాంతాలను కలుపుకొని పారిశుధ్య చర్యలు చేపట్టనున్నారు. 10 జోన్లు, 25 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్లుగా విభ జించారు. జోన్‌కు డీఎల్‌పీవో, సెక్టార్‌కు ఎంపీవో, సబ్ సెక్టార్లకు పంచాయతీ కార్యదర్శులను పర్యవేక్షక అధికారులుగా నియమించారు. డీపీవో ఆధ్వ ర్యంలో మొత్తం 1,072 మంది ఆయా కేడర్‌ల అధికారులు, సిబ్బందికి జాతర నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నారు. జాతరలో పారిశుధ్య పనుల కోసం 4వేల మంది కార్మికులను వినియోగించనున్నారు. కాగా వారం రోజుల పాటు జాతర జోరుగా సాగుతుంది. ఈ నేప ధ్యంలో 24 గంటల పాటు పారిశుధ్య పనులు చేయనున్నారు. ఇప్పటికే సిబ్బందితో జాతర పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. జాతరకు దూరంగా సేకరించిన చెత్తను డంపింగ్ చేసేందుకు 10 చోట్ల డంపింగ్ యార్డులను గుర్తించి యార్డులను ఏర్పాటు చేశారు. ఇందుకు ట్యాంకర్లు, మినీ డంపర్లను సిద్ధం చేస్తున్నారు. రోడ్లను శుభ్రం చేసేందుకు 5 స్వీపింగ్ యంత్రాలను సమకూర్చినట్టు తెలిసింది.





ఇప్పటికే తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకువచ్చారు. వీటికి నిరంతరం నీటి సరఫరా జరిగేలా పైప్‌లైన్‌లను నిర్మిస్తున్నారు. అలాగే వ్యర్థాలను తొలగించిన తరువాత దుర్వాసన వెదజల్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో డీపీఓ కొండ వెంకయ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతరను కాలుష్య రహితంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని, దర్శనానికి వచ్చే వారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతం పాటించాలని సూచించారు. అలాగే మినీ డంపింగ్ సెంటర్లు, చెత్తకుండీల్లోనే వ్యర్థాలు వేయాలని కోరారు. జాతరలో ఎవరూ కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని సూచించారు. స్థానిక దుకాణదారులకు కూడా నోటీసులు ఇచ్చి అవగాహన కల్పించినట్టు చెప్పారు. ప్లాస్టిక్ కవర్లకు బదులు జూట్ బ్యాగులనే వాడాలని చెప్పారు. సందర్శకుల రద్దీ దృష్ట్యా ఆ మేరకు జూట్ బ్యాటులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

వరంగల్ పాత బీట్‌బజార్‌లో గోల్‌మాల్

బ్లాక్ మార్కెట్‌ను తలపించేలా అమ్మకాలు - అడ్డు అదుపు లేకుండా దిగుమతుల దందా





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ బీట్ బజార్ లో అమ్మకాలు బ్లాక్ మార్కెట్ ను తలపించేలా ఉన్నాయని పలువురు చర్చించు కుంటున్నారు. కొబ్బరి,బెల్లం ఆలుగడ్డలు,ఉల్లిగడ్డలు, అల్లం, ఎల్లిగడ్డలు తో పాటు ఇరాన్ హార్డ్ వేర్,పెయింట్స్, వంటి ఇతరత్రా దుకా ణాలు ఉండడం తో ఉమ్మడి వరంగల్ జిల్లా తో పాటు కరింనగర్,అదిలాబాద్, మహారాష్ట్ర ఛత్తీస్ గడ్ వంటి పలు రాష్ట్రాల కు ఇక్కడ నుండే సర కులు వెళ్లడం గమనర్హం. కొబ్బరి కాయలు, బెల్లం లారీలు లోడ్లు దిగుమతి ట్రాఫిక్ అంతరాయం కల గకుండా సరుకులను దిగుమతి చేసుకోవాలని ఉన్నప్పటికీ అలాంటి నిబంధనలు ఏమి పాటించ కుండానే లారిల నుండి సరుకులను దిగుమతి చేసు కుంటున్నప్పటికి సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు ఉంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఉదయం 10 గంటల నుండి సుమారు రాత్రి తొమ్మిది గంటల వరకు కొనుగోలు చేయడానికి చాలామంది వినియోగ దారులు రావడం వల్ల బీట్ బజార్ లో రద్దీ ఎక్కువగా ఉండడం తో కాలినడక వెళ్లాలన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి నెలకొని ఉంది.రాత్రి వేళల్లో నుండి ఉదయం 10 గంటల లోపు లారీల నుండి సరుకులను దిగుమతి చేసుకోవాలి.కానీ అలా జరగక, ఒకవైపు లారీలను రోడ్డుమీదనే పెట్టి

పగలు వేళల్లో కూడా ఎలాంటి సమయం పాటించ కుండా మిని లారీలు, ఆటోల లో దిగుమతి చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగిన కూడా కనీసం సంబంధించిన ట్రాఫిక్ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడని దుస్థితి నెలకొని ఉంది. సాధారణ రోజులలో కంటే మేడారం జాతరను పురస్కరించుకొని బెల్లమును కొనుటకు చాలామంది బీట్ బజార్ కు రావడంతో ఎక్కడ చూసినా బీట్ బజారు వినియోగదారులు ఏ దుకాణంలో కూడా చిక్కిరిసి పోతున్నారు.ఇది ఇలా ఉంటే మేడారం జాతరకు బెల్లం (బంగా రం) సమర్పించే క్రమంలో ఆన్లైన్లో నమోదు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ వరంగల్ బీట్ బజార్ లో మాత్రం ఎలాంటి ఆన్లైన్లో నమోదు చేయకుండానే అమ్ముతున్నట్లు సమాచారం. బెల్లం మేడారం జాతరకు సమర్ప ణకు వెళుతుందా లేదా వేరే మార్గం ద్వారా వ్యాపారంకు మల్లుతున్నదా అని పలువు రు చర్చించుకుంటున్నారు.ఎక్కువగా కొనుగోలు అమ్మకాలు జరగడం వల్ల వ్యాపారులు తూకంలో మోసాలు చేస్తున్నా వ్యాపారుల పై లీగల్ మెట్రాలజి అధికారులు అడపాదడపా కేసులు పెటుతున్నప్పటికి పూర్తి స్థాయిలో తూకంలో మోసం చేస్తున్న వారిని నియంత్రించే విధంగా లీగల్ మెట్రాలజీ అధికారు లు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవటం లేదని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ బెల్లం తో గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలు ఉన్నప్ప టికీ వీటికి బెల్లం ఇక్కడ నుండే సరఫరా జరుగుతుందని సంశయం కలగక మానదు. ఇట్టి విషయం సంబం ధించిన అధికారులకు తెలిసి జరుగుతు న్నదా తెలియక జరుగుతున్నదా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ బీట్ బజార్లో ప్రతి రోజు కోట్ల రూపాయల టర్నోవర్ అవుతున్నట్లు సమాచారం. ఇంత పెద్ద మొత్తంలో అమ్మకాలు కొనుగోలు జరుగుతున్న క్రమంలో దీనిపైన సంబంధించిన అధికారులు ప్రత్యేక దష్టి పెట్టడం లేదని, ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ప్రత్యేక దష్టి కేంద్రీకరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు గుస గుస లాడుకుంటున్నారు.

విచ్చల విడిగా పరిమితికి మించి బెల్ట్ షాపులు



నవతెలంగాణ-సుబేదారి

బెల్ట్ షాపులను క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి విధితమే. కానీ ఆ హమి వాగ్దానాలకే పరిమితమైందని ఆచరణలోకి సాధ్యం కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మద్యాన్ని వైన్స్ ల ద్వారా చట్టబద్ధంగా ప్రభుత్వమే అమ్ముతుంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నియంత్రణలో నడుస్తాయి. అయితే జిల్లా వ్యాప్తంగా బెల్ట్ షాపులు విచ్చల విడిగా అనధికారిక మద్యం కేంద్రాలుగా గ్రామాల్లో వెలిశాయి. వీటితో పల్లెల్లో మద్యం ఏరులై పారుతుంది. ఇప్పుడు మందు దొరకని పల్లెలు అంటూ లేవు.కాలనీ లు లేవు నిబంధనలకు విరుద్ధంగా వెలసిన బెల్టు షాపులు ప్రజల్ని మద్యానికి బానిసను చేస్తున్నాయి. చిన్న చిన్న గ్రామాలలో పరిమితికి మించి 5 నుంచి 10వరకు బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయి. ఇందులో అధిక ధరలకు మద్యం విక్రయిస్తు న్నారు. గ్రామాల్లో సమయ పాలన పాటించకుండా వేకువ జామున 4 గంటల నుండే బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి.దీంతోగ్రామాల్లో ఎంతో మంది తాగుడుకు బానిసై జీవితాలు చిన్నబిన్నం చేసుకున్న సంఘటనలు ఎన్నో చోటుచేసుకున్నాయి. మత్తుకు బానిసై ఇంటి పెద్దను కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడ్డ ఘటనలు జరుగుతున్నాయి.ముఖ్యం గా యువతపై ఇవి తీవ్ర ప్రభావం చూపాయి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కుటుంబాలు వీధిపాలవుతున్నాయి. కల్తీ మద్యం దందా కూడా జోరుగా సాగుతోంది. మారో వైపు యువత తాగుడుకు బానిసై అనేక నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు బెల్ట్ షాపు నిర్వాహకులు అధికార పార్టీ అండదండలతో మమ్మల్ని ఎవ్వడా ఆపేది అంటూ విర్రవీగుతూన్నారు. ప్రజల ప్రాణాలు పోతే మాకేంటి డబ్బే ముఖ్యం అంటున్నారు. మహిళలు ప్రజాసంఘాలు మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన బెల్ట్ దుకాణాల నియంత్రకు చెక్ పెడుతుందని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చొరవ తీసుకొని బెల్ట్ షాప్ లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



మద్యం నిర్మూలనకు అడ్డుకట్ట వేయాలి : బొట్ల చక్ర పాణి, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి

అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మద్యం నిర్మూలనకు అడ్డుకట్ట వేయాలి. అలాగే యువత చెడు వ్యసనాలు వదిలి. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి.



సిబ్బంది పర్యవేక్షణ పెంచుతాం : చంద్రశేఖర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్

మా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ బెల్టు షాపులను మూసివేస్తున్నారు.నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇస్తూ ,మళ్ళీ మళ్ళీ నడిపిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ ఉన్నారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా బెల్టు షాపులను తొలగింపుకు

26 నుంచి ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హవేలి రాజు

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధ్వర్యంలో జిల్లా స్థాయిలో పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్

హవేలి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో వ్యాసరచన, నినాదం, పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను పాఠశాల మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. వ్యాసరచన విభాగంలో " నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్గా మారితే, ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను" అనే అంశం పై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయవచ్చని అన్నారు. నినాదం విభాగంలో "పొడుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి" అనే అంశంపై, పోస్టర్ విభాగంలో " డిజిటల్ మరియు సైబర్ పరిశుభ్రత" అనే అంశంపై చేతితో గానీ, డిజిటల్గా గానీ వేయవచ్చని అన్నారు. అన్ని ప్రభత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న 10 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్సు గల విద్యార్థులు అందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చని తెలిపారు. విద్యార్థి పేరు, పాఠశాల లేదా కళాశాల పేరు, ప్రభుత్వ లేదా ప్రైవేట్, వయస్సు, ఫోన్ నంబర్ తప్పనిసరిగా దరఖాస్తులో పేర్కొనాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఈ మూడు పోటీలలో విజేతలకు బహుమతి, సర్టిఫికేట్ ప్రధానంతో పాటు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందుతారని తెలిపారు.

ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈ నెల 22 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా లీడ్ బ్యాంక్ ఆఫీస్ చేరే విధంగా పోస్ట్ లేదా ఈమెయిల్ ద్వారా వ్యాసం, నినాదం, పోర్టర్ లను పంపించాలని సూచించారు.

వన దేవతల జాతరకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని మొగుళ్లపల్లి ములకలపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే సమ్మక్క-సారలమ్మ వనదేవతల మినీ మేడారం జాతరకు మౌలిక వసతులతో పాటు ఏర్పాట్లు అన్ని సిద్ధమయ్యాయి. ప్రకతి సిద్ధంగా ఏర్పడిన భూభాగంలో రెండు వాగుల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణం పచ్చని పంట పొలాల మధ్య జాతర జరుగనుంది. జాతర సమీపంలో సుమారు వందేండ్ల మహా మర్రి వక్షం, మరోపక్క రెండు వాగుల మధ్య ఎటుచూసినా ప్రకతి సోయగాలతో కనువిందు చేస్తూ మనసుకు ఆహ్లాదకరం కలిగిస్తోంది.







రెండేండ్లకోసారి జరిగే మినీ మేడారం జాతరకు మూడు జిల్లాల నుండి 6 మండలాల నుంచి సుమారు సందర్శకులు భారీగా వస్తారు.

మండలంలోని మొగుళ్లపల్లి-ములకలపల్లి రెండు గ్రామాల మధ్య అత్యంత వైభవంగా జరిగే మినీ మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణకు సర్వం సిద్ధమైంది. నాలుగు రోజుల పాటు సాగే ఈ జాతరకు ప్రభుత్వం సుమారు రూ.20 లక్షలు వెచ్చించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసింది. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. హనుమకొండ, కరీంనగర్ వరంగల్, భూపాలపల్లి జిల్లాల నుండి సందర్శకులు భారీగా తరలిరానున్నారు.

1977లో ప్రారంభమైన జాతర

తాడ్వాయి మండలంలోని మేడారం జాతరకు వెళ్లేందుకు సరైన రవాణా సౌకర్యాలు లేక దూర భారమై సామాన్యులు వెళ్లే స్థితిలో లేక గతంలో తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అయితే ప్రజల ఇబ్బందులను తొలగించాలనే ఉద్దేశంతో ఆనాటి గ్రామ పెద్దలందరూ కలిసి ఈ మినీ మేడారం జాతరను 1977లో ముల కలపల్లి- మొగుళ్లపల్లి గ్రామాల మధ్యన ప్రకతి పరంగా రెండు వాగుల మధ్య భూభాగంలో వనదేవతలను నిలుపుకొని ప్రారంభించారు. మొదటగా రెండు గ్రామాల వారు జాతరను వేరువేరుగా నిర్వహించుకున్నప్పటికీ అనంతరం వచ్చిన మార్పులకు అనుగుణంగా ఒకసారి ఒక గ్రామం వారు మరొకసారి మరో గ్రామం వారు ఏర్పాటు చేసుకున్న జాతర కమిటీల ఆధ్వర్యంలో ప్రతి రెండేళ్లకు ఒకసారి నాటినుండి నేటి వరకు ఘనంగా జాతరను నిర్వహిస్తున్నారు.

సారలమ్మ-సమ్మక్క ఆగమమనం

ఈ మినీ మేడారం జాతర ఈనెల 21న ప్రారంభమై 24వరకు నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతుంది. ముందుగా మొగుళ్లపల్లి గ్రామం నుండి జాతర కమిటీ ఆధ్వర్యంలో మేడారం నుండి వచ్చిన ప్రత్యేక పూజలు 21న బుధవారం రోజున ఉదయం ఆరు గంటలకు కంకవనం తీసుకురావడంతో జాతర మొదలవుతుంది. అనంతరం మొగుళ్లపల్లి పెద్దవాగు నుండి సారలమ్మను పూజారులు సాయంత్రం గద్దె పైకి తీసుకు వస్తారు. 22న గురువారం సాయంత్రం సమ్మక్కను పెద్దవాగు నుంచి గద్దెకు చేరుస్తారు. 23న శుక్రవారం రోజున కొలువుతీరిన సమ్మక్క సారలమ్మలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ముక్కులు చెల్లిస్తారు. 24న శనివారం తల్లులు తిరిగి వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.

ఆగని ఇండ్ల అక్రమ నిర్మాణాలు?

రేగులగూడాన్ని పట్టించుకునేవారే లేరా..?

అధికారులు మందలించిన ఆగని వైనం

యథేచ్ఛగా ప్రభుత్వ భూముల్లో కట్టడాలు

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి



నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో గ్రామపంచాయితీ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా యథేచ్ఛగా అక్రమ ఇంటి నిర్మాణాలు కొనసాగుతున్నాయి. నిర్మాణాలు ఆపాలని సంబంధించిన అధికారులు అక్రమార్కులపై కేసులు, నోటీస్‌లు ఇచ్చినా కట్టడాలు ఆగడం లేదని అధికారులే బహిరంగంగా చెప్పడం గమనార్హం. ఎక్కువగా సర్వే నెంబర్లు 132, 248, 176, 145, 3/ఏలో అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది.ఇష్టానుసారంగా ఇండ్ల నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసులు పెడతామని అధికారులు హెచ్చరించినా అధికారుల మాటలు బేఖాతర్ చేస్తూ యథేచ్ఛగా ఇంటి నిర్మాణాలు సాగిస్తున్నారు. గతంలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేపట్టిన పలువురికి షోకాజ్ నోటీలు, కేసులు సైతం చేసిన అక్రమ ఇండ్ల నిర్మాణాలు అగకపోవడం విడ్డురంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులు ఇచ్చే మామూళ్లకు అధికారులు తలొగ్గి తూతుమంత్రంగా దాడులు చేస్తున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధించిన జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కార్మిక గుర్తింపుకార్డు... ప్రయోజనాలు మెండు : డీసీఎల్ రమేష్‌బాబు



నవతెలంగాణ-సుబేదారి

కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం జారీ చేస్తున్న కార్మిక ఉపాధి కార్డు కలిగిఉన్న కార్మికులకు ఎంతో ప్రయోజం చేకూరుతుందని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ రమేష్‌బా బున అన్నారు. సోమవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో 1,75,628 మందికార్డుహోల్డర్స్ ఉన్నారు. మేల్ వర్కర్స్ 94,98 8, మంది మహిళా కార్మికులు 80619 మందిఉన్నారు. ఇప్పటి వరకు వివాహాలు, మెటర్నరీ, న్యాచురల్ డెత్, ఆక్సిడెంట్ డెత్ దరఖాస్తులు 6,447 అందగా అందులో 6087 మంది కార్మికులకు వారి వారి అకౌంట్లో నగదు జమ అయినట్లు డిప్యూటి క మీషనర్ ఆఫ్ లేబర్ (డీసిఎల్) తెలిపారు. ఇంకా 360 మంది అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు.2023-2024 ఆర్థిక సంవత్సరం మొత్తం కార్మికశా ఖ నుండి గుర్తింపు కార్డు కలిగిన లబ్ధిదారులకువివాహ ప్రోత్సాహకాలు 1630 దరఖాస్తులకు గాను రూ.4, 89,61,036లు, 2935కేసులకు ప్రసూతి సహాయం కింద రూ.8,81,61,301 లు, ప్రమాదవశాత్తు మృతిచెందిన 141 కేసుల్లో రూ.8,88,35,320లు, సాధారణ మరణాలకు సంబంధించి 1131 కేసుల్లో రూ.14,63,92,598లు ప్రమాదాల్లో గాయపడిన ఆసుపత్రుల్లో చికిత్సపొందిన 247 మంది కార్మికులకు రూ.33,43,886 లు, పనుల్లో గాయపడి 25 శాతం, 50శాతం,100 శాతం అంగవైకల్యం ఉన్న 3 కేసుల్లో రూ.9,90,114లు అందించి నట్లు వివరించారు. దరఖాస్తులు, సంబంధిత సర్టిఫికెట్లను మీసేవ కేంద్రాల్లో డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసి ఫిజికల్ గా అధికారులకు అందజేయాలని డీసిఎల్ అన్నారు. లేబర్ కార్డుతో చాలా ఉపయోగాలు ఉన్నాయని అర్హులైన ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికుడు కలిగి ఉండాలన్నారు. ఈ లేబర్ కార్డు ఉద్దేశం తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్‌బోర్డు ద్వారా కార్మికులకు కానుకలు, నష్ట పరిహారం ఆర్థిక సహాయం అందిస్తుంది.

భవన నిర్మాణ, నిర్మాణాల్లో, ఇతర వర్కర్లు కుఈ ఆర్థిక సహాయం చేస్తుంది.

ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తప్పక రిజిస్ట్రేషన్ చేసుకున్న కలిగి ఉండాలి.

18 నిండినప్పటి నుంచి 60 ఏళ్ల వయసు వరకు ఈ కార్డు పనిచేస్తుంది.

లేబర్‌కార్డును 5 ఏళ్లకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలి. 2017మే ఒకటి నుండి అమలులోకి వచ్చింది. కార్డు పొంది ఒక సంవత్సరం పూర్తయిన తర్వాత ఇవన్నీ అమల్లోకి ఉంటాయి.

కార్డుతో కలిగే ప్రయోజనాలు ...

కార్డు కలిగిన వారికి పాప గాని బాబు గాని జన్మిస్తే రూ.30 వేలు సహాయం ఇస్తుంది. రెండవసారి కూడా అందుతుంది. ఆడపిల్లలు ఉంటే పెళ్లికి రూ.30,000 వేలు, ఇద్దరు పిల్లల వివాహాలకు ఇస్తారు. సహజ మరణానికి రూ.1.30 లక్షలు ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6,30,000లు ఇస్తారు. ప్రమాదం ద్వారా 50శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.2.50 వేలు అందిస్తారు. 100శాతం అంగవైకల్యం ఏర్పడితే రూ.5లక్షలు అందజేస్తారు. 18 నుంచి 60 సంవత్సరాలు లోపు మధ్యలో ఉండాలి. సాధారణ మృతికి కార్మిక శాఖ నుండి జారీ చేసి గుర్తింపు కార్డు, గ్రామపంచాయతీ/మున్సిపాలిటీ నుంచి మరణ ధృవీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ, మృతిచెందినప్పటి ఫోటోలు. ప్రమాద మరణానికి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదై ఉండాలి. ఒకవేళ పోలీస్ కేసు ఎఫ్ఐర్ కాపీ రిపోర్టు, పోస్టుమార్టం రిపోర్టు, తహశీల్దార్ జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, డెత్ ఫోటోలు, కార్డు పొందే సమయం లో ఎవరు పేరు అయితే నామినీలో ఉంటుందో క్లైము సమయంలో కూడా అదే పేరు వర్తిస్తుంది. నామిని పేరుపై అప్లికేషన్ లో ఉండాలి. నామిని ఆధార్ కార్డు, రేషన్ కార్డు , ఆరు ఫోటోలు ,బ్యాంక్ పాస్బుక్ ఫోటో ఉండాలి. సాక్షులుఇద్దరు సాక్షులు కూడా కావాలి సాక్షుల ఆధారు ,మొబైల్ నెంబర్లు ఉండాలి .సాక్షులు తెలిసిన వ్యక్తులై ఉండాలి, అంతిమ సంస్కారాల్లో పాల్గొన్న వారై సాక్షులుగా ఉంటే చాలా మంచిది.నేరుగా ఆ లేబర్ డిపార్ట్మెంట్ నుంచి నామినికి ఖాతాలోకి నగదు బదిలీ అవుతుంది. చెక్కులు గాని వేరే ఇతర ఏమీ ఉండవు లేబర్ ఆఫీసు రహస్యంగా ఉంచుతారు .

వివాహ కానుక రూ.30వేలు ....

వివాహ కానుక పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి లేబర్ కార్డు రెగ్యులర్ అయి ఉండాలి. ఆ కార్డులో కార్డుదారు కుమార్తె పేరు ఉండి కార్మికుని ఆధార్ కార్డు ఉండాలి. బ్యాంక్ ఖాతా పాస్‌బుక్ రెగ్యులర్, రేషన్‌కార్డులో కూతురు పేరు, 4 పాస్ ఫోటో సైజు ఫోటోలు, వివాహ కానుకను కూతురు సంబంధించిన డాక్యుమెంట్స్ మ్యారేజ్ సమయంలో ఎస్ఎస్‌సి మెమో, పుట్టిన తేదీ సర్టిఫికెట్ / బోనఫైడ్ సర్టిఫికెట్ ఉండాలి. పెళ్లి కూతురి వయసు 18 ఏళ్లు నిండి ఉండాలి. గ్రామ పంచాయతీ / మున్సిపాలిటీ / రిజిస్ట్రేషన్ కార్యాలయం నుండి జారీ చేసిన వివాహ నమోదు సర్టిఫికెట్ ఉండాలి. పెళ్లి సమయంలో తీసిన తాళికట్టే ఒకఫోటో, దండలతో ఒక ఫోటో, గ్రూప్‌ఫోటో ఉంటే మంచిది. అమ్మాయి, అ బ్బాయి తరుపున రెండుసెట్ల పెళ్లికార్డులు, ఇద్దరుసాక్షుల ఆధార్‌కార్డులు ఉండాలన్నారు.

అంతా పకడ్బందీగా నిర్వహిస్తున్నాము : రమేష్ బాబు, డీసీఎల్



కార్డు నిరుపయోగం అవుతుందనే 'నవతెలంగాణ' అడగగా అదేం లేదు ఎఎల్ వోలు పకడ్బందీగా పరిశీలించిన తర్వాతనే కార్డులు జారీ చేస్తున్నారు. ఇప్పుడు అం తా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలి. కార్మికుని వేలి ముద్ర తోనే రిజిస్ట్రేషన్ అవుతుంది. నేనువచ్చాక చాలాపెండింగ్ ఫైళ్లుక్లియర్ చేసాము.

పైసలిస్తేనే ఫైలు కదిలేది : కుసుమ శ్యాంసుందర్, శ్రమశక్తి, రాష్ట్ర కార్మిక నాయకుడు



హన్మకొండ, కాజీపేట సహాయ కార్మిక అధికారులు భవన నిర్మాణ కార్మికుల సహజ మరణం, ఆక్సిడెంట్లు మరణం, ప్రసూతి సహాయం, పెళ్లి కానుక తదితర క్లెయిమ్‌లను కాజీపేట, హనుమకొండ, నర్సంపేట, పరకాల సహాయ కార్మిక అధికారులు డబ్బులు ఇస్తేనే మంజూరు చేస్తున్నారు. లేదంటే ఫైలు రాలేదని చెబుతూ, కావాలని రిజెక్ట్‌లో పెడుతున్నారు. డబ్బులు ఇచ్చిన వారి ఫైల్స్ ముం దుకు వెళ్తున్నాయి. ముందుగా క్లేము కోసం మీ సేవలో అప్లై చేసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం వలన వారి ఫైల్స్ పక్కన పెడుతున్నారు. గతంలో పై అధికారుల దృష్టికి ఎన్నిసార్లు పోయినా చూసి చూడనట్లుగా చెప్తున్నారు. 3వేలకు పైగా క్లెయిమ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

చాలా కాలం ఆలస్యం అవుతుంది : టీ. ఉప్పలయ్య, సీఐటీయూ అనుబంధం, యూబిడబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి



కార్మికులు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిజమైన కార్మికులు దరఖాస్తు చేసుకుంటే మాత్రం నెలలు పడుతూ ఉంది పైరవీకర్లు, మీసేవ నిర్వాహకులు, కార్డుకు 500 నుంచి 800 వందలు వసూళ్లు చేసి, ఏఎల్ఓ లకు ముట్ట చెప్పితే, పైరవికార్లువే ముందు చేస్తున్నారు. బయోమెట్రిక్ సిస్టంతో కార్మికులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మీసేవా కేంద్రం నిర్వాహకులు, పైరవీకారులు, లేబర్ అధికారులు కుమ్మక్కై త్వరగా చేస్తున్నారు. కార్మికులు, కార్మిక సంఘాలనాయకులు ఫైల్స్‌తీసుకెళ్తే చాలాకాలం పెండింగ్‌లో ఉంటున్నాయి.

పెన్షన్‌దారులు జాగ్రత్తలు పాటిస్తున్నారా ?

నవతెలంగాణ-వరంగల్

ఉద్యోగరీత్యా పదవి విరమణ అయిన తర్వాత డాక్యుమెంట్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో టీపీఆర్ పీఏ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్రోజు పరమేశ్వర్‌తో 'నవ తెలంగాణ' ముఖాముఖి

నవతెలంగాణ : పెన్షన్‌దారులకు పీపీఓ అంటే ఏమిటీ ?

పరమేశ్వర్ : పెన్షనర్లకు అత్యంత ముఖ్యమైన డాక్యుమెంట్ పీపీఓ,ఏజీ కార్యాలయం నుండి పెన్షన్ మంజూరు చేస్తూ ఇవ్వబడే పెన్షన్ పేమెంట్ ఆర్డర్ ను పీపీఓ అంటారు. సర్వీసులో ఉండగా రిటైర్మెంట్ కు ముందు పెన్షన్ ప్రపోజల్స్ ఎస్ ఆర్‌తో పాటు పంపినపుడు ఏ జీ కార్యాలయం వారు పరిశీలించి పెన్షన్ మంజూరు చేస్తూ జారీచేసే ఉత్తర్వులే పీపీఓగా పిలుస్తాం.

నవతెలంగాణ : పెన్షనదారులు ఏజీ కార్యాలయం లో వారు పర్సనల్ కాపీ రిజిష్టర్ పోస్టులో పంపు తారు. మరొక కాపీ ఎస్ ఆర్ తో పాటు డీడీవోకు పంపుతారు. మన పెన్షన్ ప్రపోజల్స్ ఓ సెట్ తో పాటు మరొక కాపీ సంబందిత జిల్లా ట్రెజరీ అధి కారికి, మరొక కాపీ మనం పెన్షన్ పొందే ఏటీ ఓ, ఎస్ టీ ఓ కార్యాలయానికి పంపుతారు. పర్సనల్ కాపీ సబ్ ట్రెజరీ అధికారి వెరిఫై చేసి జిల్లా ట్రెజరీ అధికారి నుండి ఆమోదంతో వచ్చిన వివరాలతో సరిచూసుకొని పెన్షన్ చెల్లింపుకు ఉత్తర్వులు ఇస్తారు. పర్సనల్ కాపీపై ఎండార్స్‌మెంట్ వ్రాసి మనకు తిరిగి ఇవ్వడం జరుగుతుంది. ఆ కాపీని జాగ్రత్తగా భద్రపరుచుకో వలసిఉంటుంది. సర్వీసులో ఉన్న వారికి ఎస్ఆర్ లాగా, రిటైర్ అయిన వారికి పీపీఓ ఉంటుంది. అందువల్ల మన పీపీవో ను ఒక రిజిష్టర్ రూపంలో రూపొందించుకోవాలి.

నవతెలంగాణ : ఎలా రిజిష్టర్ గా తయారు చేసుకోవాలి ?

పరమేశ్వర్ : ముందుగా మొదటిపేజీలో పదవి విరమణ అయిన వారి పేరు, రిటైర్ అయిన తేదీ, హోదా, కార్యాలయం- రిటైర్ అయినప్పటి పే, పే స్కేల్, గ్రేడు, చిరునామా, పుట్టిన తేది, పర్మనెంట్ అడ్రస్, మొబైల్ నెం, ఆధార్ నెంబరు, పాన్ నెంబర్, బ్లడ్‌గ్రూప్, బ్యాంకు ఖాతా నెంబరు, బ్రాంచ్ వంటి పర్సనల్ డిటైల్స్ వివరాలు టైప్ చేసి గాని వ్రాసి పెట్టుకోవాలి.మన పిపిఓ ఆర్డర్ ముందు, వెనుక ఒక దళసరి పోలథిన్ పేపర్ పెట్టండి. తరువాత ఓ పది ఏ4 సైజ్ కాంక్వెస్టు పేపర్లు, తెల్లకాగితాలు పెట్టాలి. ఆధార్, పెన్షన్ బ్యాంకు పాస్ బుక్ మొదటి రెండు పేజీలు, పేన్ కాపీ, ఈ హెచ్ ఎస్ కార్డు స్కేన్ , జెరాక్సు కాపీలు స్పవుజ్ ఆధార్ , పాన్ ,ఈహెచ్‌ఎస్ కార్డు స్కేన్, జెరాక్సు కాపీలు పెట్టుకోవాలితరువాత ఓ నాలుగు వైట్ పేపర్స్ పెట్టి అందమైన బౌండ్బుక్ గా తయారు చేయించి భద్రంగా ఉంచుకోవాలి.

నవతెలంగాణ : పీపీఓ రిజిష్టర్ ఉపయోగం

పరమేశ్వర్: రివైజుడ్ పెన్షన్ ఫిక్సేషన్, పీఆర్ సీ ఫిక్సేషన్, క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ మంజూరు వంటి అంశాలను ఈ బుక్ లో రికార్డు చేసే వీలుంది పెన్ష నర్ తదనంతరం పెన్షన్ మంజూరుకు ట్రెజరీ వారు పీపీ వో ఒరిజనల్ ఇవ్వమని అడుగుతారు. ఏదేని కారణంతో పీపీవో కోల్పోతే ఎస్ టి వో ద్వారా డీటీవో కి నిర్ణీత ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకొని డూప్లికేట్ పీపీవో పొందేవీలుఉంది

నవతెలంగాణ : బీపీపీఓలో ఏ అంశాలుంటాయి?

పరమేశ్వర్: అందరు సర్వీసు పెన్షనర్లు తమ పీపీ వో ను ఓ సారి పరిశీలించుకోవాలి.సర్వీసు పెన్షనర్ పేరు, పుట్టినతేదీ నమోదు చేయబడి ఉంటాయి. అవి సరిగా నమోదయిందా? లేదో పరిశీలించుకోవాలి.

అస్తవ్యస్తం..ఆగమాగం 'భగీరథ' పైప్‌లైన్ పనులు..







నవతెలంగాణ-నర్సంపేట

మిషన్ భగీరథ పథకం పైప్‌లైన్ పనులు అస్తవ్యస్తంగా మారాయి..రోడ్లపైనే పైప్‌లైన్‌లు, గేట్ వాల్స్ ఏర్పాటు..ప్రధాన రోడ్ల నుంచి మొదలుకొని వీధి రోడ్లన్నీ గుంతలు మయంగా మారాయి..వాహనాల నుంచే కాదు కాలినడక వెళ్లడానికి కూడా తీవ్ర ఇక్కట్లు పాలువకావాల్సి వస్తుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. పలు వీధిల్లో రోడ్లకు అడ్డంగా కులాయి నల్లా పైప్‌లైన్‌లకై అడుగడుగునా తవ్వకాలు చేయడం వల్ల సీసీ, బీటీ రోడ్లన్నీ ధ్వంసమైయ్యాయి. అతి తక్కువ లోతుల్లో తవ్వి కులాయిపైపులు వేసి వొదిలేయడంతో వాహనాలు తొక్కిఎక్కడిక్కడా పగిలిపో యాయి. ఇలా సాంకేతిక నిబంధనలను తుంగలో తొక్కి కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు తగు చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెలువడుతున్నాయి. పట్టణంలోని పలువార్డుల్లో ట్రయల్ రన్‌గా నీటిని విడుదల చేస్తున్నారు. పైప్‌లైన్‌ల వెంట అడుగడుగునా లీకేజీ లు వెలుగు చూస్తుండడం పనుల్లో డొల్లతనం ఎంటో ఇట్టే బయటపడింది. ఇటివల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పనుల పురోగతిపై సమీక్ష చేశారు. అస్తవ్యస్తంగా మారి న పనుల వల్ల జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టర్, ఇంజనీరు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేగ వంతంగా పూర్తిచేసి రిస్టోరింగ్ పనులతో రోడ్లను బాగు చేయాలని ఇంజనీరు అధికారులను ఆదేశించారు. అయినా లక్ష్యం మేరకు పనుల్లో తగినంత పురోగతి కానరావడం లేదు. ఇలా అస్తవ్యస్తంగా మారిన మిషన్ భగీరథ ప నుల వల్ల యేండ్లు గడిచినా ఇంటింటా శుద్ధి నీరు అందని ద్రాక్షగా మిగిలిందని పట్టణ ప్రజలు వాపోతున్నారు.



ఏళ్లు గడిచినా అందని 'మిషన్' శుద్ధినీరు

రోడ్లపైనే ఏయిర్ వాల్స్..పైప్‌లైన్‌లు..

ఎమ్మెల్యే సమీక్షించినా.. ఇంకా నత్తనడకేనే..

అడుగడుగునా గుంతల రోడ్లు..

పట్టణ ప్రజలకు తప్పని తిప్పలు

పనుల పురోగతి ఇలా..

పట్టణంలోని 24వార్డుల్లో 13,756 గృహాలలో 40 వేల మంది నివసిస్తున్నారు. ఇంటింటా మంచి నీటిని అందించడానికి మిషన్ భగీరథ పథకం కింద ప్రభుత్వం రూ.48 కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు కిందటేడాది ఏప్రిల్ నెల వరకే పూర్తి చేయడానికి ఇంజనీరు అధికారులు లక్ష్యంగా ఎంచుకున్నారు. సర్వాపురం (కుమ్మరికుంట) మూడేండ్ల క్రితమే 500 కిలో లీటర్‌ల సామర్థ్యం కలిగిన ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం పూర్తి చేశారు.శాంతి నగర్‌లో 800 కిలో లీటర్‌ల ట్యాంకు, సాంఘీక సంక్షేమ గురుకులంలోని 1000 కిలో లీటర్‌ల ట్యాంకు స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి అయింది. మున్సిపల్ కార్యాలయంలోని 600 కిలో లీటర్‌ల సమార్థ్యం కలిగిన ట్యాంకు ఇంకా నిర్మాణం పూర్తి దశకు చేరుకుంది. ఇక ఇదివరకే జెడ్పీ బాలుర పాఠశాలలో, బొందబడి ఆవరణంలో, శాంతినగర్‌లో ట్యాంకులు ఉన్నాయి. పట్టణంలోని ఏడు ట్యాంకుల ద్వారా 24 వార్డులలో 13,756 గృహాలకు కులాయిల ద్వారా నీటి సరఫరా చేయడానికి 7 జోన్‌లుగా పరిగణించారు. ఇందుకోసం ఫీడర్‌మెన్ పైప్‌లైన్‌లను 150 డయా కే7 నుంచి 400 డయా కే7 సామార్థ్యం కలిగిన 5509.5 మీటర్‌ల పైప్‌లైన్ వేయాల్సి ఉంది. ఇప్పటి వరకు 5473.14 మీటర్‌ల మేరకు పనులను పూర్తి చేశారు. మరో 36.36 మీటర్‌ల పైప్‌లను ఏర్పాటు మిగిలి ఉంది. వార్డుల్లో నీటి సరఫరాకు 1,58,537 మీటర్‌ల పైప్‌లైన్ విస్తరణకు గానూ 1,57,766 మీటర్‌ల మేరకు పూర్తియిందని ఇంకా 770.36 మీటర్‌ల పైప్‌లైన్ పనులు చేయాల్సి ఉంది. 10,615 కులాయిల అమర్చాల్సి ఉండగా ఇప్పటి వరకు 8,872 ఏర్పాటు చేశారని ఇంకా 1,743 ఇండ్లకు నల్లాలను బిగించాల్సి ఉందని ఇంజనీరు అధికారులు పేర్కొన్నారు.

అడుగడుగునా గోతులు..నాణ్యత లోపంతో రిస్టోరింగ్ పనులు..

పైప్‌లైన్ పనులకై ప్రధాన, అంతర్గత రోడ్లు, పక్కన తవ్వకాలు చేపట్టారు. పలు వీధిల్లో గుంతలు పూడ్చకుండా వొదిలేశారు. సీసీతో మర్మత్తులు చేపట్టినా ఆనతీలోనే రోడ్ల గుంతలు మయంగా మారాయి.. దీనివల్ల బాటసారులు, వాహనాలపై వెళ్లే వారు పలు ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు. పైప్‌లైన్‌ల కోసం 27.9 కిలో మీటర్ల నిడివి కలిగిన రోడ్లను తవ్వినట్లు ఇంజనీరులు పేర్కొన్నారు. ఇందులో 12.12 కిలో మీటర్ల రోడ్లను మరమ్మత్తులు చేసినట్లు చెప్పారు. 15.78 కిలో మీటర్‌ల మేరకు రిస్టోరింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. వీధి రోడ్లలోనే కాదు ప్రధాన రహదారులో చేపట్టిన రిస్టోరింగ్ పనులు నాణ్యత లోపించింది. సీసీ పనులను వైబ్రేటర్‌తో చేయకపోవడం వల్ల కొద్ది రోజుల్లోనే సీసీ పగిలిపోయి గుంతలుగా మారుతున్నాయి. మరోవైపు వీధి రోడ్లను అడ్డంగా పగలకొట్టి తవ్వకాలు చేసి నల్లాలను అమర్చారు. రోడ్ల మరమ్మత్తు పనులు టూత్ పాలిష్‌గా చేసి వొదిలేశారు. వాసవీ కళ్యాణ మండపం వీధిలో కులాయి పైప్‌లు రోడ్లపైనే వేలాడు తూ ఉండడం పనుల్లో లోపించిన నాణ్యత ఎంటో ఇట్టే కన్పిస్తుంది. ఇదిలా ఉంటే ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన ఏయిర్ వాల్స్ వల్ల నీరు లీకై బీటీ దెబ్బతినడమే కాకుండా రోజంటికీ వాహనాల రద్దితో ప్రమాదాలు కూడా చోటుచేసుకొనే అవకాశం లేకపోలేదు. ఇక భవిష్యత్‌లో రోడ్ల విస్తరణ అనివార్యంగా చేసినట్లయితే ఏయిర్ వాల్స్ అడ్డంకిగా మారకతప్పదనే చెప్పాలి. ఇంజనీరు అధికారులు దీనికి ప్రత్యమ్నాం వెతకాల్సిన అవసరంఉంది. ఇప్పటికైనా పైప్‌లైన్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి వేగవంతంగా పూర్తి చేయడానికి అధికారులు తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పనులను వేగవంతంగా చేపట్టడానికి చర్యలు : శాంతి స్వరూప్, ఏఈ మున్సిపల్ నర్సంపేట

ట్యాంకుల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. పలు ప్రాంతాల్లో ఇంకా పైప్‌లైన్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. సర్వాపురం, ద్వారకపేట, శాంతి నగర్ ప్రాంతాల్లో ట్రాయల్ రన్ చేస్తున్నాం. లీకేజీలు సరిచూశాకే రిస్టోరింగ్ పనులు చేపట్టాల్సి ఉంది. నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్లన్నీ రిస్టోరింగ్ చేస్తాం









జగమేలే తల్లుల కోసం.. ఎదురుచూస్తున్న భక్తజనం

మేడారం ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తుల విడిది

మేడారంలో లక్షకు పైగా వ్యాపార సముదాయాలు

జంపన్న వాగు పుణ్య స్థానాలతో పులకిస్తున్న భక్తులు

నవతెలంగాణ - ములుగు

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కోసం భక్తజనం తపించిపోతున్నారు. ఈ నెల 21 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా చిలకల గుట్ట నుండి మేడారం గద్దెను అధిష్టించి సమ్మక్క తల్లి, కన్నెపల్లి నుండి సార్లమ్మ తల్లి, పడగిద్దరాజు గోవిందరాజుల ఆగమనం కోసం కొట్లాదిమంది భక్తులు ఎదురుచూస్తున్నారు.

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాగసిద్ధ పౌర్ణమి రోజు వనం నుండి జనంలోకి చేరే సమ్మక్క సారలమ్మ తల్లులకు మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది.



అయితే ఆదివాసి గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా గుడి, గోపురం లేకుండా అర్చన, అభిషేకం లేని జాతరగా ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు దక్కించుకున్న మేడారం జాతరకు దేశం నలుమూలల నుండి పలు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు మేడారం చేరుకుంటారు. విదేశాల్లో స్థిరపడ్డ భారతీయులు సైతం మేడారం జాతరకు వెళ్లి మొక్కులు చెల్లించుకోవడం ఏళ్ల తరబడి ఆనవాయితీగా వస్తుంది. అత్యంత వైభవంగా మహిమాన్విత తల్లులుగా చరిత్ర మేడారం జాతర. మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండగా ఇప్పటికే పెద్ద ఎత్తున మేడారం జాతర కోసం భక్తులు విడిది చేశారు.

మేడారం చుట్టుపక్కల ఆరు కిలోమీటర్ల పరిధిలో భక్తజన సందోహం కనిపిస్తుంది. భక్తుల కోసం చుట్టుపక్క గ్రామాలైన రెడ్డిగూడెం, కొత్తూరు, కన్నెపల్లి, ఊరటం, ఏలుబాక తదితర గ్రామాల్లో విడి కేంద్రాలను ఆయా గ్రామస్తులు ఏర్పాటు చేశారు. సుమారు లక్షకుపైగా వ్యాపారులు మేడారం తరలివచ్చే కోట్లాదిమంది భక్తులకు సౌకర్యాల కోసం దుకాణ సముదాలను ఏర్పాటు చేసుకున్నారు. ఏది ఏమైనా మేడారం జన జాతర జగమేలే తల్లుల ఆగమనం కోసం భక్తజనం ఎదురుచూస్తున్నారు.

దుబ్బ జాతరకు సిద్దమైన అమ్మవార్ల గద్దెలు

21 నుంచి వన దేవతల జాతర

భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-మల్హర్‌రావు

గిరిజన తల్లుల సమ్మక్క,సారలమ్మ జాతరకు వెలయింది. ఈ నెల 21 నుంచి 23 వరకు వన దేవతల మహా జాతర జరగనుంది. ఇప్పటికే పల్లె, పట్టణం అనే తేడా లేకుండా భక్తులు ఎత్తు బెల్లం మొక్కు చెల్లించేందుకు సమ్మక్క మేడారం వెల్లుతుండడంతో పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంది. మండలంలోని దుబ్బపేట శివారు, చిన్నతూండ్ల గ్రామపరిదిలోని పంట పొలాల్లో ఉన్న సమ్మక్క సారలమ్మ గద్దెలు దుబ్బ జాతరకు ముస్తామయ్యాయి.ఎండోమేంట్ నుంచి మంజురైన నిధులతో సెంట్రల్ లైటింగ్, అమ్మవార్ల గద్దెల చుట్టూ ప్లాట్ పారమ్,విద్యుత్,తాగునీరు,తదితర ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.జాతర సందర్భంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపు సైతం ఏర్పాటు చేయనున్నారు. సందర్శకులకు ఎండ తగలకుండా చలువ పందిళ్లు



వేయనున్నట్లుగా నిర్వహకులు తెలిపారు.

దుబ్బజాతర చరిత్ర...

కాకతీయుల రాజుల నాటి కాలంలో పులి స్థావరాలు ఏర్పాటు లో భాగంగా పులి అడుగులపై శివసత్తుల పునకంతో సుమారు రెండు వందల సంవత్సరాలుగా జాతరను చిన్నతూండ్ల గ్రామానికి చెందిన గౌడ కులానికి



చెందిన వారు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఆలయానికి చైర్మన్‌గా కోట లక్ష్మయ్య గౌడ్ ఉన్నారు. ఆయన నేతత్వంలో అమ్మవార్ల గద్దెలు రంగురుగులతో ముస్తాబయ్యాయి. సందర్శకులకు మంచినీటి, మరుగుదొడ్లు, స్నానపు గట్లు,చలువ పందిళ్లు తదితర సౌకర్యాలు ఎండోమెంట్ నుంచి మంజూరైన నిధులతో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. ప్రతి మూడేళ్లకొక్కసారి మేడారం మహజాతర ఉత్సవాలు పురస్కరించుకుని దుబ్బ జాతర ఉత్సవాలు నిర్వహించునట్లుగా తెలిపారు. ఈ నెల 21 నుంచి 23 వరకు మూడు రోజులపాటు జాతర వేడుకలు ఘనంగా నిర్వహించునట్లుగా నిర్వాహకులు, చైర్మన్ లక్ష్మయ్య తెలిపారు. ఈ జాతర ఉత్సవాలకు మండలంలోని తాడిచెర్ల, చిన్నతూండ్ల,పెద్దతూండ్ల, మల్లారం,కొయ్యూర్ గ్రామాల నుంచే కాకుండా భూపాలపల్లి, కాటారం పట్టణాల నుంచి వేలాదిమంది తరలివస్తారని నిర్వాహకులు తెలిపారు.

మేడారం జాతర పనుల్లో

పంచాయతీరాజ్ శాఖ పరుగులు

యుద్ధ ప్రాతిపదికన పనుల నిర్వహణ

ఫిబ్రవరి 10 వరకు పనులు పూర్తి

పంచాయతీరాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్ వెల్లడి

మంత్రి సీతక్క, కలెక్టర్ చొరవతో మరిన్ని అభివృద్ధి నిధులు



నవతెలంగాణ-ములుగు

మేడారం జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన జన జాతర అయితే మేడారం జాతర పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతాయని జాతర పనులకు ముందస్తు ప్రణాళిక లేకుండానే అధికారులు ఆగం మేఘాల మీద పనులు జాతర దగ్గరికి వచ్చాక చేపడతారని అనేక విమర్శలు వినిపిస్తాయి అయితే పంచాయతీరాజ్ శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల ప్రత్యేక చొరవతో పంచాయతీరాజ్ శాఖకు చెందిన పనులను ఇంజనీరింగ్ అధికారులు గుత్తేదారులను పరుగులు పెట్టిస్తున్నారు. మేడారం జాతర నిధుల్లో భాగంగా ప్రభుత్వం 75 కోట్ల రూపాయలను విడుదల చేయగా పంచాయతీరాజ్ శాఖకు 10.67కోట్ల నిధులను కేటాయించారు. వీటితోపాటు అదనంగా ఆలస్యంగా 1.12 కోట్ల నిధులను మంజూరు కి అనుమతించారు. దీంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసేందుకు రేయింబవళ్ల శ్రమిస్తున్నారు. ఇప్పటికే 80 శాతానికి పైగా పనులు పూర్తికాగా మొదట టెండర్లు ప్రారంభించిన పనులు నాలుగో తారీఖు వరకు పూర్తి అవుతాయని, ఆలస్యంగా గుర్తించి కేటాయించిన పనులు ఫిబ్రవరి 10 వరకు పూర్తి అయితాయని పంచాయతీరాజ్ శాఖ ఈఈ అజయ్ కుమార్ సూర్యప్రతినిధికి వివరించారు. పనులు పూర్తి నాణ్యతతో ఫిబ్రవరి 10 వరకు అన్ని పనులు పూర్తిచేసే విధంగా పని చేస్తున్నామని ఈఈ తెలిపారు.

చిన్న ఆలోచనతో శాశ్వత పరిష్కారం

మేడారం జాతరకు ఎన్నో మార్గాలు ఉన్నప్పటికీ మరిన్ని ప్రత్యామ్నాయ మార్గాలతో భక్తుల రాకపోకలకు వెసులుబాటు దొరుకుతుంది. ఇందులో భాగంగానే గతంలో రాఘవపట్నం రోడ్డును పూర్తిస్థాయిలో ఉపయోగించుకునేవారు. అయితే గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల బ్రిడ్జి కనెక్టివిటీ రెండువైపులా పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలంటూ జిల్లా కలెక్టర్ పిఆర్ ఈఈ అజయ్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. వాగులో నుండి రోడ్డు వేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించగా, జిల్లా కలెక్టర్ అనుమతితో శాశ్వత నిర్మాణం నిర్మాణం కోసం పిఆర్ ఈఈ 40 లక్షల అంచనాలతో కొట్టుకుపోయిన రోడ్డును పూర్తిస్థాయిలో కనెక్టివిటీ కలిపేందుకు అంచనాలు సిద్ధం చేసి టెండర్ కి వెళ్లారు.

అయితే సదరు గుత్తేదారు 31.68 లెస్ తో టెండర్ వేసి 28 లక్షలతో సదరు పని పూర్తి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకోగా కేవలం అతి తక్కువ కాలంలోనే పనులు పూర్తి చేయడం ఇంజనీరింగ్ అధికారుల చిత్తశుద్ధికి కాంట్రాక్టర్ నైపుణ్యానికి అద్దం పడుతుంది. ఒక చిన్న ఆలోచన, జిల్లా కలెక్టర్, అధికారుల సహకారంతో తాత్కాలిక పనులు కాస్త శాశ్వత పనులుగా మారిపోయాయి. దీంతో గ్రామస్తులు సీతక్కకు పాలాభిషేకం చేసి తన కతజ్ఞతలు తెలిపారు.

ఎన్నో సవాళ్లు అయినా అధిగమిస్తాం

మేడారం జాతరలో పనులు పూర్తి చేయాలంటే ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, సమ్మక్క సారలమ్మ తల్లుల దయతో అన్ని సవాలను అధిగమించి నాణ్యతతో కూడిన పనులను చేసెందుకే తాము కత నిశ్చయంతో ఉన్నామని, మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిల పూర్తి సహకారంతో మేడారం జాతర పనులు పూర్తిగా వేగవంతంగా నాణ్యతతో జరుగుతున్నాయని పిఆర్ ఈఈ అజయ్ కుమార్ తెలిపారు.



ట్రాఫిక్ మళ్లింపును పాటించాలి

వాహనదారులు పోలీసులకు సహకరించాలి

వన్ వే వాహనాలకు ఎదురు ప్రయాణం చేయొద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు తెలంగాణ కుంభమేళాగా పిలువబడే అత్యంత వైభవంగా జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు తరలివచ్చే భక్తులకు జయశంకర్ జిల్లా పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ఖరే తెలిపారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా మీదుగా మహారాష్ట్ర వాహనాలతో పాటు, వివిధ జిల్లాల వాహనాలు, చేరుకోవడం, తిరుగు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.

మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్, పెద్దపల్లి, మంచిర్యాల, వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రైవేట్ వాహనాలు, కాటారం, చింతకాని క్రాస్ రోడ్ నుండి యామన్ పల్లి, పెగడపల్లి, సింగారం మీదుగా కాల్వపల్లి క్రాస్ నుంచి మేడారం, చేరుకుని, తిరుగు ప్రయాణంలో అదే రూట్ లో తమ గమ్యస్థానానికి చేరుకోవాలి, ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు మాత్రం కాటారం భూపాలపల్లి, గాంధీనగర్ క్రాస్, ఘనపూర్, జంగాలపల్లి, పస్రా తాడ్వాయి మీదుగా మేడారం చేరుకుని తిరిగి ఇదే మార్గం గుండా తిరుగు ప్రయాణం చేస్తాయి.

హైదరాబాద్ హనుమకొండ, వరంగల్ అదే రూట్ నుంచి వచ్చే వివిధ ప్రైవేట్ వాహనాలు ములుగు, పసరా మీదుగా మేడారం చేరుకుని మేడారం మార్గం వన్ వే ఉన్న నేపథ్యంలో నార్లపూర్, బయ్యక్కపేట, దూదేకులపల్లి రాంపూర్, భూపాలపల్లి రేగొండ మీదుగా వారి గమ్యస్థానాలకు చేరుకుంటారు. ఈ రూట్ లో కచ్చితంగా వన్ వేలో మాత్రమే వాహనాలు నడుస్తాయి. ట్రాఫిక్ రద్దీ దష్ట్యా జిల్లా ప్రజలు వన్ వే వాహనాలకు ఎదురు ప్రయాణం చేయవద్దని ఎస్పీ సూచించారు.

భూపాలపల్లి పట్టణం సమీప ప్రాంతాల ప్రజలు మేడారం జాతర కోసం ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేసే ప్రజలు, చెల్పూర్, గాంధీనగర్, ఘనపూర్, జంగాలపల్లి పసరా మీదుగా ప్రయాణం చేయాలని, తిరుగు ప్రయాణంలో వన్ వే మార్గంలో తమ గమ్య స్థానం చేరుకోవాలని వెల్లడించారు. మేడారం జాతర నేపథ్యంలో ఇసుక లారీ లకు అనుమతి లేదని ఎస్పీ కిరణ్ ఖరే స్పష్టం చేశారు.

మేడారం జాతరకు 1400 మందితో బందోబస్తు

- **ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం**
- **'ఆప్' రూపకల్పనకు యత్నం**
- **'నవతెలంగాణ'తో ఎస్పీ డాక్టర్ శబరీష్**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరను విజయవంతం చేయడానికి 1,400 మం ది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ములుగు జిల్లాఎస్పీ డాక్టర్శబరీష్ తెలిపారు. 'నవతెలం గాణ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాతర విజయవంతానికి ఎదురయ్యే సమస్యలను ముందే గుర్తించినట్టు చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు, తొ క్కిసలాట, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతిస్తున్నట్లు చెప్పారు. ఈసారి జాతరలో శాశ్వత ప్రాతిపదికన నూతనంగా పో లీస్ కమాండ్ కంట్రోల్ను ఏర్పాటు చేయడం జరిగిందని, 500 కెమెరాలతోపాటు డ్రోన్ కెమెరాలతో జాతర పరిసర ప్రాంతాలన్నింటిని టిని కంట్రోల్ నుండి పర్యవేక్షించవచ్చన్నారు. సాంకేతిక పరిజ్ఞానం తో ట్రాఫిక్ రద్దీని గుర్తించి వెంటనే పరిష్కరించడానికి ఎఎన్పిఆర్ పరిజ్ఞానాన్ని వినియోగించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మేడారం వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఒక 'యాప్'ను రూపొం దించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తా మన్నారు. మేడారం జాతరను సక్సెస్ చేయడానికి చేపట్టిన చర్యల ను వివరించిన తీరును ఇంటర్వ్యూలో చూడవచ్చు.

నవతెలంగాణ ప్రతినిధి : మేడారం జాతరను విజయవంతం చేయడానికి ప్రధానంగా ట్రాఫిక్ నియంత్రణ, తొక్కిసలాట, శాంతి భద్రతల పరిరక్షణ కీలకమైనవి. వీటిలో వచ్చే సమస్యలను అధిగ మించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ డాక్టర్ శబరీష్ : మేడారం జాతరను విజయవంతం చే యడానికి 1,400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ సమస్యాత్మక ప్రాంతాలున్నాయో పరిశీలించాం. అక్కడ ట్రాఫిక్రద్దీకి అవకాశం లేకుండా ఎక్కువ మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి ఈ సమస్యను అధిగమిస్తాం.



నవతెలంగాణ ప్రతినిధి : జాతీయ రహదారి 163పై వరం గల్-ములుగు మధ్య పలుప్రాంతాల్లో పనులు పూర్తి కాలేదు. ఒగ్లా పూర్, నీరుకుళ్ల క్రాస్ రోడ్డు, పత్తిపాక క్రాస్ రోడ్డు, కటాక్షపూర్, పం దికుంట, జాకారం, గట్టమ్మ వద్ద ఎస్సారెస్పీ కాలువ వద్ద జాతీయ రహదారిపై కల్వర్టుల అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. ఇక్కడ ట్రా ఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలున్నాయి. ఈ సమస్యను ఎలా అధిగమిస్తారు ?

ఎస్పీ శబరీష్ : ఇప్పటికే ఈ ప్రాంతాలను పరిశీలించాం. కటా క్షపూర్ వరకు జాతీయ రహదారిపై పనులను ఈనెల 17లోపు ప నులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించడం జరిగింది. ఇం దుకు వారు అంగీకరించారు. మంత్రి సీతక్క కూడా ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్రద్దీ జరుగకుండా వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గట్టమ్మ బ్రిడ్జి వద్ద కూడా ఎక్కువ బందోబస్తును ఏర్పాటు చేస్తాం. సమస్య ఉత్పన్నమవుతుందనుకున్న ప్రాంతాల్లో ఎక్కువ సి బ్బందిని ఏర్పాటు చేసి రద్దీ జరుగకుండా నివారిస్తాం.

నవతెలంగాణ ప్రతినిధి : ట్రాఫిక్ నియంత్రణకు కొత్త టెక్నాల జీని వినియోగిస్తున్నట్లు తెలిసింది. అది ఏం టెక్నాలజీ ? ఎలా పనిచేస్తుంది ?

ఎస్పీ శబరీష్ : ఎఎన్పిఆర్ (ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్ని షన్) సాఫ్ట్వేర్తో ఎన్ని వాహనాలు వస్తున్నాయనేది గుర్తించి, ట్రా ఫి క్ రద్దీని నియంత్రించే అవకాశముంది. జాతరలో గతంలో ఎప్పుడు ఇలాంటి ప్రయోగం జరగలేదు. ఈసారి ఈ సాఫ్ట్వేర్ను వినియో గించి ట్రాఫిక్ రద్దీని ముందే గుర్తించి ముందస్తు చర్యలు తీసుకొని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నాం. ఇది ఆచరణలో ఎలా వుంటుందనేది త్వరలో తెలుస్తుంది.

నవతెలంగాణ ప్రతినిధి : తొక్కిసలాట, తో పులాట జరిగే ప్రాంతాలను గుర్తించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏమైనా వినియోగిస్తున్నా రా ? ఈ సమస్యను ఎలా అధిగమిస్తారు ?

ఎస్పీ శబరీష్ : ప్రతిసారి కమాండ్ కంట్రోల్ను తాత్కాలి కంగా ఏర్పాటు చేసేవాళ్లం. ఈ జాతరకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పా టు చేశాం. ఇందులో 500 కెమెరాలను పర్యవేక్షించడంతోపాటు డ్రోన్కెమెరాలతో జనసమూహాలు ఎక్కడ ఎక్కువవున్నారో తెలుసు కోవచ్చు. తొక్కిసలాట, తోపులాట జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటాం.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరకు వచ్చే భక్తులకు దర్శనం సులభంగా జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : జాతరకు వచ్చే వారికి వారు ఎటు వెళ్లాలి .. ఎలా వెళ్లాలో తెలిసేలా ఒక 'ఆప్'ను రూపొందించడానికి ప్రయత్నిస్తున్నాం. రెండ్రోజుల్లో ఈ 'ఆప్' విషయంలో ప్రకటన చేస్తాం. ఇది సక్సెస్ అయితే మేడారం వచ్చే వారికి గద్దెలకు ఎటు వెళ్లాలి, జంపన్నవాగుకు ఎటు వెళ్లాలి, బస్టాండ్కు ఎటు వెళ్లాలనేది సులభంగా తెలిసిపోతుంది.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరకు పెద్ద ఎత్తున మహిళలు త రలి వచ్చే అవకాశముందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో మహిళల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : ఈ విషయమై 1000 మంది మహిళా కాని స్టేబుళ్లను విధుల్లోకి తీసుకుంటున్నాం. ములుగు జిల్లాకు చెందిన 'షీ టీమ్స్' అన్నీ మేడారం జాతర విధుల్లో వుంటారు.

నవతెలంగాణ ప్రతినిధి : జాతరలో చోరీలు అధికంగా జరిగే అవకాశముంది. దొంగతనాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీ సుకుంటున్నారు ?

ఎస్పీ శబరీష్ : జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరుగకుండా లైటింగ్ ఎక్కువ పెట్టాలని విద్యుత్ శాఖాధికా రులకు చెప్పాం. వెలుగు ఎక్కువ వుంటే ఇలాంటి సంఘటనలు జరుగవు. అదేవిధంగా దొంగతనాలను నిరోధించడానికి 350 మం ది సిసిఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతరాష్ట్ర దొం గల ముఠాలపై సిబ్బందికి అవగాహన ఉన్నందున వీరి సేవలతో దొంగతనాలను అరికట్టడం జరుగుతుంది.

'మహా జాతర'కు సర్వం సిద్ధం


మేడారంలో బస్టాండ్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు ఇక ఒక్క రోజే ఉంది. 21(బుధవారం) నుంచి జాతర ప్రారంభం కానుంది. 21 నుంచి 24 వరకు జాతర అట్టహాసంగా జరగనుంది. ధనసరి అనసూయ సీతక్క మంత్రి అయిన తరువాత మొదటి సారి జరగనున్న జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు కూడా ముమ్మరం చేశారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులతో సమీక్షా సమావేశాలు జరిపి ఏర్పాట్లు చేశారు. 6వేల ఆర్టీసీ బస్సులతో పాటు, జంపన్న వాగు వద్ద స్నానపు గదులు, వాటర్ ట్యాపులు, దుస్తులు మార్చుకునే గదులు తదితరవి అన్ని సమకూర్చారు. ట్రాఫిక్ జామ్ సమస్య తలెత్తకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్ సర్వీసులను మంత్రి ప్రారంభించిన విషయం విధితమే. అలాగే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కూడా సంబంధిత అధికారులతో నిత్యం పర్యవేక్షిస్తున్నారు. మేడారం పరిసర ప్రాంతాలను పరిశీలించడంతోపాటు జాతరను సమీక్షించేందుకు కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది



నియమించడంతోపాటు సందర్శకుల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అత్యవసర సమయంలోనూ అవసరమున్న వారి కోసం ముందస్తుగా మందులు అందుబాటులో ఉంచారు. మొత్తంగా మేడారం మహా జాతర-2024ను విజయవంతం చేసేందుకు నిరంతర కృషి చేయడం విశేషం.

మేడారంలో ఉన్న ఆలయానికి ములుగు జిల్లా కేంద్రం నుంచి వరంగల్ నగరానికి దాదాపు 90 కిలో మీటర్ల దూరంలో ఉంది. వార్షిక జాతర సమయంలో నిత్యం బస్సులు అందుబాటులో ఉంటాయి. వాహనాల ద్వారా వచ్చే వారి కోసం ప్రత్యేంగా ఆప్‌ను కూడా రూపొందించారు. ఎలాంటి సమస్యలున్నా అందులో నుంచి తెలుసుకోవచ్చు. తప్పిపోయిన వారి వివరాలు కూడా ఫోటోలో గుర్తించి నమోదు చేయొచ్చు.


మేడారం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


వాహనాల్లో తరలొస్తున్న జనం


కంట్రోల్‌రూమ్‌ను ప్రారంభించిన అధికారులు


వైద్యశిబిరంలో వైద్యులు


రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శబరీష్


బస్సులను ప్రారంభించిన మంత్రులు

గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా..

జెడి డిఎస్ జగన్

నవతెలంగాణ - ములుగు

గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు డిఎస్ జగన్ పేర్కొన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్న ఆదివాసుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. మేడారం జాతర ప్రారంభానికి ముందు ఈ నెల 21 నుండి 24 వరకు నాలుగు రోజుల పాటు 40 బృందాలచే ప్రతిరోజు 10 ప్రాంతాల్లో చిందు యక్ష గానం, జానపద, కోలాటం, మంద హెచ్చులు, కళా రూపాలను మేడారం లోని చిలకలగుట్ట, జంపన్నవాగు, గిరిజన మ్యూజియం, హరిత హోటల్, ఆర్టీసీ బస్ స్టేషన్, కన్నపల్లి, గట్టమ్మ దేవాలయం తదితర ప్రాంతాల్లో ఆదివాసుల సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
ములుగు
21 నుండి 24 వరకు
మేడారం మహాజాతర
శుక్రవారం | ఫిబ్రవరి 23, 2024 | www.navatelangana.com













సమ్మక్క ఆగమనం.. అడవంతా జన సంద్రం..

- గాల్లోకి కాల్పులు జరిపిన ఎస్పీ
- కిక్కిరిసిపోయిన చిలకలగుట్ట, జంపన్నవాగు
- వనదేవతలకు సారే,చీరలు సమర్పించిన శివసత్తులు

నవతెలంగాణ -ములుగు/తాడ్వాయి

తెలంగాణ కుంభమేళా.. మేడారం జాతరలో మహా ఘట్టం మొదలైంది. నిన్న సారలమ్మ తల్లి గద్దెలను చేరుకోగా.. గురువారం చిలకలగుట్ట నుండి సమ్మక్కను గద్దెలపై అధిష్ఠించడానికి బయలు దేరింది. సంప్రదాయ పద్ధతిలో ఆలయ పూజారులు పసుపు కుంకుమ రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకొని బయలు దేరారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఏ కే 47గన్‌తో 6గంటల51 నిమిషాలకు గాల్లోకి కాల్పులు జరిపి సమ్మక్క రాకకు నాంది పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క, ప్రముఖులు, ఉద్యోగులు సమ్మక్క తల్లికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఊరేగింపుగా, లక్షలాది మంది కేరింతలతో.. నినా దాలతో స్వాగతం పలికారు. వారిని తీసుకువస్తుండగా.. పూజారులు కాళ్లకు అడ్డం పడితే పుణ్యం దక్కుతుందన్న నమ్మకంతో అనేక మంది దారిపొడవునా అడ్డం పడగా వారిని పక్కకు జరుపుతూ రోప్ పార్టీ, పోలీసులు భారీ బందోబస్తు మధ్య సమ్మక్కనే మేడారం గద్దె మీదికి రాత్రి 9గంటల30 నిమిషాలకు తీసుకొచ్చి ప్రతిష్టించారు. కాగా చిలకల గుట్ట వద్ద జన సందోహం నెలకొంది. అటు చిలకలగుట్ట నుంచి గద్దెల వరకు, మరోవైపు గద్దెల సందర్శకుల రద్దీ పెరిగిపోయింది. మేడారం చుట్టు ముట్టు 50 కి.మీ మేర అడవంతా జన సంద్రమైంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి లక్షాలాది మంది జాతరను వీక్షించేందుకు తరలివచ్చారు. మొత్తంగా ఈసారి 2 కోట్ల మంది వనదేవతలను దర్శించు కోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అదేవిధంగా మరోవైపు మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసింది. సమ్మక్కను గద్దెలపై ప్రతిష్ఠించే మహాఘట్టాన్ని చూసేందుకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి సైతం ప్రజలు తరలివస్తుడంతో భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న అంతా గద్దెలపై కొలువై దర్శనమిస్తారు. ఈ సమయంలోనే లక్షలాది మొక్కులు చెల్లించుకున్నారు. ఈ నెల 24న వనదేవతల వన ప్రవేశంతో జాతర ముగియనుంది. మరో కుంభమేళాను తలపించే మేడారం జాతరకు రెండు రోజులుగా సందర్శకులు తరలిరావడంతో గురువారం మేడారం జాతర పరిసర ప్రాంతాలు జంపన్న వాగు ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఆర్టీసీ బస్టాండ్ నుండి మొదలుకొని జంపన్న వాగు రహదారి వరకు దారి పొడవునా రద్దీ కనిపించింది. జంపన్న వాగులో స్నానాలాచరించి వనదేవతలను దర్శించుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో రూ.13 కోట్లతో పనులు చేపట్టారు. 17 ఇన్ ఫిల్టరేషన్ బావులు, 495 ప్రాంతాల్లో ఐదువేల టాప్స్, విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్ లను ఏర్పాటు చేశారు. ఏడు ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటుచేసి భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించారు. జాతరకు తరలి వచ్చిన సందర్శకులు వనదేవతలకు ఎదురు కోళ్లతో స్వాగతం పలుకుతున్నారు. చిలకలగుట్ట నుంచి గద్దె మీదకు వచ్చే వరకు కోళ్లను గాల్లోకి ఎగరేస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. కాగా మేడారం జాతరలో శివ సత్తుల సారే,చీరలు సమర్పిస్తున్నారు. శివసత్తులు ఇంటి దగ్గరే గద్దె ఏర్పాటు చేసి ఉపవాసాలు నిష్టలతో ఉంటూ అమ్మవారికి ఒడిబియ్యం నింపుకొని సారే చీరలు గాజులు పెడుతారు. నలుగు పెట్టుకొని అమ్మవారిలా అలంకరించుకొని జాతరకు వస్తా రు. కుటుంబం బంధువుల సమూహంతో జాతరకు వస్తారు. జంపన్న వాగులో స్నానం చేశాక శిగమెత్తుతూ భవిష్యవాణి చెప్పడం జరు గుతుంది. అలా పూన కాలతో డప్పు మోతకు ఆడుతూ ఊరేగిస్తూ అమ్మవారికి సారే ముడుపులు సమ ర్పించడం ద్వారా క్రతువు ముగుస్తుంది. ఈ శివ సత్తులు చెప్పే భవిష్యవాణి నిజమవుతుందని ఆదివాసీల నమ్మకం.

మేడారంలో నిరంతర సేవలు.. పర్యవేక్షణలు..

నవతెలంగాణ-ములుగు/ఏటూరునాగారం ఐటీడీఏ/వెంకటాపురం/తాడ్వాయి/గోవిందరావుపేట

మేడారం జాతరలో ప్రజల సౌకర్యార్థం కోసం నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు జాతరలో ప్రభుత్వ శాఖల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వైద్య, ఆరోగ్యశాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్, కార్మిక శాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి, రంగారెడ్డి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, హన్మకొండ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా నోడల్ అధికారులుగా నియమించారు. దీంతో వీరంతా ప్రభుత్వ శాఖల పనులను నేరుగా తనిఖీ చేస్తూ పరిశీలించారు. మేడారం జాతరలో వైద్య సేవలను నోడల్ అధికారులు ఆర్వీ కర్ణన్, కృష్ణ ఆదిత్య పరిశీలించారు. సందర్శకులకు అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చడానికి మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. తాడ్వాయి సెక్టర్ అధికారి స్వర్ణలత నోడల్ అధికారిగా వ్యవహరిస్తూ ఇప్పటి వరకు నమోదైన 798 తప్పిపోయిన కేసులలో 796 కేసులను పరిష్కరించి తప్పిపోయిన వ్యక్తులను కుటుంబసభ్యులతో చేర్చడం జరిగిందన్నారు. మేడారం మహాజాతరలో 4 వేల మంది సిబ్బందితో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తున్నారు. అమ్మవారి గద్దెల వద్ద 80 మంది పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసి అధికారులు నిరంతరం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గద్దెల వద్ద సందర్శకులు సమర్పించే బెల్లం, కొబ్బరికాయలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ శుభ్రం చేస్తున్నారు.

అన్ని ఏర్పాట్లు : ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య

సారలమ్మ గద్దెకు వచ్చిన సందర్భంగా మేడారం జాతరలో గురువారం ఉదయం నుండి అధికసంఖ్యలో మొక్కులు చెల్లించుకుంటున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ప్రత్యేక అధికారి కష్ణ ఆదిత్య తెలిపారు. పోలిస్ యంత్రాంగం, దేవదాయశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. గద్దెల వద్ద సిబ్బందికి హెడ్ హెల్మెట్లు సమకూర్చారు. గద్దెల వద్ద బంగారాన్ని వెంట వెంటనే తరలిస్తూ గద్దెలను శుభ్రపరుస్తున్నారు. గద్దెల ప్రాంగణంలో సింగరేణి రెస్క్యూ టీం, పోలిస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, దేవాదాయశాఖ, శానిటేషన్ సిబ్బంది, మూడు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నారు. గంటలపాటు క్యూలైన్‌లలో వేచిచూస్తూ అస్వస్థతకు గురైన వారిని సింగరేణి రెస్క్యూ టీం గుర్తించి అత్యవసర సేవలు అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం కేంద్ర పర్యటకశాఖ మంత్రి కిషన్ రెడ్డి వనదేవతలను సందర్శించారు. మేడారం జాతర ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య వాచ్ టవర్ పై నుండి, అమ్మ వారి గద్దేల వద్ద భక్తుల రద్దీని గమనిస్తూ వైర్లెస్ సెట్ల ద్వారా సంబంధిత సెక్టార్ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు, క మాండ్ కంట్రోల్ రూమ్, సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ద్వారా జాతరలో నిరంతరం గమనిస్తూ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సందర్శకుల రద్దీని క్రమబద్ధీకరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన వెంట ఐటీడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్, అధికారులు ఉన్నారు.

జాతరలో బ్యాటరీ కార్ సేవలు..

తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరలో వృద్ధులకు, దివ్యాంగులకు బ్యాటరీ కారు సేవలు రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. గురువారం జాతర ప్రాంగణంలో ఉన్న బ్యాటరీ కారు పని తీరును దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ ట్రయల్ రన్ ద్వారా పరిశీలించారు. నడవలేని సీనియర్ సిటిజన్లను, దివ్యాంగులను సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం వరకు తీసుకువెళ్లి తిరిగి తీసుకువచ్చేందుకు బ్యాటరీ కార్లను వినియోగించనున్నారు.



ప్రముఖుల మొక్కులు

రిటైర్డ్ ఐఏఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఏపీ చీఫ్‌విప్ రామకష్ణరెడ్డి మేడారం సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్నారు. ముందుగా తులాభారం సమర్పించారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని మొక్కులు సమర్పించారు.

రద్దీనీ నియంత్రిస్తున్న పోలీసులు

మేడారం జాతరలో ఈసారి ప్రత్యేకంగా భక్తుల రద్దీని నియంత్రించడానికి అధికారులు వినూత్న ప్రయోగం చేశారు. ట్రాఫిక్ పోలీసులతో మైక్ ద్వారా హెచ్చరిస్తూ సందర్శకులను త్వరగా పంపిస్తున్నారు. దారి పొడవునా పోలీసులు విధులు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తున్నారు. 300 ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి అధికారులు పరిస్థితులను తెలుసుకుంటున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పది జోన్లు 38 సెక్టార్లు 60 సబ్ సెక్టార్లుగా విభజించి అధికారుల్ని నియమించి సులువుగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. సెక్టోరల్ అధికారులు వాకిటాకీల ద్వారా సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. దాదాపు 16,000 మంది ఉద్యోగులు జాతర నిర్వహణలో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు.

సందర్శకులకు మాస్కులు పంపిణీ..

మహా జాతరకు వచ్చే సందర్శకులకు టీఎస్ఎంఎస్ఐడిసి ద్వారా ఉచిత మాస్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టి మాస్కులు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటి వరకు ఉచితంగా 15 లక్షల మాస్కులను జాతర మెడికల్ క్యాంపులకు అందించారు. మంత్రి దనసరి సీతక్క జాతర ఏర్పాట్ల సమీక్ష సందర్భంలో హెల్త్ సెక్రటరీ, క్రిస్టియాన, టిఎస్ఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్‌వి కర్నన్ సమక్షంలో జాతరలో పాల్గొంటున్న పారిశుధ్య సిబ్బందితో పాటు పోలిస్‌శాఖ వివిధ శాఖల సిబ్బందికి ప్రజల సౌకర్యార్థం మాస్కులను ఎక్కువ మొత్తంలో సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు పలువురు ఫార్మస్యూటికల్ మ్యానుఫాక్చర్లు స్వచ్ఛందంగా మాస్కులను అందిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన

మేడారం లోని సమ్మక్క సారలమ్మ ఆదివాసీల మ్యూజియం అవరణలో చేనేత వస్త్రాల కొనుగోలుశాల (స్టాల్స్) ఏర్పాట్లు చేశారు. తెలంగాణ నుంచి నారాయణపేట, సిద్ధిపేట, గద్వాల్, పోచంపల్లి, వరంగల్. ఆంధ్రప్రదేశ్ నుంచి దేవంగిరి, మంగళగిరి చీరల స్టాల్స్ ఏర్పాటుచేశారు. చేనేత వస్త్రాలు సందర్శకులను ఆకర్షించడంతో కొనుగోలుకు ఉత్సాహం చూపుతున్నారు. వీటి ధరలు రూ.300 నుండి రూ.7,500 వరకు ఉన్నాయి. చేనేతలు కొనుగోలుశాల (స్టాల్స్) ఏర్పాటుకు ప్రభుత్వం ఎలాంటి రుసుము తీసుకోకుండా డబ్బులిచ్చి ప్రోత్సహి స్తోంది.

సహాయక శిబిరాల సేవలు భేష్...

మేడారం జాతరలో తప్పిపోయిన చిన్నారులను తిరిగి అప్పగించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశారు. ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. జంపన్న వాగు ప్రదేశం ,సమ్మక్క సారలమ్మ గద్దెల పరిసర ప్రాంతాల్లో చాలామంది తప్పిపోయి అనేక అవస్థలు పడుతున్నారు. కాగా తప్పిపోయిన వారిని అక్కడే ఉన్న పోలీసులు సహాయక శిబిరాలకు తీసుకొచ్చి అప్పగిస్తున్నారు. వారు వారి బంధువుల ఆచూకీ కోసం మైక్ ద్వారా చెబుతూ వారికి అప్పగిస్తున్నారు. క్యూలైన్ల వద్ద చాలామంది తప్పిపోతుండగా వారిని సహాయక శిబిరం కేంద్రాలు చేరదీసి ఆదరిస్తున్నారు. గిరిజన మ్యూజియం వద్ద ఏర్పాటుచేసిన సహాయకశిబిరంలో నాలుగు సంవత్సరాల చిన్నారి దిట్టం తనూజ తప్పిపోయి రెండు రోజులు అయింది .కాగా బంధువులు గాని తల్లిదండ్రులు గాని ఆచూకీ లభించకపోవడంతో భూపాలపల్లి జిల్లా ఎస్ఐకి సిడిపిఓ హేమలత వాకి టాకీ ద్వారా సమాచారం అందించారు. స్పందించిన ఎస్సై శిబిరం వద్దకు చేరుకొని చిన్నారిని చిన్నారి ఊరు నందిగామకు సమాచారం అందించారు. దీంతో తల్లిదండ్రులు ఇక్కడికి చేరుకోవడంతో చిన్నారిని తిరిగి అప్పగించారు. ఇలా ఎంతోమందికి సహాయం చేస్తూ మన్ననలు పొందుతున్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, శ్రీవిద్యతోపాటు అంగన్వాడీ టీచర్లు ఇరుస వడ్ల సరోజ, రమ, చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యురాలు సౌజన్య ఉన్నారు.



జాతరలో ప్రత్యేక ఆకర్షణగా కోయ దొరలు

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో కోయ దొరలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. దట్టమైన అడవులలో దొరికే అనేక రకాల వనమూలికల మొక్కలు , వేర్లు, చెట్ల కొమ్మలను తీసుకు వచ్చి జాతరకు వచ్చే వారికి విక్రయిస్తున్నారు. తాము ఆదివాసిలమని అడవులలో జీవిస్తూ సమ్మక్క సారలమ్మల ఉపవాస దీక్ష చేపట్టి పూజలు చేసి మూలికలను తీసుకొచ్చినట్టు వారు తెలిపారు. తమ పూర్వీకుల ఆనవాయితీని కొనసాగిస్తున్నామని తెలిపారు.

చింతల్ నుండి మేడారం 20వేల మంది...

చింతల్ క్రాస్ నుండి 26 బస్సుల ద్వారా గురువారం సాయంత్రానికి 20వేల మందిని తరలించినట్లు వరంగల్ టు డిపో మేనేజర్ కే రమణారెడ్డి తెలిపారు. 2020 ట్రిప్పుల ద్వారా 80 మంది స్టాఫ్ విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. ఈ తరలింపు ప్రక్రియ శుక్రవారం కూడా కొనసాగనుందని అన్నారు. 70 శాతం మహిళలు 30 శాతం పిల్లలు, పురుషులు ప్రయాణించినట్టు తెలిపారు.

మేడారంలో హెలికాప్టర్‌ల చక్కర్లు

మేడారం జాతర సందర్శకుల కొరకు వరంగల్ నుండి ఏర్పాటు చేసిన హెలికాప్టర్ పలుమార్లు జాతరలో చక్కెరలు కొట్టింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా హెలికాప్టర్లు రావడం జాతర చుట్టూ రౌండ్ వేయడం సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు.

వాటర్ క్యాన్‌కు రూ.100...!

మేడారం జాతరలో వాటర్ ప్లాంట్ యజమానులు ఒక్క వాటర్ క్యాన్‌కు రూ.100 వసూలు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సందర్శకులు వాపోతున్నారు. సోమవారం రూ.20కి లటర్ల క్యాన్ విక్రయిచిన ప్లాంట్ యాజమాన్యం సిండికేట్ గా మారి మంగళవారం 30 రూపాయలు బుధవారం 50 రూపాయలు గురువారం 100 రూపాయలకు విక్రయించారన, శుక్రవారం రూ.150 పలకవచ్చని ప్రజలు అంటున్నారు. సదరు వాటర్ ప్లాంట్ యాజమాన్యాన్ని పట్టించుకునే వారి కరువయ్యారని సందర్శకులు వాపోతున్నారు.





















మేడారంలో నిరంతర ఉచిత వైద్య సేవలు

ములుగు జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య

నవతెలంగాణ -తాడ్వాయి





ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతరకు వైద్య ఆరోగ్య శాఖ నుండి ఉచితంగా నిరంతర వైద్య సేవలు అందిస్తున్నట్లు ములుగు జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య తెలిపారు. గురువారం నవతెలంగాణ తాడ్వాయి ప్రతినిధితో మాట్లా డుతూ.. సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో తాత్కాలికంగా 50 పడకల ఆస్పత్రి టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్టు చెప్పారు. ప్రత్యేకంగా ప్రసూతి సేవల ఏర్పాటుకు 102 వాహనాలను ఏర్పాటు చేశామని అన్నారు. జాతర పరిసర ప్రాంతాలలో 16 బైక్ ఫస్ట్ రెస్పాండర్స్ అంబు లెన్స్ 108 వాహనాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జాతీయ రహదారుల వెంట 42 ఎన్ రూట్ సెంటర్ల ద్వారా వైద్య శిబి రాలను ఏర్పాటు చేశామన్నారు. 108 వాహనాలు అత్యవసర సేవల కోసం 5 వాహనముల ద్వారా 90 మంది వైద్య సిబ్బందిని నియమించామని అన్నారు. పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ సర్వీసెస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. తాడ్వా యి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా అత్యవసర సేవల కోసం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసినట్టు మహా జాతర మొత్తం వెయ్యి40మంది ఆరోగ్య సిబ్బంది సేవలు అందిస్తు న్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల సేవలు వినియోగించుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఐఎంఏ, ప్రైవేట్ నర్సింగ్ అసోసియేషన్ నుండి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఎంజీఎం నుండి 9 రకాల ప్రత్యేక వైద్య నిపుణులు 27 మంది రోజువారిగా బ్యాచ్ చొప్పున పని చేయడానికి ఏర్పాట్లు చేశామన్నారు. జాతర ప్రాంగణంలో ఆరోగ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేశామన్నారు. సందర్శఖులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

ప్రజాసేవలో పోలీస్‌ల పాత్రకీలకం : అదనపు డీజీపీ విజయ్‌కుమార్



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సేవలో పోలీస్ పాత్ర కీలకం అని అదనపు డీ జీపీ విజయ్ కుమార్ అన్నారు. వరంగల్ మామునూరు క్యాంపుపోలీస్ శిక్షణ కళాశాలలో గురువారం 834 సివిల్ పోలీస్ కానిస్టేబుల్స్‌కు 9 నెలల మౌళిక శిక్షణ ను అడిషనల్ డీజీ పీ ఆపరేషన్స్ ప్రారంభించారు. మహిళ శిక్షణార్థులను ఉద్దేశించి అదనపు డీజీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోలీస్ లు విధి నిర్వహణ ద్వార పోలీస్ శాఖకు మంచిపేరు రావాలని, శిక్షణలో చాలా కష్టపడి, నిరంతరం ప్రజా సేవలో ఉండా లని, పోలీస్ శాఖలో మహిళ సంఖ్య పూర్వం తక్కువ ఉండేది.కానీ మన ప్రభుత్వంలో 33శాతం వల్ల, చాలామంది మహిళలు పోలీస్ శాఖలో పని చేస్తున్న సంగతి తెలిసిందే, మౌళిక సదుపాయాల గురించి ఆలో చించకుండా విధి నిర్వహణ ప్రధా నం కావాలి అని అన్నారు. రాష్ట్ర భివద్ధికి మహిళాపాత్ర కూడా ప్రదానం అని అన్నారు. మహిళ పోలీసులకు ప్రభుత్వ సహాకారం ప్రశంసనీయమని, శక్తిసామర్థ్య అంతా పోలీస్ ప్రతిష్ట పెంపొందించే విధంగా ఉండాలన్నారు. శారీరక మానసిక, ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండి పోలీస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన విజయ్‌కుమార్ కి కళాశాల తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ కే.రమేష్, డీఎస్పీలు వేంకటేశ్వరరావు, రవీందర్, అసిస్టెంట్ కమాంటెండెంట్ బిక్షపతి, పాండునాయక్, కమాంటెండెంట్ శివప్రసాద్‌రెడ్డి, సీఎల్ఐ నరేష్, అశోక్, సుధాకర్, సీడీఐ లు చంద్రశేఖర్, నవీన్, విజయ్‌కుమార్, మహేష్, ఏసీడీఐలు దశరథం, అరుణ, ఏఎల్ఐలు దీపక్, రాజన్‌బాబు, దేవేందర్‌రెడ్డి, శ్రీలేఖ,రాధిక, పీఆర్‌ఓ రామాచారిలు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలి



నవతెలంగాణ-వరంగల్

పన్ను వసూళ్లలో పురోగతి అవసరం అని కమీష నర్ అండ్ డైరెక్టర్ ఫర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ దివ్య దేవరాజన్ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ నుండి వీసీలో బల్దియాకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ పన్నువసూళ్లలో నిర్లక్ష్యం వహించకూడదని, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలు విడు దల కంటే ముందే పన్ను వసూలు పెద్ద మొత్తంలో జరగాలని అందుకు తగినవిధంగా కార్యచరణ సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని, సెల్ఫ్ అసిస్మెంట్ నమోదులో భాగంగా సంబంధిత గృహ యజమానులు అందించిన సమాచారం ఆధారంగా తప్పుడు సమాచారం అందించిన వారికి 25 రెట్లు జరిమాన పడిన క్రమంలో సుమారు 365 ఫైళ్లు డీమ్డ్ అప్రూవల్ కావడం జరిగిందని, అట్టి ఫైళ్లను సర్కిల్ ల వారీగా రెవెన్యూ అధికారులు సరిచూసుకోవాలని, సెల్ఫ్‌అసిస్మెంట్ ఖచ్చితత్వ సమాచార నమోదు కోసం ప్రజలను చైతన్య పరచాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటుతోపాటు కాలనీల్లో అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలన్నారు.

బిల్‌కలెక్టర్‌లకు ఓరియంటేషన్‌లో భాగంగా ఆన్లైన్ ద్వారా ఆస్తి నమోదుతీరు, సమర్థవంతంగా పన్ను వసూళ్లపై శిక్షణ ఇవ్వాలని, రెవెన్యూ అధికారులు పన్ను వసూళ్లకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఏదైనా సమాచారం తప్పుగా నమోదైతే సరి చూసుకోవాలని సూచించారు.నల్లాల పన్నుచెల్లింపు దారుల జాబితాతయారు చేసుకొని చెల్లించని బకాయి దారులకు రెడ్ నోటీసులు జారీ చేయా లని, ఆస్తిపన్నుకు సమాంతరంగా నీటిపన్ను వసూళ్లపై ప్రత్యేకదృష్టి సారించాలన్నారు.

పన్ను వసూళ్లలో అలసత్వాన్ని సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోకుంటే చర్యలు తప్పవని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మునిసిపాలిటీల్లో ఎంతమంది పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహణ, చెల్లించే వేతనాలువంటి అంశాల సమాచారం మునిసిపల్ కమీషనర్‌లు ప్రత్యేక ప్రొఫార్మాలో పంపాలని, ప్రతినెలా మొదటి తేదినే వేతనాలు చెల్లించెలా చూడాలని ఈ సందర్భంగా సీడీఎంఏ అన్నారు. అంతకు ముందు సమ్మర్‌యాక్షన్ ప్లాన్‌పై రాష్ట్ర వ్యాప్త మునిసిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ అధికారులతో ప్రస్తుత వేసవి కాల నేపధ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సీడీఎంఏ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, డిప్యూటీ కమిషనర్‌లు గొడిశాల రవీందర్ గౌడ్, కృష్ణారెడ్డి, ఈఈలు శ్రీనివాస్, బిఎల్ శ్రీనివాసరావు, సాంకేతిక నిపుణులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు పూర్తి చేస్తాం

- వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

మార్చి 10 లోపు పెండింగ్ భూసేకరణ పనులు పూర్తి చేస్తా మని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం ల్యాండ్ అక్విజేషన్ పైన ఢిల్లీ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే అభివృద్ధి పనులు ఎన్‌హెచ్ 163 వరంగల్ నుండి ఖమ్మం, అలాగే కాజీపేట్ నుండి విజయవాడ మధ్య థర్డ్‌లైన్ నిర్మాణానికి భూసేకరణ పనుల పై సమీక్ష చేశారు. అవార్డింగ్ పాస్ అయిన వారికి పెండింగ్ లేకుండా చూస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అక్విజేషన్ తహశీల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్లో సీఏ అవగాహన కార్యక్రమం



నవతెలంగాణ-చెన్నారావుపేట

విద్యార్థులు సిఏ కోర్స్ చదివి ఉన్నత స్థానానికి చేరే అవకాశం ఉందని ఐసిఏఐ సంస్థ చైర్మన్ హరికృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో సిఏ అవేర్నెస్ ప్రోగ్రాం న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ హరికష్ణ మాట్లాడు తూ సిఏ రంగంలో విద్యార్థులకు అపార ఉపాధికి అవకాశాలు పెరుగుతున్నాయని వక్తలు అభిప్రాయపడుతున్నారన్నారు. ఐసిఏఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ కామర్స్ అధ్యాపకులు ఎస్.రవిశంకర్, సంస్థ సభ్యులు రాజేష్, హరికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామంలోని 365 జాతీయ రహదారి నుండి పెద్దయిచెరువుకట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి నాలుగు లక్షల 90 వేల రూపాయలతో మూడు బిట్లుగా సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ మోహన్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, ఎంపీటీసీ షేక్ సుభాన్ బి మౌలానా, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర స్వామి ఆలయ ఉపాధ్యక్షుడు గిరగాని నరసయ్య, కార్యదర్శి ఏనుగుతల వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి చెడిపాక ఉపేందర్, కోశాధికారి మల్యాల మధుకర్ రావు, షేక్ యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని జోగంపల్లి గ్రామంలోని సమ్మక్క సారలమ్మ జాతరలో ఇండియన్ అగ్రిటెక్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ బాటిల్ల పంపిణీ శిబిరాన్ని గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. భక్తులకు త్రాగునీరు అందించడానికి ముందుకు వచ్చిన ఇండియన్ అగ్రిటెక్ కంపెనీ డైరెక్టర్లు దూదిపాల సందీప్‌రెడ్డి, పల్లెబోయిన అశోక్ లను ఎమ్మెల్యే అభినందించి, శాలువాతో సత్కరించారు. తవ కంపెనీ ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గం లోని మినీజాతరల్లో 20 వేల బాటిళ్లు, మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో లక్ష బాటిళ్లు పంపిణీ చేస్తున్నట్లు డైరెక్టర్లు తెలిపారు.

వంట సామాగ్రి అందజేత



నవతెలంగాణ-నర్సంపేట

గోక లీలావతి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీ వాసులకు వంట సామాగ్రిని బహుకరించారు. గురువారం పట్టణంలోని మార్కండేయ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ గోక రామస్వామి మాట్లాడుతూ గోక లీలావతి ట్రస్టు ఆధ్వర్యంలో మార్కండేయ కాలనీ వాసులకు పలు వేడుకలు ఇతర కార్యక్రమాలకు అవసరమయ్యే వంటసామాగ్రిని బహుకరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పెండెం శివానంద్, కార్యదర్శి బాల్నెసుబాష్, ఉపాధ్యక్షులు ఆడెపు కొమ్మాలు, ముఖ్య సలహాదారులు జడల శ్రీనివాస్, అడ్డగట్ల రవి, గొల్ల పెల్లి మల్లేశం, పర్ష శ్రీదేవి, కొంగ రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మనస్థాపంతో వృద్ధుడి ఆత్మహత్య



నవతెలంగాణ-ఆత్మకూరు

ఇంటిస్థల పంచాయతీ విషయంలో కుమారులు తనమాట వినడం లేదని తండ్రి మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆత్మకూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు గ్రామానికి చెందిన తనుగుల పైడి (60)కి నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు అందరికీ వివాహాలు జరిగాయి. ఇటీవల ఇంటిస్థలం విషయంలో కుమారులు రవి, శ్రీనివాస్, తండ్రి పైడి మాట వినపో వడంతో గొడవలు జరుగుతున్నాయి. పంచాయతీ కోసం కుల పెద్ద మనుషుల వద్దకు కొడుకులు వెళ్లడం నచ్చకపోవడంతో బుధవారం రాత్రి ఇంట్లో ఉన్న పురుగుల మందు పైడి తాగడంతో కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం తెల్లారు జామున మతి చెందాడు.

మృతుని భార్య గోపమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డబ్బులకు అమ్ముడు పోయే వ్యక్తిని కాను : ఎమ్మెల్యే నాగరాజు

- చదువు ద్వారానే దళితుల అభివృద్ధి
- కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

తాను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తినికాదని, ప్రజలందరి ఆశీర్వాదంతోనే చట్టసభలకు ఎన్నికయ్యానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని మూడవ డివిజన్ పైడిపల్లి లో జరిగిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పైడిపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ తోకలిసి జిల్లా పరిషత్ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇతర స్టేషనరీ సామాగ్రిని అందించారు. పాఠశాలలోని సమస్యలను ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు, ప్రతిఊరిలో గుడి కంటే బడి ముఖ్యమైనదని చదువు ద్వారానే దళితులు, పేద వర్గాలు అన్ని విధాల అభివద్ధి చెందుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన ఉంటుందన్నారు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తనను గెలిపించారని తన విజయం కార్యకర్తల విజయం అన్నారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్ర ఖజానాను గజదొంగల కంటే ఎక్కువ దోచుకుందని మండిపడ్డారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు ఆటోకార్మికులను ఆదుకుంటామని తెలిపారు. నాడు రేవంత్ రెడ్డి పోరాటం వల్లే ల్యాండ్‌పూలింగ్ రద్దయిందని, ఆ సమయంలో రైతులపై నమోదైన కేసులను ఎత్తివేయాలని తాను అసెంబ్లీలో కోరినట్లు గుర్తు చేశారు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, డయల్ యువర్ ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ప్రజలకు ఏ సమస్య ఉన్న తనకు తెలుపాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై బ్రోకర్ల మాటలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం, డివిజన్ అధ్యక్షుడు జన్ను సుధాకర్, నాయకులు జన్ను అరుణాకర్, హనుమకొండ ఏలియా, బుద్దే పెద్దన్న, జాషువా, జై సన్, కుమార్, జన్ను రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధం

- ఏబీవీపీ గుండాల దాడులను ఖండించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-కాశిబుగ్గ

కూకట్ పల్లి లోని జేఎన్టీయూహెచ్ క్యాంపస్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులపై జరిగిన దాడులను ఖండిస్తూ గురువారం నగరంలోని శాకరాశి కుంట జంక్షన్‌లో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏబీవీపీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ జేఎన్టీయూహెచ్ క్యాంపస్ లో విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడానికి ఎస్ఎఫ్ఐ బందం వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏబీవీపీ గుండాలు అకారణంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లాఅధ్యక్షుడు కార్తీక్ తోపాటు ఇతర నాయకులను బూతులు తిడుతూ, భౌతికదాడులకు పాల్పడి తీవ్రంగా గాయపరిచారని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదలను చూసి ఓర్వలైతే ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తారు. జేఎన్టీయూహెచ్ క్యాంపస్ లో గత కొంతకాలంగా ఏబీవీపీ నాయకులు అరాచకాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో కూడా సంగారెడ్డి, మహబూబ్ నగర్, కరీంనగర్ జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఇలాగే భౌతిక దాడులు చేశారని, ఇకమీదట ఇలాంటి దాడులు జరిగితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిజంగా ఏబీవీపీకి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థుల సమస్యలపై పోరాడాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, అరుణ్, ఈశ్వర్, సాగర్, సంతోష్, శ్రీకాంత్, నిఖిల్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

మాస్కుల అందజేత

నవతెలంగాణ-నర్సంపేట

మేడారం సమ్మక్క-సారక్క జాతరకు వెళ్తుతున్న సందర్శకులకు ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాస్కులను పంపిణీ చేశారు. గురువారం నర్సంపేట ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో ఎస్ఐ శీలం రవిచే పంపిణీ ప్రారంభించారు. జాతరకు వెళ్లి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, వాలంటీర్లు భానోతు నాగరాజు, భలభక్తుల ఆదుర్స్, గట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో అర్బీస్కె, ఎనేమియా, ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా డాక్టర్ల బందం బాలికల పాఠశాల విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించారు. తక్కువ హిమోగ్లోబిన్ ఉన్న విద్యార్థులకు అవసరమైన మందులు పంపిణీ చేసి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమలో ప్రిన్సిపాల్ చింత రవీందర్, పాఠశాల నర్సింగ్ కే.శిరీష, వైద్య సిబంది పాల్గొన్నారు.

కొత్త సభ్యులకు రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

పిఏసిఎస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు కొత్త సభ్యులకు పంట రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు సాదు మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయకు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ చైర్మన్, పాలకవర్గం కొత్త సభ్యులకు పంట రుణాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నన్నబోయిన రమేష్ యాదవ్, తాళ్ల పెల్లి నరసయ్య గౌడ్, చెవ్వ వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, హంసభద్రయ్య లక్క విజయ్ తదితరులు పాల్గొన్నారు.


పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఉపాధ్యాయులు ప్రతిరోజు సమయపాలన పాటించి విద్యార్థుల హాజరు శాతం పెంచాలని మండల విద్యాశాఖ అధికారి వీ రత్నమాల తెలిపారు. గురువారం మండల పరిధిలోని లంబాడితండా, తొర్రగుట్ట తండాప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, ఎఫ్ ఎల్ ఎన్, మధ్యాహ్న భోజన, అభ్యసన సామర్థ్యం రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎంఈఓ రత్నమాల మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.పాపమ్మ, హెచ్ఎం రియాజుద్దీన్, శ్రీహరి, సీఆర్పీ స్వామి ,మెస్సెంజర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటకు అంబులెన్స్ అందజేస్తా : ఎమ్మెల్యే జీఎస్ఆర్

- వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు
- మినీ జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల చిరకాలవాంఛ అయిన 108 అంబులెన్స్ ను అతి త్వరలో తన సీడీఎఫ్ నిధులతో అందజేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ పరిధిలోని జోగంపల్లి గ్రామంలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరను గురువారం ఎమ్మెల్యే జీఎస్ఆర్ సందర్శించగా, జాతర ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మలను దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా జి ఎస్ ఆర్ మాట్లాడుతూ మినీజాతరలో ఆరాధ్య దైవలైన సమ్మక్క,సారలక్కలను దర్శించడానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. జాతర ప్రాంగణంలో అర్ధాంతరంగా నిలిచిన కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ భవనము, గేటు నిర్మాణం కోసం సిడిఎఫ్ నిధులు మంజూరు చేయించి అతి త్వరలో పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణాలకు కషి చేస్తానన్నారు. గతంలో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు పనులు చేయిస్తామన్నారు.

బస్సుసౌకర్యం లేని గ్రామాలకు ఆర్టీసీ డిపో మేనేజర్లతో మాట్లాడి బస్సులను పునరుద్ధరణ చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే మొదటి హామీగా మహిళలకు ఉచితప్రయాణం అందజేస్తుందని, వారి రవాణాకు ప్రభుత్వం వెయ్యిబస్సులు కొనుగోలు చేసిందని, భూపాలపల్లి నియోజకవర్గంలో 18 రోట్లలో బస్సు సౌకర్యం కల్పిస్తామని అన్నారు. త్రాగునీరు, విద్యుత్, రోడ్ల సమస్యలను కార్యకర్తలు తీసుకొనిరాగా, మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఈనెల 26న ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తానని, అధికారులు సమీక్ష హాజరయ్యేలా సమాచారం చేరవేయాలని ఎంపీఓ రంజిత్ కుమార్‌ను ఆదేశించారు. ఎస్సారెస్పీ ద్వారా నీరు రావడంలేదని రైతులు తెలపగా ఎస్ఈ తో ఫోన్లో మాట్లాడి పంటలకు సాగునీరు అందేలా చూడాలని ఆదేశించారు.

పంపు హౌస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి నాలుగు నెలల వేతనం రావడం లేదని ఎమ్మెల్యే దష్టికి తీసుకురాగా సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి వెంటనే వేతనాలు చెల్లించేలా చూడాలని ఆదేశించారు. అనంతరం జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డాక్టర్ సాయికష్ణను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి గజ్జి ఐలయ్య, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిందం రవి, వైనాల కుమారస్వామి, తడక కుమారస్వామి, కౌటం లక్ష్మీనారాయణ, డిటి రెడ్డి, మారపల్లి రవీందర్, బాసాని శంకర్, తడక ఈశ్వర్, వలిహైదర్, రమేష్ పాల్గొన్నారు.

శాశ్వత ప్రభుత్వ గుర్తింపు ఇవ్వండి : వడుప్సా



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రతి పాఠశాలకు శాశ్వత ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలని వడుప్సా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం వడుప్సా వరంగల్ జోన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య ఆధ్వర్యంలో ప్రతినిధులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వడుప్సా వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చల్ల నాగార్జున రెడ్డి, బాశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వడుప్సాకు సొంత భవనం నిర్మించాలని, జిల్లా విద్యాశాఖ కార్యాలయంతోపాటు ఇతర ప్రభుత్వ జిల్లా కార్యాలయాలను వరంగల్ లో ఏర్పాటు చేయాలని, పదవ తరగతి, ఇతర తరగతుల పరీక్ష రుసుం ఆన్లైన్ ద్వారా చెల్లించుటకు అనుమతి ఇప్పించాలని, కమర్షియల్ కేటగిరీలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలో కరెంటు మీటర్‌ను డొమెస్టిక్ మీటర్ గా మార్పించాలని, ట్రేడ్ లైసెన్స్, ప్రొఫెషనల్ టాక్స్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినట్లు వారు తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే నాగరాజు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

పట్ట పగలే రెండు ఇళ్లలో చోరీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధి బ్యాంక్ కాలనీలో తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో చోరీ జరిగిందని స్థానిక పోలీసులు తెలిపారు. వారి కథనం మేరకు వివరాల ప్రకారం వరంగల్ నగరం లోని కొత్త వాడ బ్యాంక్ కాలనీలో ఓ ఇంటికి తాళం వేసి ఉండటంతో ఇంటి తలుపులు పగులగొట్టి ఒక యజమాని ఇంట్లో రెండు తులాల బంగారం,1.25 కిలోల వెండి వస్తువులు, అదే విధంగా కిరాయికి ఉన్నవారి ఇంట్లో రూ.62 వేలు, మొత్తం రూ. 2.17లక్షలను దొంగలు ఎత్తు కెల్లారని తెలిపారు. పట్టణ మంతా అప్రమత్తం చేసి దొంగలను పట్టుకు నేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.



ముల్కనూర్ జాతర అభివృద్ధికి కృషి

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర అభివద్ధికి రానున్న రోజుల్లో కృషి చేయనున్నట్లు రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమ్మక్క, సారలమ్మలను మంత్రి గురువారం దర్శించుకున్నారు. జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. గద్దెల వద్ద మంత్రి మొక్కులు చెల్లించారు. అక్కడే పని చేస్తున్న పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. గత మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, పారిశుద్ధ కార్మికులు మంత్రి దష్టికి తీసుకెళ్లారు. వేతనంలో అందించేలా చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, కొలుగూరి రాజు, చంద్రశేఖర్ గుప్త, మాడుగుల గోపి , శ్రీరామోజు సమ్మయ్య, ధర్మకర్తలు పాల్గొన్నారు.



సమ్మక్క ఆగమనంతో పులకించిన భక్తజనం


అగ్రంపహాడ్‌లో....


జోగంపల్లిలో...


అమ్మవారిపేటలో....

నవతెలంగాణ-ఆత్మకూరు

తల్లి సమ్మక్క రాకతో అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర నిండైన జనజాతరగా ఏర్పడింది. గురువారం జాతరకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం రేగుల బిక్షపతి వనం నుండి మనదేవతను గద్దెలపైకి చేర్చారు. అనంతరం సమ్మక్క దేవతను పూజారులు గోనెల సారంగపాణి ఇంటి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కడనుండి పోలీస్ భారీ బందోబస్తు రోప్‌పార్టీ మధ్య సమ్మక్క తల్లిని కుంకుమ భరణి రూపంలో అత్యంత వైభవంగా డబ్బు చప్పుళ్లు, భాజా భజంత్రులతో, శివశక్తుల పూనకల మధ్య సమ్మక్క దేవతను గద్దెపై కి చేర్చి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున సమ్మక్క, సారలమ్మను దర్శించుకుని ఎత్తు బంగారం , కొబ్బరికాయలు కొట్టుకుంటూ మొక్కులు చెల్లించుకుని తన్మయత్వం చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్‌డీఓ శ్రీనివాస్, ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ కిషోర్‌కుమార్, తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, సీఐలు ఆర్.సంతోష్, రవికుమార్, జాతర చైర్మన్ శీలం రమేష్‌యాదవ్, ఎంపీటీసీలు, కమలాపురం రమేష్, బొమ్మగాని భాగ్యలక్ష్మి , మాజీ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించనున్న భక్తులు

సమ్మక ప్రతిష్ఠించే కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కెర్ల రాధిక -రాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, జాతర కమిటీ సభ్యులు, అగ్రంపహడ్ ఎంపిటీసీ బొమ్మగాని భాగ్యలక్ష్మి స్థానిక మాజీ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు అర్షం వరుణ్ గాంధీ, పిఎ సీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు కంచ రవి కుమార్, పర్వతగిరి రాజు, ఆర్డీఓ శ్రీనివాస్, ఎమ్మార్వో జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఐనవోలు ఎమ్మార్వో క్రాంతి కుమార్, ఎండోమెంట్ ఏసీ అధికారి సుజాత, ఈఓ జి శేషగిరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతర లో అధిక ధరలు ...

జాతరలో అధిక ధరలతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ బాటిల్ రూ.40లు, కోడి కిలో రూ.400లు, 20 లీటర్ల మంచినీటి క్యాన్‌కురూ.50లు ఉండటం తో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కమాండ్ కంట్రోల్ రూం ను పరిశీలించిన ఈస్ట్ జోన్ డీసీపీ

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహడ్ సమ్మక్క సారలమ్మ జాతర లో మొట్టమొదటిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ అధ్వర్యంలో వంద సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. గురువారం నాడు ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మీడియా తో మాట్లాడుతూ జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దాదాపు 400 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, 100 సీసీ కెమెరాలు పెట్టి కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిగ నేత్రాలతో పరిశీలిస్తున్నామన్నారు. జాతరకు సుమారు 30 లక్షల మంది భక్తులు హాజరవుతున్నారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క దేవతను తీసుకొచ్చే సమయం లో పూజారులపై ఒక్క సారిగా వేలా భక్తుల దూసుకొస్తుంటారు. పోలిసులకు ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని క్రౌడ్ అదుపు కోసం రోప్ పార్టీ పోలీస్ 80 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపి తో పాటు ఏసిపి కిషోర్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్ ,సీఐలు రవి రాజు, సంతోష్, ఎస్సైలు ఉన్నారు.

సమ్మక్క ఆగమనంతో పులకించిన భక్తజనం





శాయంపేట : ప్రతి రెండేళ్లకోసారి జరిగే మినీ సమ్మక్క,సారలమ్మ జాతరలో ప్రధాన ఘట్టం సమ్మక్కను మేడారం నుండి వచ్చిన పూజారులు గిరిజన సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని కుంకుమ భరణి రూపంలో గద్దెపైకి తీసుకొని రావడంతో భక్తజనం పులకించిపోయారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ పరిధిలోని జోగంపల్లి గ్రామంలో మినీ సమ్మక్క, సారలమ్మ జాతరలో రెండో రోజు గురువారం మైలారం గ్రామంలో జక్కుల పాణి ఇంటి నుండి లంక వనాన్ని, పెద్దకొడపాక గ్రామంలోని ఇమ్మడిశెట్టి రవీందర్, సూరం రామ్ రెడ్డి ఇండ్ల నుండి పసుపు కుంకుమను, కోగీల లింగయ్య ఇంటి నుండి బోనాన్ని, రేణుకుంట్ల మల్లేశం ఇంటి నుండి కోడూరి లక్ష్మీదేవమ్మ బోనాన్ని, కోగీల ఆనందం ఇంటి నుండి పసుపు కుంకుమను, తడుక రాజు ఇంటి నుండి పుస్తే మట్టెలను, చెక్క రామ్మూర్తి ఇంటి నుండి పడిగిద్దేరాజును డప్పు చప్పుళ్ళ మధ్య గద్దెలపై తీసుకొని వచ్చారు. మేడారం నుండి వచ్చిన పూజారులు రాజక్క, జంపయ్యలు గిరిజన సాంప్రదాయ పద్ధతిలో చెక్క మల్లయ్య ఇంట్లో సమ్మక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళల మంగళ హారతులు, డప్పు చప్పుళ్ల నడుమ సమ్మక్కను ఊరేగింపుగా గద్దెపైకి తీసుకొని వచ్చారు. తల్లులు గద్దెపై కొలువు తీరడంతో భక్తులు పులకించిపోయి ఎత్తు బెల్లాలు, మొక్కలు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై దేవేందర్ పోలీసులతో భద్రతా చర్యలు చేపట్టారు. పంచాయతీ కార్యదర్శులు, వీ ఏ ఓ లు త్రాగునీరు సమస్య తలెత్తకుండా, ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేయించారు. భక్తుల స్నానాల కోసం బ్యాటరీ ఆఫ్ టాప్స్ ద్వారా నిరంతర నీటి సరఫరా చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ వైద్య సిబ్బందితో భక్తులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, టీజేవై రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్, గ్రామస్తులు తడక ఈశ్వర్, దూదిపాల చంద్రారెడ్డి, రాజిరెడ్డి, ఉత్సవ కమిటీ పాలకవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న గండ్ర దంపతులు

మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు జోగంపల్లి గ్రామంలోని మినీ సమ్మక్క సారలమ్మ జాతరను గురువారం రాత్రి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి సందర్శించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ కపా కటాక్షాలతో ప్రజలందరూ సల్లంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, ఎంపిటిసి వావిలాల వేణుగోపాల ప్రసాద్, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, కిష్టయ్య, రాజేందర్, మధుసూదన్, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

గద్దెకు చేరిన సమ్మక్క

నడికుడ : మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా గావు పిల్లలు ఎగరవేస్తూ, డప్పు చప్పులతో ఘనంగా నిర్వహించారు. బుధవారం సారలమ్మ గద్దెకు చేరి, గురువారం రోజు సమ్మక్క తల్లి అంగరంగ వైభవంగా గద్దెకు చేరడం చేరుకుంది. ఆలయ చైర్మన్ రాయిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో పూజారులు ఘనంగా పూజలు చేసి డప్పు సప్పులతో మేల తాళాలతో, శివసత్తులు పూనకాలతో సమ్మక్కను గద్దేకు చేర్చడంతో ఒక్కసారిగా భక్తులందరూ తల్లులను దర్శించుకునేందుకు బారులు తీరారు. పరకాల, నడికూడ, దామెర, మండలాల నుండి భక్తులు వచ్చి అక్కడే గుడారాలు వేసుకొని ఉన్నారు. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పోలీసు శాఖ, ఆరోగ్యశాఖ తగు చర్యలు చేపట్టారు. భక్తజనులంతా భక్తిశ్రద్ధలతో వనదేవతలకు మొక్కులు చెల్లించారు.

ఉచితంగా మినరల్ వాటర్ పంపిణీ

మండలంలో కంఠాత్మకూర్ గ్రామ శివారులో రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులకు కౌకొండ గ్రామానికి చెందిన డాక్టర్ మేకల చంద్ర మోహన్ మౌనిక ల సహకారంతో భక్తులకు ఉచిత మినరల్ వాటర్ ను కౌకొండ మాజీ సర్పంచ్ మేకల రమేష్, ఆలయ చైర్మన్ రాయుడి రాజిరెడ్డి, ధామెర పోలీస్ ల చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌకొండ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి, మేకల రఘుపతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క- సారలక్కలను దర్శించుకున్న నేతలు

వేలేరు : మండలంలోని మినీ మేడారం వన దేవతలైన పీచర సమ్మక్క- సారక్క జాతరలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి సందర్శించి వనదేవతలకు బంగారం సమర్పించారు. ఎర్రబెల్లిలోని సమ్మక్క - సారక్క దేవతలను మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి ల వెంట జడ్పిటిసి చాడ సరిత, మండలంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. ఎర్రబెల్లి గ్రామంలోని సమ్మక్క సారలక్కను దర్శించుకున్న జంగా రాఘవరెడ్డి వెంట ఆలయ స్థాపకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చినబాబు, వేలేరు మండల యూత్ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారిపేట లో గద్దెకు చేరిన సమ్మక్క.

మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపిన డీసీపీ

కాజీపేట : తెలంగాణ కుంభమేళాగా ప్రపంచంలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44 వ డివిజన్ పరిధిలోని అమ్మవారి పేట లో గల మినీ మేడారం జాతరగా పేరుగాంచిన సమ్మక్క-సారలమ్మ జాతరకు అధికారులు సర్వం సిద్ధం చేశారు, నాలుగు రోజుల పాటు జాతర ఘనంగా కొనసాగుతుంది . రెండవ రోజు గురువారం రోజున ఉర్సు కరీమాబాద్ కి చెందిన బైరి శెట్టి శ్యామ్ సుందర్ అమ్మవారి పేట లో ఉన్న దామెర గుట్ట వద్ద నుంచి సమ్మక్కకు ప్రత్యేక పూజలు నిర్వహించి లంక ను తిసుకోని బైరి ఈశ్వరయ ముందు వెనక పెద్ద వడ్డే సమ్మక్క ను గద్దె పైకి డప్పు చప్పుళ్ళ మధ్య అంగరంగ వైభవంగా అమ్మవారినీ గద్ద పైకి వస్తున్న దారిలో భక్తులు ఎదురు కోళ్లు ఇస్తూ శివశక్తి పూనకాలతో అమ్మవారిని గద్దె పైకి తీసుకు వచ్చారు.పోలిస్ బందోబస్తు మధ్య ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సుదీర్ఘ ప్రాంతాల నుంచి భక్తులు ఎడ్లబండ్లపై జాతరకు వచ్చి అమ్మవారి గద్దెల చుట్టూ ఎడ్లబండ్ల తిప్పుతూ మొక్కులు చెల్లించారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు..

మినీ మేడారం అమ్మవారి పేట సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకుని గురువారం సాయంత్రం సమ్మక్క సారలమ్మ గద్దె పైకి రావడంతో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మొదటిసారి గాలిలో కాల్పులు ...

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా చిలకలగుట్ట నుండి సమ్మక్కను గద్దల పైకి తీసుకువస్తుండగా పోలీసులు గాలిలోకి మూడుసార్లు కాల్పులు జరుపుతారు, అదే పద్ధతిలో మొట్టమొదటిసారి అమ్మవారిపేట మినీ మేడారం దామరగుట్ట నుండి సమ్మక్కను తీసుకువస్తుండగా సెంట్రల్ జోన్ డీసీపీ ఎమ్మెల్యే బరి మూడుసార్లు గాలిలోకి కాల్పులు జరిపారు.


కంఠాత్మకూర్‌లో....




అమ్మవారిపేటలో....


అమ్మవారిపేట మొదటిసారి కాల్పులు ...

మేడారానికి హెలికాప్టర్ సేవలు

నవతెలంగాణ-కాజీపేట

ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తుండగా జాతరకు భక్తులు బస్సులు, ప్రైవేట్ వాహనాలు, రైళ్లలో వెళ్లడమే కాకుండా భక్తుల సౌకర్యార్థం కాజీపేట నుండి మేడారం వరకు హెలికాప్టర్ ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. మూడు రోజులపాటు హెలికాప్టర్ సేవలు ప్రయాణికులకు అందించనుంది, హెలికాప్టర్ ద్వారా జాతరకు వెళ్లే భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో తుంబి ఈవినేషన్ సంస్థ ఏర్పాటు చేసిన హెలికాప్టర్ కాజీపేట సెయింట్ గ్యాబ్రిల్ హై స్కూల్ మైదానం నుండి బయలుదేరి మేడారానికి చేరుకుంటుంది, ఈ సందర్భంగా సంస్థ అధికారులు మాట్లాడుతూ మేడారం జాతరలో ప్రయాణికులకు హెలికాప్టర్ సేవలు అందించాలని పర్యటక శాఖ ఆదేశాల మేరకు తమ సంస్థ కాజీపేట నుండి మేడారం వరకు ప్రయాణికులను తీసుకువెళుతుందని, ఒకేసారి ఆరుగురు ప్రయాణికులను తీసుకువెళ్లి మరల కాజీపేటలో దింపడం జరుగుతుందన్నారు, ఒక ప్రయాణికుడికి కాజీపేట నుండి మేడారంకు తీసుకువెళ్లి తిరిగి కాజీపేటకు తీసుకురావడం కొరకు 29వేల రూపాయలు ఛార్జ్ చేస్తున్నట్లు, వెళ్లడానికి 25 నిమిషాలు, మేడారం చేరుకున్న తర్వాత భక్తుల దర్శనానికి 30 నిమిషాలలో ప్రత్యేక దర్శనం జరిపించి అనంతరం



మరొక ఇరవై ఐదు నిమిషాలలో కాజీపేటకు తీసుకు రావడం జరుగుతుందన్నారు, ఒక రోజుకు నాలుగు సార్లు కాజీపేట మేడారానికి తిప్పనున్నట్లు, హెలికాప్టర్ ద్వారా మేడారానికి వెళ్లే భక్తులు ప్రయాణికులు అతి తక్కువ సమయంలో జాతరకు చేరుకొని మొక్కులు చెల్లించి తిరిగి వస్తారు, మరొక రెండు రోజులపాటు హెలికాప్టర్ సేవలు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయన్నారు, అలాగే మేడారంలో ఏరియల్ వ్యూ భక్తులకు చూపించడానికి మరొక హెలికాప్టర్ ని ఏర్పాటు చేసి ఒకరికి 4500 రూపాయలు చార్జ్ చేస్తూ ఏడు నిమిషాల పాటు మేడారం అందాలను చూపించడం జరుగుతుందని తెలిపారు.

ములుగుకు సమ్మక్క, సారక్క జిల్లాగా నామకరణం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ

ములుగు జిల్లాను శ్రీ సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకర ణం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. గురువా రం లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం అత్యవసర సమావేశం బాలసముద్రంలోని లంబాడ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో లంబాడా హక్కు ల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బా నోతు నవీన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పోరిక ఈశ్వర్ సింగ్‌నాయక్, రాష్ట్ర అధ్యక్షులు లంబాడకుల పోరాట సమితి. సమ్మయ్య రాథోడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉదయ్ సింగ్ నాయక్ ట్రైబల్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు, ఈశ్వర్ సింగ్ నాయక్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ నేడు మేడారం జాతరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన నెలపోరాటాల గడ్డ శ్రీ సమ్మక్క సారక్కల గడ్డ అయినా ఈ నేలను శ్రీ సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా నామకరణం చేయాలని లంబాడకుల పోరాట సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.

ఈ వీర వనితల చరిత్రను కూడా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఈ జాతరను పూర్తిగా ఆదివాసి సాంప్రదాయంగా జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య నాయక్ శంకర్ నాయక్ మంగర్ నాయక్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ విద్యార్థికి పెన్ నెంబర్ తప్పనిసరి

జిల్లా విద్యాశాఖ అధికారి రాము



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రతీ విద్యార్థికి పెన్ (పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్) తప్పనిసరి అని జిల్లా విద్యాశాఖ అధికారి రాము సూచించారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ , ప్రయివేట్, రెసిడెన్షియల్ ప్రతీ పాఠశాలలో విద్యార్థికి పెన్ తప్పక నమోదు చేయాలన్నారు. 1వ తరగతి నుండి 10వ తరగతి అభ్యసించే విద్యార్థి, విద్యార్థులకు అత్యంత అవసరమని అన్నారు. పెన్ లేకపోతే విద్యార్థి హాజరు, ఇతర సదుపాయాలు అందించడంలో ఇబ్బంది తలెత్తకుండా ఉండేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల ఏర్పాట్లపై నోడల్ అధికారి కొమురయ్యను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో డిసీఈబి అధికారులు చంద్రభాను, రామరాజు, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, సునీత, ప్రవీణ్, రామ తులసి, లవన్, జ్యోతి, శ్రీలత, వెంకటేశ్వర్లు, రమేష్, అజయ్, మాషుక్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం తరలిస్తున్న వాహనం స్వాధీనం

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ నిషేధిత నల్ల బెల్లం, పటికను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకుని కేసు నమోదు చేసిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై ఎస్ జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రిగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఓ బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా 16క్వింటాళ్ల నల్ల బెల్లం, 50కేజీల పటికను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకుని సీజ్ చేసి పోలీసు స్టేషను కు తరలించి నట్లు తెలిపారు. బొలెరో వాహనంలో అక్రమంగా నల్లబెలం,పటికను తరలిస్తున్న మరిపెడ మండలానికి చెందిన సుంకరి శ్రీకాంత్,గూడెల్లి రఘులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.పెట్రో లింగ్ నిర్వహించిన వారిలో హెడ్ కానిస్టేబుల్ బి జైరాజ్,కానిస్టేబుల్ లు మంగిలాల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అర్బన్ పరిధిలో ఈ నెల ఫిబ్రవరి 24,25 తేదీలలో నిర్వహించనున్న బొడ్రాయి పునః ప్రతిష్టాపన మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. గురువారం బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు.



వైభవంగా నంది మేడారం జాతర

నవతెలంగాణ-బయ్యారం

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర తరహాలో మండలంలోని నామాలపాడు మినీ నంది మేడారం జాతర అంగరంగవైభవంగా కొనసాగుతుంది. ఈ జాతరకు మహబూబాబాద్ జిల్లా మొదలుకొని సమీపంలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాకు చెందిన ప్రజలు హాజరై తమ మొక్కులు సమర్పించుకుంటున్నారు. నామాలపాడు గ్రామానికి చెందిన తుర్సం సాంబలక్ష్మికి చిన్నతనం నుంచే అమ్మవారు ఆవహించేవారని, ఈ నేపథ్యంలో కలలో కనిపించిన అమ్మవారు తనకు గుడి కట్టించాలని ఆదేశించడంతో 29 ఏళ్ల క్రితం గ్రామంలోని తమ నివాసం వద్ద సొంత ఖర్చులతో చిన్న గుడిని నిర్మించి అప్పటి నుంచి జాతర నిర్వహిస్తున్నారు. తల్లి సాంబలక్ష్మి ఆలయంలో పూజలు నిర్వహణ చేస్తుండగా, కుమారుడు సర్వేష్ ఆలయ నిర్వహణ చూస్తున్నాడు. గంధంపల్లి గ్రామంలో కూడా ఇమ్మడి సురేష్‌స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ కూడా 21 నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర కొనసాగుతుంది. జాతరలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు.



3,4,5 తేదీల్లో కమ్యూనిస్టుల ఐక్యత మహాసభ

నవతెలంగాణ-పెద్దవంగర

ఖమ్మం జిల్లాలో మార్చి మూడు నాలుగు ఐదు తేదీల్లో జరిగే కమ్యూనిస్టు పార్టీల ఐక్యత మహాసభకు భారీ ఎత్తున తరలిరావాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన కమ్యూనిస్టుల ఐక్యత మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం వీరన్న మాట్లాడుతూ.. దేశంలో పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలబడి వారి హక్కులకై పోరాడుతున్న కమ్యూనిస్టు విప్లవ పార్టీలను కాపాడుకునే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రజలందరి శ్రేయస్సుకై పాటుపడుతూ అనునిత్యం ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు దేశంలోని కమ్యూనిస్టు శక్తులని ఏకం కావాలని అన్నారు.కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్, బిక్షం, సంపత్ వెంకన్న, కుమారస్వామి పాల్గొన్నారు.



భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

అబ్బాయిపాలెం భూ బాధితులు డిమాండ్

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో మారంనేని వెంకటప్పయ్య భూమిని కొంతమంది అక్రమించుకొని భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని భూ బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అబ్బాయిపాలెం గ్రామంలో మారంనేని అప్పారావు భూమి దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్హులైన లబ్దిదారులు నారంరెడ్డి వెంకట్‌రెడ్డి, కూర్యముల వీరస్వామి, కుర్యముల కష్ణ, వెంకటప్పయ్య, జనక ఇద్దయ్యలు మాట్లాడారు. సర్వేనెంబర్ 405,406, ఇతర నెంబర్లలో మారంనేని వెంకటప్పయ్య చెందిన సుమారు 12ఎకరాల వ్యవసాయ భూమిని 2018లో 8 ఎకరాలు కొనుగోలు చేశామని తెలిపారు. ఇంకా మరో నాలుగు ఎకరాలు వ్యవసాయ భూమి మాకు రావాలని తెలిపారు. కానీ మాకు రావాలసిన భూమిని, బోడతండకు చెందిన గిరిజన రైతుల భూమిని ఇదే గ్రామానికి చెందిన భూస్వామి వంటి కొమ్ము సత్యనారాయణరెడ్డి అయన కొన్న భూమి వదిలిపెట్టి, గిరిజనులకు అమ్మిన భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఆరోపించారు. ఈ విషయం గతంలో మేము కోర్టులో ఆశ్రయించగా స్టే ఇచ్చిందన్నారు. అది పరిష్కారం కాకుండానే దౌర్జన్యంగా సత్యనారాయణ రెడ్డి అక్రమ లేఔట్లు చేసుకొని, భూమీనీ ప్లాట్లు చేస్తున్నారని వెంచర్ చేశారని ధ్వజమెత్తారు. ఇటీవల కాలంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడ దూప్య బోడ పంతులు, బోడ డోల, అయితే జనక రమేష్, తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తాం

- త్వరలో ఇందిరమ్మ గ్రామ కమిటీల ఏర్పాటు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కంటాయపాలెం, పెద్ద మంగ్యా తండా, భోజ్యా తండాల్లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. టీక్యా తండాలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల సమగ్ర అభివద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. త్వరలో పాలకుర్తి నియోజకవర్గంలో ఇందిరమ్మ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూస్తామన్నారు. నియోజకవర్గ అభివద్ధికి తొలి విడత రూ.10 కోట్లు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అంగీకారం తెలిపారని తెలిపారు. బీఆర్ఎస్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హామీల్లో కాస్త జాప్యం జరుగుతుందని, నిరుద్యోగ భతి మొదలుకుని డబుల్‌బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు.అధికారం కోల్పోయాక బీఆర్ఎస్ నేతలు సహనం కోల్పోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝూన్సీరెడ్డి, పీఏసీఎస్ కాకిరాల హరిప్రసాద్, సీనియర్ నాయకులు, అనుమాండ్ల తిరుపతిరెడ్డి, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పెదగాని సోమయ్య, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, నాయకులు మల్లేశంగౌడ్ పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నివారణకు అంకితభావంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్



నవతెలంగాణ-బయ్యారం

క్షయ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది అంకితభావంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య శాఖ అధికారితో కలిసి సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బంది సమావేశం నిర్వహించారు. ముందుగా వైద్య సిబ్బంది సాధిస్తున్న లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా క్షయ వ్యాధి నివారణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. లక్ష్యాలు సాధించడమే ప్రగతి కాదని, వ్యాధి సమూల నివారణకు కషి చేసినప్పుడే లక్ష్యాలు నెరవేరినట్లుగా భావించాలన్నారు. అనారోగ్య కారణాలతో ఉన్న వారి ఆరోగ్యంపై దష్టి పెట్టాలని సూచించారు. క్షయ వ్యాధి తగ్గిందని భావిస్తూ విడిచి పెట్టరాదని, పరిసరాలలోని వారి ఆరోగ్యాలను కూడా పరిశీలించి నమూనాలు సేకరించి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పంపించి నివేదికలు తెప్పించుకోవాలన్నారు. క్షయ వ్యాధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు దాతల సహకారం కూడా కోరాలన్నారు. వేసవికాలం సమీపించిందని డీహైడ్రేషన్‌పై దష్టి పెట్టాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మందుల కొరత రానీయకూడదని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. నూతనంగా నిర్మించిన పాఠశాల గదుల్లో విద్యుత్ సరఫరా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష, డాక్టర్లు విజయ్, డాక్టర్ సాగర్, తాహసిల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

వ్యకాస జిల్లా కార్యదర్శి వీరన్న



నవతెలంగాణ-తొర్రూరు

పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని పంజాబ్- హర్యానా సరిహద్దుల్లో శాంతియుత నిరసన తెలుపుతున్న రైతులపై అక్కడ పోలీసులు కాల్పులు జరిపి ఓ యువ రైతు మరణానికి కారణమైన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దేశ రైతంగం ఏకమై పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ముంజంపల్లి వీరన్న కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.'రైతు లేనిదే దేశం లేదని, రైతాంగమే దేశాభివద్ధికి పట్టుగొమ్మలని ప్రగాల్భాలు పలికే ప్రధాని మోడీ రైతు వ్యతిరేక విధానాలతో పాలన చేస్తూ, రైతాంగనికి వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకువచ్చి వందల మంది రైతుల మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గోస పంచుకుంటున్న బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. మృతి చెందిన రైతు కుటుంబ సభ్యులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూర్ డివిజన్ కార్యదర్శి శేగ్గం యాకన్న,'రైతు సంఘం డివిజన్ నాయకులు గద్దల వెంకటన్న, ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి చింత నవీన్ పాల్గొన్నారు.

బయ్యారం : హర్యానా, పంజాబ్ సరిహద్దుల్లో రైతులపై జరిగిన కాల్పులకు మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. గురువారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఘటనకు కారకులైన వారందరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తూముల నరసింహారావు, వల్లాల బిక్షం, కంఠం వీరయ్య, అజ్మీర రాజు, మాలోతు బిక్షం, తేజావత్ హుస్సేన్, అజ్మీర తేజ, అజ్మీర బద్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గార్ల: హర్యానా, పంజాబ్ సరిహద్దులో రైతులపై పోలీసులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపి ఒకరి మృతికి, పలువురు రైతులకు గాయాలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో స్థానిక చాపల మార్కెట్ గురువారం రాస్తారోకో నిర్వహించారు.ఈ రాస్తారోకో లో మండల నాయకులు బి మంగీలాల్, రాజ్ కుమార్, మనోహర్, తేజ, లోక్యా, మానియా తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం.?!

అవగాహనా లోపంతో దక్కని పీఎంకేఎంవై

రూ.3వేల పింఛన్‌కు నోచుకోని 80ఏండ్లు దాటిన రైతులు

పథకం ప్రారంభమై మూడేండ్లయినా అమలులో విఫలం



నవతెలంగాణ-తొర్రూరు

రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం చిన్న, సన్న కారు రైతులకు సామాజిక భద్రత కల్పించాలని లక్ష్యంతో 80ఏండ్లు దాటిన రైతులకు మూడేళ్ల క్రితం ప్రధానమంత్రి కిసాన్ మన్ ధన్ యోజన పథకం (పీఎంకేఎంవై) ప్రారంభించింది. వయస్సు ఆధారంగా రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. దీనికోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అయితే వ్యవసాయ అధికారులు ఈ పథకంపై 2021లో మాత్రం మొక్కుబడిగా రైతులకు అవగాహన కల్పించి వదిలేశారు. కానీ చాలా మంది రైతులకు ఈ పథకంపై అవగాహన లేక నష్టపోతున్నారు. అసలు ఆశ్చర్యానికి గురికావాల్సిన విషయమేమిటంటే మండలంలో ఎంతమంది రైతులు అర్హులు, ఎంతమంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు కూడా వ్యవసాయ శాఖ అధికారుల వద్ద రికార్డులు లేకపోవడం గమనార్హం. దీన్ని బట్టి చూస్తే అధికారులకు ప్రభుత్వ పథకాల అమలు, అవగాహన కల్పించే విషయంలో ఎంత నిబద్ధత ఉందో అర్థమవుతుంది.

రూ.55తో ప్రీమియం ప్రారంభం..

ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన పథకంలో చేరిన రైతులు నెలకు రూ.55 చెల్లిస్తూ ఉండాలి.ఇలా గరిష్టంగా రూ.200వరకు కట్టాల్సి రావచ్చు. ఏ వయసులో పథకంలో చేరారు అనే అంశం ప్రాతిపదికన చెల్లించాల్సిన మొత్తం ఆధారపడి ఉంటుంది. 18ఏళ్లలోనే స్కీంలో చేరితే నెలకు రూ.55చెల్లిస్తే సరిపోతుంది. 40ఏళ్ల వయసులో చేరితే నెలకు రూ.200 చెల్లించాలి. 60ఏళ్లు దాటిన తర్వాత రైతుకు ప్రతి నెలా రూ.3వేల పింఛన్ వస్తుంది. నేరుగా బ్యాంక్ అకౌంట్‌లోనే డబ్బులు జమ అవుతాయి. ఇలాంటి పథకాన్ని రైతుల్లోకి తీసుకెళ్లేందుకు సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలియడంలేదని పలువురు చర్చించుకోవడం విశేషం. ఈ పథకానికి ఉద్యోగులు, ప్రధానమంత్రి శ్రయోగిమన్‌ధన్ యోజనాల్లో ఉన్న రైతులు సంస్థగత భూములు కలిగిన వారు, రైతు కుటుంబంలో ఎవరైనా గతంలో లేదా ప్రస్తుతం రాజ్యాంగ పదవిలో ఉన్నవారు. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, విరమణ పొందిన ఉద్యోగులు.రూ.10వేలపైన పింఛన్ పొందుతున్న వారు, ఆదాయపన్ను చెల్లించేవారు అనర్హులు.



రైతులపై నిర్బంధం, దాడులు ఆపాలి

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై చేస్తున్న దాడులు, నిర్బంధాలను నరేంద్రమోడీ ప్రభుత్వం వెంటనే ఆపాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య కోరారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై చేసిన దాడులకు నిరసనగా గురువారం మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. వెంటనే రైతులపై దాడులు భాష్పవాయు ప్రయోగాలు ఆపకపోతే దేశమంతటా రైతులను ఏకం చేసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, వ్యకాస మండల కార్యదర్శి జోన్ బాధ్యులు వడ్లకొండ సుధాకర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, ఎస్.కె ఇక్బాల్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు ఉప్పునూతల మల్లయ్య, వేల్పుల రాములు, రవి, శీను, రైతులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలపై కళాకారుల అవగాహన

నవతెలంగాణ -లింగాల గణపురం

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలపై మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం కళాకారులు ప్రదర్శనలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జనగామ జిల్లా అధ్యక్షులు గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, బానోత్ గణేష్, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్,కేమిడి కనకరాజు, కారుపోతుల సోమయ్య, బీజ్జూరి చంద్రశేఖర్, అనపర్తి స్వప్న, చెదిరి పద్మ, సల్ల చామంతి, సల్ల మమత, రంజాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.



వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం సోషల్ మీడియా ఇంచార్జీ సలీం మాలిక్, తదితరులు పాల్గొన్నారు.



మినీ మేడారంలో కడియం మొక్కులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఉమ్మడి ఘనపూర్ మండలంలోని మినీ మేడారం జాతరలో సమ్మక్క-సారలమ్మలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బానోత్ రుప్ల నాయక్, నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, తోట వెంకన్న, మందపురం ఎల్లాగౌడ్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, తోట సత్యం, కందుల గట్టయ్య, భూక్య సంజీవ, మంద రాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

గద్దెలపైకి చేరిన సమ్మక్క

మండలంలోని కోమటి గూడెం, బోయిని గూడెం, రంగరాయగూడెం, ఇప్పగూడెం గ్రామాల సంయుక్తంగా జరుపుతున్న చింతగట్టు మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతుంది. గురువారం చింతగట్టు నుంచి సమ్మక్క తల్లి గద్దెలపైకి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వనదేవతలకు మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ప్రసన్న లక్ష్మీ, మునిగెల రమేష్, తోట వెంకన్న, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మంథపురం ఎల్లాగౌడ్, అజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

దాడి చేసి గాయపర్చిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ -మరిపెడ

చిన్న గూడూరు మండలంలోని జయ్యారం శివారు మంగొలిగుడెం గ్రామానికి చెందిన ఒకరికి తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ఏడాది శిక్షతో పాటు జరిమానా విధించినట్లు మరిపెడ ఎస్సై ఎస్.కె తహెర్ బాబా తెలిపారు. 2015లో జయ్యారం మంగోరిగూడెం సదిరం యాకయ్య, సదిరం రాములు మధ్య గొడవ జరిగింది. దీంతో యాకయ్య మరిపెడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన తొర్రూరు జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సదిరం రాములుకు ఏడాది జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 1000జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. అట్లాగే కోర్ట్ కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూరు డీఎస్పీ సురేష్, సీఐ హతిరాం, ఎస్ఐ తహేర్‌బాబాలు అభినందించారు.



బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు చేయూత

- రూ.2 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి ఎల్‌ఓసీలు మంజూరు చేయించి పేదలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయుతనిస్తూ, ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని నాచారం గ్రామానికి శామల లత చెందిన అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని మంత్రి శ్రీధర్‌బాబుకు బాధితుని కుటుంబ సభ్యులు ఇటీవల విన్నవించారు. ఇందుకు మంత్రి స్పందించి రూ.2. లక్షల ఎల్‌ఓసి మంజూరు చేయించారు. గురువారం మంత్రి సహాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్‌ఓసి పత్రాన్ని అందజేశారు.

ఇందుకు మంత్రి దుద్దిళ్లకు బాధితుని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





పనులను ఎమ్మెల్యే గండ్ర పరిశీలన

నవతెలంగాణ-గణపురం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్వగ్రామం బుద్ధారం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం పంచాయతీ రాజ్ ఇంజినీర్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అశోక్, మాజీ సర్పంచ్ గండ్ర ఆగం రావ్, నాయకులు పాల్గొన్నారు



ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌కు పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

ఇటీవల కారు ప్రమాదంలో గాయపడి.. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌ను గురువారం మంత్రి శ్రీధర్ బాబు యశోద హాస్పిటల్‌లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైద్యులతో మాట్లాడి, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబ సభ్యులు, అను చరులు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మణ్ త్వరగా కోలుకోవాలని, ప్రజా జీవితం లోకి రావాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు

ప్రజా సేవలో... యూత్ కాంగ్రెస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని చిన్నతుండ్ల గ్రామపరిధిలో నిర్వహించిన దుబ్బ జాతరకి వచ్చే సందర్శకులకు మంచినీటి ఇబ్బంది లేకుండా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండ.కిశోర్ రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మినరల్ కూల్ వాటర్ ను అందించారు. ఇందుకు ఆలయ కమిటీ, పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు లోకే.సుధాకర్ రావు, లోకె. సతీ దేవి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ ఇప్ప. మొండి యూత్ నాయకులు కీర్తి రాములు,గయ్యో నరేష్, గీట్ల సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఐ వర్క్‌షాప్ పాల్గొన్న రాష్ట్రస్థాయి ప్రతినిధులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివద్ధి సంస్థలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం రాష్ట్రస్థాయి సెమినార్ వర్క్ షాప్‌లో మొదటి రోజు రాష్ట్రస్థాయిలో వివిధ శాఖల అధికారులతో పాటు ఆర్టీఐ ఆక్టివిస్టులు, స్థాయిలోని వివిధ అంశాలపై సీనియర్ ప్రాక్టికల్బే అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ శశాంక్ గోయల్ పాల్గొన్నారు. మొదటి రోజు కోర్స్ కో ఆర్డినేటర్ సౌమ్య రాణి వివిధ జీఓలపై అవగాహన కల్పించారు. శ్రీనివాస్ మాధవ్, రాం గోపాల్ మాట్లాడారు. బెస్ట్ ప్రాక్టీసెస్, సక్సెస్ స్టోరీలపై చర్చించారు. సెమినార్ ఆహ్వానితులుగా మల్హర్‌రావు మండలానికి చెందిన సమాచార హక్కు చట్టం కార్యకర్తలు చింతల కుమార్ యాదవ్, చొప్పరి రాజయ్య, భూపాలపల్లి పట్టణానికి చెందిన, ముత్తోజు వేణాచారి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలు సరికాదు

- ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్

నవతెలంగాణ-మల్హర్‌రావు



రైతులు పండించిన పంటలకు, గిట్టుబాటు ధర కల్పిస్తూ, గిట్టుబాటు ధరలకు చట్ట బద్దత కల్పించాలని, స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలని, లకీంపూర్, ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పై, పైశాచిక దాడులు చేస్తూ పంజాబ్, హర్యానా పోలీసులు కాల్పులు జరిపి యువ రైతును పొట్టన పెట్టుకున్న విషయం విధితమే. బిజెపి ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాన్ని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర పీక కిరణ్ ఖండించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం, హామీలను అమలు చేయడం లేదన్నారు. రైతుల పై విచక్షణా రహితంగా దాడులు చేసి, రైతుల ఉద్యమాన్ని నీరు గారుస్తోందని అన్నారు. రైతులు ఆరు నెలలకు సరిపోయే తిండి సామాగ్రిని తెచ్చుకున్న రైతులను నకిలీ రైతులు గా, గుండాలు గా, పరిగణించడం బిజెపి ప్రభుత్వ, మతోన్మాద పాలనకు అద్దం పడుతుందన్నారు. ఇప్పటికైనా, రైతులు చేస్తున్న ఉద్యమం న్యాయమైనదని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు, స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలన్నారు. వాటికి చట్ట బద్దత కల్పించాలని అన్నారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు నాయకులు బోడ బాపు వావిళ్ళ రమేషు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా జరుపుకునే జాతర

- మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



మండలంలోని మొగుళ్ళ పల్లి, ముల్కలపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం జాతర రెండు గ్రామాల కూడలిలో ఉన్నందున రాజకీయాలకతీతంగా అందరూ కలిసి కట్టుగా జరుపుకునే గొప్ప జాతరని మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి అన్నారు. గురువారం మినీ మేడారం జాతరలో భాగంగా వన దేవతలకు ఆయన మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.జాతర ఆవిర్భావించిన పుటి నుండి నేటికి రెండు గ్రామాల మధ్య జాతర జరగబట్టి 44 సంవత్సరాలవుతుందన్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే జాతర సమ్మక్క సారలమ్మ జాతరని అన్నారు. మొదటి మేడారం పోలేని సందర్శకులు దగ్గరలో జాతరలు ఏర్పాటు చేసుకుని మొక్కులు చెల్లించుకుంటుండం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఇరు గ్రామాల పెద్దల సమక్షంలో సమిష్టి నిర్ణయం ప్రకారమే జాతర నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.

జాతర విషయంలో అధికార పార్టీ నాయకులు రాజకీయాలు చేయడం సరైంది కాద న్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల పట్ల సమదృష్టి ఉండాలని సూచించారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలిచిన క్రమంలో జాతరలో విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. జాతర సన్నిధి రాజకీయాలకు వేదిక కాదని దైవ సంకల్పంతో మంచి కార్యక్రమాలు చేస్తున్న పండగన్నారు. ప్రతిదీ రాజకీయకోణంతో చూడటం కొత్త సాంప్రదాయాలకు అవకాశం ఇచ్చినట్లేనని అన్నారు. జాతర విషయంలో కొత్త సంస్కృతికి తెరలేపడం మంచి పద్ధతి కాదన్నారు. అమ్మవార్ల చల్లని చూపు ప్రజలమీద ఉండాలని, మహాజతరకు వెళ్లలేని భక్తులు మినీ మేడరాల్లో అమ్మవార్లను దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి జోరుక సదయ్య, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు సుధాకర్, నాయకులు సంజీవరెడ్డి, రాములు, శ్యాం సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీహరి,ప్రభాకర్ రెడ్డి,రవి,వివిధ గ్రామాల బీఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్ సీజ్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను సీజ్ చేసినట్లు అర్ఐ సురేందర్ రెడ్డి తెలిపారు. అర్ఐ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామ శివారులో సుమారు 13 ట్రాక్టర్‌ల ఇసుక ట్రిప్పులను గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిల్వ చేసి లారీ ద్వారా పట్టణానికి తరలించడానికి సిద్ధంగా ఉంచారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న అర్ఐ సురేందర్ రెడ్డి తహశీల్దార్ సునీత ఆదేశాల మేరకు సంఘటన స్థలానికి చేరుకుని ఇసుక డంప్‌ను సీజ్ చేసి స్థానిక పంచాయతీ కార్యదర్శి దివ్యకు అప్పగించారు.అనంతరం అర్ ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి లేకుండా వాగుల ద్వారా ఇసుకను రవాణా చేసిన ,రహస్య ప్రదేశాల్లో డంప్ చేసిన రెవెన్యూ యాక్ట్(వాల్టా చట్ట) ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మేడారంవైపే దారులన్నీ.. గ్రామాలన్నీ నిర్మానుష్యం



నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర ప్రారంభమైంది. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క- సారలమ్మ జాతరకు భారీగా సందర్శకులు పోటెత్తారు. వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీంతో దారులన్నీ మేడారం వైపే కదిలాయి. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు సాగే ఈ జాతరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈసారి మేడారం జాతరకు కోటికి పైగా సందర్శకులు రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. జాతర ప్రారంభానికి వారం పది రోజుల ముందు నుంచే భక్తులు మేడారం తరలి వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు మహా జన యాత్రకు తరలుతున్న జనంతో గ్రామాలన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. మహాదేవపూర్ మండలంలోనిఅన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్లు, ట్రాక్టర్ల ద్వారా తరలివెళ్లారు. గ్రామాలలో వృద్ధులు, చిన్నపిల్లలు తప్ప అందరు జాతరకు వెళ్లి పోవడంతో మండలంలో గ్రామాలన్నీ నిర్మాణుష్యంగా మారాయి.

సమ్మక్క ఆగమనంతో పులకించిన జనం

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండలంలోని ములకలపల్లి మొగుళ్లపల్లి రెండు గ్రామాల మధ్య జరిగే మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా గురువారం సమ్మక్క ఆగమనంతో జనం పులకించిపోయారు. సాయంత్రం జాతర కమిటీ అధ్యక్షుడు బుర్ర సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పూజారులు ప్రత్యేక పూజలు చేసి గద్దెకు తీసుకువచ్చి సమ్మక్కను గద్దెపై ప్రతిష్టించారు. ఉత్సవ విగ్రహాలకు పూజారులు ధనసరి సాంబారావు గట్టయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సమ్మక్కను డప్పు చప్పుళ్ళు, పూనకాలు శివశక్తిల మధ్య సాంప్రదాయబద్ధంగా పూజారులు గద్దెపై ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులి వీరారెడ్డి, మహేందర్ రెడ్డి,నరసింగరావు, జగ్గారావు,దశరథ రెడ్డి,కొడారి ఓదెలు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్పూర్ మండలంలోని కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద గురువారం సాయంత్రం కాళేశ్వరం ఎస్సై భవన సేన ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరినామా విధించి, అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనం నడకూడదని అన్నారు. విధిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులను ఆదేశించారు. ఈ తనిఖీలలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

మండల వాసి తాడూరి రవీందర్‌కు కేయూ డాక్టరేట్

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డ అంబట్ పల్లి గ్రామానికి చెందిన తాడూరి రవీందర్ డాక్టరేట్ పట్టా పొందారు. కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం పరిశోధకుడు అయిన తాడూరి రవీందర్ ప్రస్తుతం కరీంనగర్ జిల్లా సైదాపూర్ లోని బీసీ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన జగిత్యాల జిల్లాకు చెందిన సుప్రసిద్ధ కథా రచయిత కే.వి.నరేందర్ పైన" కె.వి. నరేందర్ రచనలు - పరిశీలన " అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి గాను డాక్టరేటు ప్రధానం చేసినట్లు కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ ఎస్.నరసింహ చారి గురువారం తెలిపారు. తెలుగు విభాగం ప్రొఫెసర్ పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో రవీందర్ తన పరిశోధన గ్రంథాన్ని పూర్తి చేశారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు, మిత్రులు, గ్రామ పెద్దలు, నాయకులు ఆయనను అభినందించారు .





హేమాచలుని సేవలో అంబర్ కిషోర్ జా

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సేవలో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గురువారం దేవస్థానానికి వచ్చిన అంబర్ కిషోర్ జా కు ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన గోత్ర నామాలతో అర్చన చేసి శాస్త్రోక్తంగా ఆశీర్వచనం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ, రాఘవాచారి, ఈశ్వర్ చంద్,ఆలయ రినోవేషన్ కమిటి చైర్మన్ నూతులకంటి ముకుందం,మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, ఎటురునాగరం సీఐ.రాజు, మంగపేట ఎస్సై గోదరి రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


రూ.లక్ష చొప్పున కేటాయించాలి

ప్రజాసంఘాలు నాయకులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు



ఆసియా ఖండంలోనే పెద్ద జాతరైన మేడారంజాతర ఆజాతర తిరుగువారం తర్వాత అనేక గ్రామాలలో ఏడు గోత్రాల జాతరలు బాలాగోమారస్వామి, అంకన్నగూడెం, గుట్టమిది ముసలయ్య రాయినిగూడెం, బంగారు వజ్జయ్య బావురుగొండ, బండని వారి ఇలావేల్పు వెలుబెల్లి, కొమ్మలమ్మ ఎంచగూడెం, గుండం తిమ్మాపూర్ చిక్కెల్పు జాతర ముత్యాలమ్మ తదితర జాతర లు ప్రతి రెండు సంవత్సరాలకొక సారి మేడారం జాతర తరువాత జరుగుతాయాని ప్రజా సంఘాల నాయకులు గుండెబోయిన రవిగౌడ్ గురువారం ప్రకటనలో తెలిపారు. మేడారం జాతర ప్రారంభం అయినా కాడినుండి ఈ జాతర లు జరుగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వాలు ఈ చిన్న చిన్న జాతర లను పట్టించు కోలేదని అన్నారు. గిరిజనులు తలో ఇంత చందాలు వేసుకొని జాతర లు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం అయినా ఈ జాతర లను గుర్తించి రోడ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. జాతర లు నిర్వహిస్తున్నా వడ్డెలకు గౌ రవ వేతనాలు ప్రకటించాలని కోరారు. గిరిజనులు అనాదిగా సంస్కృతి సాంప్రదాయాల మధ్య వనదేవతలను పూజించుకునే పండుగ లాంటి జాతరలను ప్రభుత్వం గుర్తించి నిధులు కేటాయించాలని కోరారు.



నేడే మాజీ ఎంపీపీ ఎడ్లపల్లి రఘుబాబు విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ ఎడ్లపల్లి రఘుబాబు విగ్రహావిష్కరణ కార్యక్రమం రఘుబాబు స్వగ్రామం లక్నావరం పంచాయితీ దుంపెల్లి గూడెం గ్రామంలో నేడు జరగనుంది. ఈ మేరకు దుంపలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొల్లు కుమార్ గురువారం మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మండలంలో తుడిచిపెట్టుకుపోయిన కాంగ్రెస్ పార్టీకి నూతన జవసత్వాలు కల్పించి ప్రజల్లోకి బలంగా తీసుకుపోయి పార్టీకి మండలంలో తిరుగులేదని పూర్వ వైభవాన్ని తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి రఘు బాబు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపీటీసీగా ఎంపీపీగా విశిష్ట సేవలు అందించి ప్రజల్లో జరగని చిరస్మరణీయునిగా నిలిచిపోయారని అన్నారు. రవిబాబు భౌతికంగా లేకున్నా ఆయన చేసిన మంచి పనులు అభివద్ధి పనులు నేటికీ ప్రజల ముందు ఉంటాయని అన్నారు. అలాంటి మహానుభావులు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు మేధావులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలొచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.







ములుగు

21 నుంచి 24 వరకు

మేడారం మహాజాతర





తెలంగాణ కుంభమేళా. ఆసియా ఖండంలోనే అతిపెద్ద

ఆదివాసీ గిరిజన జాతర

శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహా జాతర

దృశ్యమాలిక























19

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబాబాద్-జనగామ

శుక్రవారం | ఫిబ్రవరి 23, 2024 | www.navatelangana.com

చెట్లు నరికివేస్తున్న పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-గార్ల

స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఉన్న చెట్లను అనుమతులు లేకుండా నరికి వేసిన సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదని లాయర్ బి.హరి నాయక్ ఆరోపించారు. అధికారుల అనుమతులు లేకుండా నరికిన చెట్ల ప్రదేశాన్ని గురువారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పక్కన ప్రభుత్వం హరితహారంలో భాగంగా చెట్లను పెంచేందుకు మొక్కలు నాటుతుంటే, పట్టించు కోవాల్సిన అధికారులు అనుమతులు లేకుండా చెట్లను నరికే వారిపై చర్యలు తీసుకో పోవడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, శిథిలమైన సీసీ రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.

ఈ విషయమై కొత్తపేట సెక్షన్ డి ఆర్ వో రమేష్ ను వివరణ కోరగా చెట్లు కొట్టినట్లు ఫిర్యాదు రావడంతో అటవీ శాఖ సిబ్బందిని విచారణ నిమిత్తం



పంపించి నరికిన వారికి జరిమానా విధించామని చెప్పారు.

వన దేవతలకు బోనాలు, మొక్కుల సమర్పణ

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం వెంకంపాడు గ్రామంలో సమ్మక సారలమ్మ జాతరను గురువారం ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మహిళలు భారీ సంఖ్యలో డప్పు చప్పుళ్లతో బోనాలతో పురవీధుల్లో ఊరేగింపుగా గద్దెల వద్దకు బయలుదేరి తల్లులకు బోనాలు, మొక్కులు సమర్పించు కున్నారు. బోనాల ఊరేగింపు సందర్భంగా శివసత్తుల నత్యాలు చూపరులను ఆకర్షించాయి. భక్తులందరికీ ఈనెపల్లి శ్రీను (సమ్మక్క), కవిత దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంగన్‌వాడీలపై వేధింపులు ఆపాలి

సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న

నవతెలంగాణ- మరిపెడ

అంగన్‌వాడీ టీచర్లపై సూపర్వైజర్ల వేధింపులు ఆపాలని సీఐటీయూ మరిపెడ మండలం కన్వీనర్ దుండి వీరన్న అన్నారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ పేరుతో స్కూల్లో నుంచి ఉదయం 9గంటలకు మధ్యాహ్నం, సాయంత్రం మూడు పూటలా ఫొటోలు పెట్టాలని ఐసీడీఎస సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం అంగన్‌వాడీలతో అనేక అదనపు పనులు చేయిస్తుందని, దీంతో పై అధికారులు మానసికంగా ఇబ్బందులకు గురి చేయడంతో అనారోగ్యంపాలవుతున్నారని ఆరోపించారు. ఒత్తిడి పెంచుతున్న సీడీపీవోను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అంగన్‌వాడీలపై ఒత్తిడి తగ్గించాలని, లేకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామనిదుండి వీరన్న హెచ్చరించారు.

ఈ నెల 25న ఛలో కాకినాడ

నవతెలంగాణ నెల్లికుదురు

ఈ నెల 25న కాకినాడలోని పీవీరావు సభ ప్రాంగణంలో ఆంధ్ర మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించబోయే భారత రాజ్యాంగమే దళితుల ఏజెండా అనే సభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిట్ బ్యూరో చైర్మన్ ఆసోద భాస్కర్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని డిమాండ్ చేశారు. దళితుల కుటుంబంలో చదువుకున్న వ్యక్తులకు బ్యాక్‌లాగ్ పోస్టులలో కానీ అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగాలు కల్పించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలి. స్టేషన్ బెయిల్ రద్దుచేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆశోద యాకూబ్ ఆశోద ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ నెల్లికుదురు

మండల యూత్ కాంగ్రెస్ మండల గోగుల అశోక్ తండ్రి గోగుల ఐలయ్య తన స్వగ్రామం మండలంలోని వావిలాలలో చెందాడు. గురువారం బాధిత కుటుంబ సభ్యు లను మహ బూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవరెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, నెల్లికుదురు మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీపాల్‌రెడ్డి, నలమాస తోతాద్రి, గొల్లపల్లి సతీష్, జాటోతు వీరన్న, చిర్రా వెంకటరెడ్డి పాల్గొన్నారు.



మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ పెద్దవంగర

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, సమగ్రాభివద్ధికి కషి చేస్తున్నామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని ఎల్బీ తండా, రెడ్డికుంట తండా, చిట్యాల, పెద్దవంగర గ్రామాల్లో పాలకుర్తి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య తో కలిసి పర్యటించారు. ఆయా గ్రామాల్లో పలు అభివద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివద్ధి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ధ్యేయమన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేయడమే తమ లక్ష్యమని పేర్కొ న్నారు. అతి త్వరలోనే ఆరు గ్యారెంటీ పథకాల్లోని 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూ లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంద న్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి,



ఎంపీడీవో వేణుమాధవ్, పంచాయతీరాజ్ ఏఈ దయాకర్, నాయకులు జాటోత్ నెహ్రు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, తిరుపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్య నాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, కుమారస్వామి, బానోత్ గోపాల్, బానోత్ జగ్గా నాయక్, బానోత్ సీతారాంనాయక్, చిలుక దేవేంద్ర సంజీవరావు, బెడద మంజుల, గద్దల ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, సతీష్, పన్నీరు వేణు, యాకరాజు, చిలుక సంపత్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

14వ విడత సామాజిక తనిఖీ

నవతెలంగాణ నెల్లికుదురు

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ మండల ప్రజావేదిక నిర్వహించినట్లు అడి షనల్ డీఆర్‌డీవో శాంతకుమారి తెలిపారు. యాకూబ్, అంబుడ్స్ మెన్ బి ఆదామ్ఎ.స్ టి ఎం రేణుతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ 1-7- 2021 వ సంవ త్సరం నుండి 31 -3 -2023 వ సంవ త్సరం వరకు ఈజీఎస్ పనుల కింద నిర్వహించిన వాటిని సోషల్ ఆడిట్ గ్రామాలలో నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో ఈ 14వ వేడుక సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవి



ఓ యా కూబ్ అంబుడ్స్ మాన్ బి ఆదాద్ ఎస్టియం ఈ వేణు ఎస్ ఆర్ పిలు నరసయ్య రాజు ఎంపీడీవో శేషాద్రి ఏపీవో మాధవి టి ఏ లు ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్య దర్శులు సోషల్ ఆడిట్ సభ్యులు ఉన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాస్కులు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేడియం ప్రాంగణంలో మేడారం జాతర కొరకు ఆర్టీసీ ప్రత్యేక బస్టాండ్ ఏర్పాటు చేయగా బస్సులలో ప్రయాణించే భక్తులు, ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బందికి గురువారం మాస్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నారపు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులకు భక్తులకు తమ వంతు సహకారంగా మాస్కులు అందించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రాజేశ్వర్, వరంగల్ -2 డిపో మేనేజర్ గుండా సురేష్, ప్యాసింజర్ గైడ్ బైరి రవీందర్, వాకర్స్ సభ్యులు నాగపురి సారయ్య, రవీందర్ రెడ్డి, సాగర్, కొంద్ర శంకర్, తిరుపతి, సుధాకర్ రెడ్డి, రత్నాకర్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన కంచనపల్లి ప్రసాద్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

శాతవాహన విశ్వవిద్యాలయ గణిత విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంచనపల్లి ప్రసాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఆచార్య వి నాగరాజు ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. కామన్ ఫిక్స్ పాయింట్ థియోరెమ్స్ ఫర్ వేరియస్ కాంట్రాక్షన్స్ ఇన్ ఎస్ మెట్రిక్ అండ్ మల్టిప్లికేటివ్ ఎస్ మెట్రిక్ స్పేసెస్ అనే అంశంపై పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల విభాగ కంట్రోలర్ ఆచార్య సిపి వర్ధని డాక్టరేట్ ప్రదానం చేశారు. డాక్టర్ ప్రసాద్ స్టేషన్ ఘనపూర్ లో డిగ్రీ పూర్తిచేసుకొని ఐఐటి మద్రాస్ నుంచి ఎంఎస్సీ పూర్తి చేశారు. స్టేషన్ ఘనపూర్ మండలం సముద్రాల గ్రామానికి చెందిన డాక్టర్ ప్రసాద్ గత 13 ఏళ్లుగా శాతవాహన విశ్వవిద్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ గణిత విభాగ అధిపతిగా, ప్లేస్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ గా విధులు నిర్వహించారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా జేఎల్ డిఎల్ టీఎస్ సెట్ మరియు సిఎస్ఐ ఆర్ కు శిక్షణ ఇచ్చి అనేకమంది విద్యార్థులను తీర్చిదిద్దారు. శాతవాహన మరియు ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధకులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది వీరిని అభినందించారు.

ఎస్వీఎస్‌లో ఉద్యోగాలకు ఎంపిక

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్లో ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న యామిని, హేమంత్, నందిని, ప్రవళిక, అఖిల, నమిత జెన్పాక్ట్ కంపెనీలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్ రావు తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించినట్లు ఆయన చెప్పారు. కష్ట పడి చదివిన ప్రతి విద్యార్థికీ మంచి కంపెనీలో ఉద్యోగాలు వస్తాయని సూచించారు. అనంతరం చైర్మన్తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రఘు, ప్లేస్మెంట్ ఆఫీసర్ సీహెచ్ సుశాంత్,ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సంకల్ప యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

ఈ నెల 28న విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బీజేపీ ఇన్‌చార్జి అంబాల రాంగోపాల్ గౌడ్ కోరారు. గురువారం నిర్వహించిన సమావేశంలో రాంగోపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్ నినాదాన్ని కార్యకర్తలు ఇంటింటా తీసుకెళ్లాలని సూచించారు. ఈ నెల 28న నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బాల్నె జగన్, నర్సింహరాములు, పంజాల రాము, జూలూరి మనీనష్, మామిడి హైమవతి, మార్త సంధ్యరాణి, గూడూరు సందీప్, కందికొండ శ్రీను, శక్తి కేంద్ర ఇన్‌చార్జి ఠాకూర్ శింజన్ సింగ్, ప్రవీణ్ కుమార్, విజయ్ సింగ్, కందికొండ ప్రభాకర్, తౌటం నిశాంత్, రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్

నవతెలంగాణ-సంగెం

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాధవరెడ్డి అధ్యక్షతన కుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. గ్రామ పార్టీ అధ్యక్షుడుగా పెంతల ప్రతాప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా రౌతు నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ఆకుల శివరాజ్యం సహాయ కార్యదర్శిగా పులుపాటి మధుసూదన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిర్ర గోపి, ఉపాధ్యక్షుడుగా జున్నయాకయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడుగా జున్న రాజమల్లు, బీసీ సెల్ అధ్యక్షుడుగా జున్న రాజ్ కుమార్, యూత్ అధ్యక్షుడుగా కావట్టి రాజు, ప్రచార కార్యదర్శిగా జున్న రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా చిర్ర సునీల్ ను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల నాయకులు జనగాం రమేష్, మెట్టుపల్లి రమేష్, ఇండ్ల రవి కుమార్, తీగల రాజేష్ గౌడ్, మడత కేశవులు, ఆగపాటి రాజు, దండు నరేష్, గుండేటి రాజుకుమార్, గుండేటి శ్రీకర్, యార వీరారెడ్డి, భోళ్ల శ్రావణ్, జక్కు శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

పాశవిక దాడులను ఖండించాలి : ఆర్ఎస్‌పీ

నవతెలంగాణ-పర్వతగిరి



మోదీ ప్రభుత్వం రైతాంగం పై పోలీసు యంత్రాంగం చేత జరిపిన పాశవిక దాడులను అందరూ తీవ్రంగా ఖండించాలని ఆర్ ఎస్ పి డిమాండ్ చేసింది. మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కనీస మద్దతు ధర చట్టం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసుల దాడిలో శుభ కరణ్ సింగ్ అనే రైతు మరణించడం పట్ల రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులపై పోలీసుల దాడిని ప్రజాస్వామ్యవాదులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేశారు రైతుల సమస్యలను పరిష్కరించలేని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దాడి చేసి రైతులను చంపడం దుర్మార్గ చర్యగా భావించవలసి వస్తుందని అన్నారు. ఫిబ్రవరి 21న చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టిన రైతాంగం పై పంజాబ్ హర్యానా సరిహద్దు ఖీ నౌరి వద్ద రైతులపై పోలీసు యంత్రాంగం జరిపిన పాశవిక దాడులలో మరణించిన శుభ కరణ్ సింగ్ కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం గతం లో రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతాంగంపై కాల్పులు జరిపి రైతులను పొట్టన పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి రైతులు త్వరలో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పోలీసు కాల్పుల్లో మరణించిన శుభకరణ్ సింగ్ కుటుంబానికి 50లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని,అలాగే పోలీసు కాల్పుల్లో క్షతగాత్రులైన రైతు కుటుంబాలకు 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కేంద్ర ప్రభుత్వం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులపై కాల్పులు జరిపిన పోలీసులను తక్షణమే గుర్తించి వారిని ఉద్యోగం నుండి తొలగించవలసిన బాధ్యత మోదీ ప్రభుత్వం పై ఉందని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో దుబారా సురేందర్, బి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడారం జాతరకు సీఎం రేవంత్ రెడ్డి రాక

నవతెలంగాణ-తాడ్వాయి

ఆసియాలో అతి పెద్ద గిరిజన కుంభమేళా మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు అనగా ఈ నెల 23న రానున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు., మేడారం జాతర బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. రెండేళ్లకొకసారి జరిగే ఈ జాతరకు రాష్ట్రం నుంచే గాకుండా వివిధ రాష్ట్రాల నుండి లక్షలాది

మేడారం మహా జాతరలో తీవ్ర విషాదం.. ఇద్దరు మృతి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మహా జాతరలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూరు కు చెందిన చింతల కొమురయ్య (68) సంవత్సరాలు గురువారం జాతరకు వచ్చారు. దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. అంతలోనే గుండెపోటు రావడంతో అక్కడే ఉప్పకూలిపోయాడు. పుట్ట హుటిన ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పుడే మతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మరోవైపు జంపన్న వాగులో స్నానం చేస్తూ మరొక వ్యక్తి గల్లంతయ్యారు. కామారెడ్డి జిల్లాకు చెందిన సాయిలు అనే వ్యక్తి వాగులో స్నానం చేస్తూ గల్లంతై మరణించినట్లు సమాచారం. అయితే ఒకేరోజు ఇద్దరూ జాతరలో మతి చెందడం తో విషాదఛాయలనుకున్నాయి.అధికారులు పోలీసులు భక్తులను హెచ్చరించారు. వాగులో స్నానం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మతదేహం లభ్యమైన సంఘటన గురువారం వెలుగు చూసింది. కాజీపేట పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాజీపేట జూబ్లీ మార్కెట్ కు చెందిన ఎస్డి సర్వర్ బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్కు వచ్చి కాజీపేట రైల్వే స్టేషన్ లోని బస్ స్టాప్ పక్కన భిక్షాటన చేసే గుర్తు తెలియని మగ వ్యక్తి అందాజ 40 నుండి 50 సంవత్సరాల కలిగి ఉన్న వ్యక్తి చనిపోయి ఉన్నాడని సమాచారం ఇవ్వగా వెంటనే అక్కడికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించడం జరిగింది అన్నారు.

మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, ఆరెంజ్ కలర్ నెక్, జీన్ పాయింట్ ధరించి ఉన్నాడని, మతదేహాన్ని అంబులెన్స్ ఎంజీఎం మార్చురీకి తరలించడం జరిగింది అన్నారు, మతుని కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే కాజీపేట పోలీస్ స్టేషన్ సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్లు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిపోతు సంపత్ తల్లి అయిన సిరిపోతు కమలమ్మ గురువారం మృతి చెందగా పర్వతగిరి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే మతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాసాని భిక్షపతి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ హమీద్ పాషాకి డాక్టరేట్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలో జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ ఎండి.హమీద్ పాషా గురువారం డాక్టరేట్ అందుకున్నారు. జయముఖి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో డిజైన్ ఆఫ్ డిస్టిన్స్ బేస్డ్ కంటెంట్ అడ్రస్సుల్ మెమొరీ యూసింగ్ డబుల్ గేట్ మోస్ఫెట్ అంశంపై అతను సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ వచ్చిందని తెలిపారు. బెంగళూరుకి చెందిన విశ్వేశ్వరయ్య టెక్నాలజికల్ యూనివర్సిటీ ఈసీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ హదీమని హెచ్ఎస్ పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల ట్రెజరర్ శ్రీ శంకర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపి డాక్టరేట్ పొందిన హమీద్ పాషా ని కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ పి శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టరేట్ కు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

పాఠశాలకు వాటర్ కూలర్ బహుకరణ



నవతెలంగాణ-వేలేరు

తాము చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు చల్లని నీరు అందించేందుకు 1985-86 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు రూ.40వేలతో వాటర్ కూలర్‌ను గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో 1985- 86 బ్యాచ్ తరఫున విద్యార్థులు జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి ప్రధానోపాధ్యాయులు మొగిలిచెర్ల చంద్రమౌళి, ఎస్టీటీ ఉపాధ్యాయులు వి.రవీందర్ రెడ్డి, జె ఎల్ గడమల్ల మొగిలి, వేలేరు జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం జి.రాజన్న ఉపాధ్యాయబందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆటో డ్రైవర్ బొడ్డు విల్సన్ ఇటీవల అకస్మాత్తుగా మతి చెందినాడు.ఇతనికి ఎస్ఎస్సి 1990-91 పూర్వ విద్యార్థులు అందరూ కలిసి మతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి,వారి కుటుంబానికి.రూ. 59.500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.